ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక31

24-3-1989

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు
శ్రీ విభవ నామ సం.

సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్(1938 - 1972)

విశ్వవిద్యాలయాల మధ్య పొంతన!

ప్రాంతీయ ప్రాతిపదిక మీద లేదా స్థానిక రాజకీయాలకి తలవొగ్గి విశ్వవిద్యాలయాలను స్థాపించడం గురించి మనం యివాళ చర్చించనే అక్కరలేదు. దేశవ్యాప్తంగా యిది జరిగిపోతూనే వున్నది. మనం ఆలోచించవలసిన అంశం విశ్వవిద్యాలయాల మధ్య పొంతన వున్నదా? అన్న దాని గురించి మాత్రమే. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి కారణాంతరాల చేత బదిలీ అయ్యే విద్యార్థులకు దేవిడిమన్నాలు, నిష్కారణ కాలహరణాలు లేకుండా విశ్వవిద్యాలయాల డిగ్రీల కోర్సుల మధ్యా, సిలబస్సులలోను, పరీక్షలు ఏటా జరిపే తేదీలలోను సమన్వయం, పొంతన ఉండాలి! అదే విధంగా స్నాతకోత్తర విద్య విషయంలో – మరి కొంత శ్రద్ధ అవసరమని కూడా చెప్పాలి ఉదాహరణకి యీ సంవత్సరం ఫిబ్రవరి రెండో వారంతో కూడా యింకా నాగార్జున విశ్వవిద్యాలయం లాంటి యూనివర్సిటీలలో ఎం ఏ తరగతులలో "అడ్మిషన్"లు జరుగుతూనే వున్నాయి. అందువల్ల పరీక్షలు రానున్న జనవరిలోనో మహా ముందుగా అయితే డిసెంబర్‌లోనో నిర్వహిస్తారు. ఈ లోగా ఎండాకాలం శలవులు సిబ్బంది ఆందోళన మూలక శలవులు విద్యార్థుల అలజడి కారణంగా శలవులు యిలా అమాంబాపతు శలవులన్నీ కలుపుకుంటే– తరగతులు జరిగే కాలం అత్యల్పం కనీసం ఒక రాష్ట్రంలో వున్న యూనివర్సిటీలయినా ఒక 'పద్ధతి' క్రింద పనిచేస్తే అటు తర్వాత దేశవ్యాప్తంగా ఒకే పద్ధతికి ప్రయత్నం చేయవచ్చును.

ఇదే 'ధోరణి' గల ఆలోచనకి యిటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల 69వ సమావేశంలో మద్దతు లభించడం చేత– యీ సమావేశంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్‌లను హర్షిస్తున్నాము. కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో జరిగిన యీ సమావేశంలో మిగతా విషయాలనేకం చర్చనీయాంశంగా వున్నా 1990–91 నుంచి మన యూనివర్సిటీలన్నింటా ఒకే "అకాడమిక్ క్యాలండర్"– ఒకేమాదిరి సిలబస్ వుండగలదన్న తీర్మానం జరిగింది. ఇది అమలు జరిగితే చాలా మంచిది! ప్రస్తుతం యింజనీరింగ్‌లాంటి వృత్తి విద్యలకి ఉమ్మడి ప్రవేశ పరీక్షలు జరుగుతూనే వున్నాయి ఒక్కోసారి వొక్కో విశ్వవిద్యాలయం వీటి నిర్వహణ బాధ్యతని నిర్వహిస్తున్నారు– అదే విధంగా రాష్ట్రంలో అంతటా డిగ్రీ పరీక్షలు ఒక్కసారైపోతే– మళ్లీ ఉన్నత విద్యలకి, ఉద్యోగాల వేటకు విదేశ విద్యలకు వెళ్లే యువలోకానికి ఎంతో మేలు చేకూరుతుంది.

ప్రాథమిక విద్య దారి వేరు! ఉన్నత విద్య మాత్రం రాష్ట్రమంతటా– లేదా దేశమంతటా వినియుక్తమయ్యే రీతిలో ఉండాలి! ఈ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌ల సమావేశంలో ఏమేమీ తీర్మానాలు జరిగాయో వాటిని వార పత్రికలకి వారు పంపరు కనుక, వార్తలలో వెలువడినంత వరకే మనం అర్ధం చేసుకొని వ్యాఖ్యానించగలం!– పత్రికా విలేఖరుల సమావేశం పిలిచి యీ సమావేశం తరఫున చెప్పిన మరొక్క అంశం వున్నది. విశ్వవిద్యాలయాల విద్యార్థులు 'దేశ' అంటే జాతీయ స్థాయి పునర్నిర్మాణ కార్యక్రమంలో అతిగా పాల్గొనేలా చేయాలన్న సిఫార్సు ఒకటి వీరు చేశారని తెలుస్తోంది. బాగుంది. మంచిదే! కాని అంతకు ముందుగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మలమైన వాతావరణం, ప్రశాంతమైన సంఘీభావం, పరిశుభ్రంగా నిర్మలంగా వుండే గోడలు ద్వారాలు; ఎట్లా వుంచాలో ఆయా విద్యార్థులకి పెద్దలు నేర్పించాలి– ఏ యూనివర్సిటీ క్యాంపస్‌కి వెళ్లి చూసినా యీ పై వాక్యం మేం ఎందుకు రాశామో దాని వెనుక నున్న ఆవేదన ఏమిటో వెంటనే అర్ధం అవుతుంది! నడిపించే వాడికి నిగ్రహం సంయమనం వున్ననాడే వెనుక నడిచే వారిలో క్రమశిక్షణ తీసుకురాగల అవకాశాలు వుంటాయి! ఔనా?

●

ముఖ్య సంపాదకుడు: శివలెంక రాధాకృష్ణ
అడ్వయిజరీ సంపాదకుడు: వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్; గాంధీనగరం, విజయవాడ 3. ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం



కళ్యాణమే వైభోగమే

రాజప్రాసాదం.

చుట్టూరా పూలవనం.

మద్రరాజ పుత్రి లక్షణ సౌందర్యసీమల్లో, సంధ్య వెలుగులో విహరిస్తోంది

వున్నట్టుండి ఏమిటిది?.. సంగీతమా? నల్లని వాడు, పద్మ నయనమ్ములవాడు తనను రా రమ్మని పిలుస్తున్నాడా?

అది వేణుగానమా? లేక శ్రీకృష్ణ జగన్మోహన విలాసమా?

భూమి, ఆకాశం, అంతరాళం అంతా శ్రీకృష్ణ మయంలా వుంది మనోహరమైన బంగారు తీగలాంటి సంగీతం గాలిలో అలలు అలలుగా తేలి వచ్చి లక్షణను ముంచెత్తుంది.

మురళీకృష్ణుడు ఎక్కడ దాక్కున్నాడో! చెట్లూ, పుట్టలూ గాలించింది.

ఇసుక తిన్నెలమీద పరుగెత్తుంది. కృష్ణుడు ఎక్కడ దాగాడో చెప్పండమ్మా అని పొన్న కొమ్మనూ, పొగడపూలనూ అడిగింది ఇసుక తిన్నెల మీద గోపాలకృష్ణుడి పాద ముద్రలు వున్నట్టు అనిపిస్తే కూర్చుని వాటిని కళ్ళకు అద్దుకుంది. ఎప్పుడు వచ్చారో తెలీదు సావాసకత్తెలు 'దేవేరి కలల్లో వూరేగుతోంది చూడండే.' అని పెద్దగా నవ్వారు. లక్షణ సిగ్గుల మొగ్గయింది.

మద్ర దేశాధీశ్వరుడైన బృహత్సేనుని ఇంటికి తరచూ దేశ దేశాల రాజులూ, చక్రవర్తులూ వస్తుండేవారు. దేవర్షి నారదుడు కూడా వచ్చి పోతూ వుండేవాడు. వాళ్ళందరూ మాటల మధ్యలో శ్రీకృష్ణుని ప్రస్తావన తీసుకువచ్చేవారు. ఆయన లీలా విలాసాలనూ, అస్త్ర విద్యా నిపుణతనూ కథలు కథలుగా అభివర్ణించి చెప్పేవారు.

నారదుడు చిత్రమైన వ్యక్తి, లక్షణకూ, ఆమె స్నేహితురాళ్ళకూ కృష్ణుణ్ణి గురించి తీయ తీయని కబుర్లు చెప్పేవాడు. చెబుతూ చెబుతూ 'అదేమి

లక్షణ పెళ్ళి

మనిషోనమ్మా ఆ కృష్ణుడు' వయసు పిల్లలు కనిపిస్తే చాలు వదిలిపెట్టడు. వాళ్ళమధ్య దూరి ఏడిపిస్తాడు.

వాళ్ళ పైటలు లాగుతాడు. బుగ్గలు గిల్లుతాడు. ఆడపిల్లలు స్నానాలు చేస్తుంటే ఎవరికీ తెలియకుండా చీరలు యెత్తుకుపోతాడు' అని వాళ్ళ ముఖాల వంక చూసేవాడు.

వాళ్ళు నవ్వుకుంటూ గుసగుసలాడుకునేవారు. 'మరి అంత పోకిరీవాడు దేవుడేమిటి?' అంది ఒకసారి ఒకమ్మాయి

శ్రీ కృష్ణ కళ్యాణామృతం

'ఏమో అదే నాకూ తెలియకుండా వుంది. హరి లేని జీవితం దుర్భరమని గోకులమంతా గొడప పెడుతోంది.

అతని నామస్మరణే విశ్రాంతిలా, ఆహారంలా, పానీయంలా, పని చేస్తుందని గోప కన్యలు మహదానందం పొందుతున్నారు. ఆయన కోసం మధురలోనూ, బృందావనంలోనూ కన్నె పిల్లలు కలవరిస్తున్నారు. విరహం భరించలేక కొందరు బావురుమంటున్నారు. కొందరు ఆయన ఆలోచనల్లోనే బ్రతుకుతున్నారు' అన్నాడు నారదుడు. దాంతో వాళ్ళందరూ నవ్వుకున్నారు. లక్షణ మాత్రం ఈ కృష్ణుడు ఎవరా అని ఆలోచనలో పడింది.

'శ్రీకృష్ణుడు!'... ఆహా! ఎంత తియ్యని పేరు?

ఎవరో ఈ కృష్ణుడు...?

మనసు లో పలే అనుకుంది గాని అప్రయత్నంగానే ఆ ప్రశ్న బయటకు వినపడింది.

'నువ్వు చూడలేదులే అమ్మా!

చూస్తే వదిలేదానివి కావు. కలకండలాంటివాడు. పేరు తియ్యన. మనిషి తియ్యన. రూపు మాత్రం నల్లన. దేవుడై పుట్టి మనిషిలా నటిస్తూ మహిమలు చేస్తున్నాడని కొందరు అంటున్నారు.

కృష్ణుడే అన్ని లోకాలకూ ప్రభువని మరికొందరు భావిస్తున్నారు.' అన్నాడు.

మురళీగానం

ఇంతలో ఎటునుంచో సన్నటి మురళీనాదం వినిపించింది.

ఆ మాధుర్యంతో వాళ్ళందరి శరీరాలు పులకరించి పోయినయి.

'సర్వం కృష్ణమయం! కృష్ణమయం జగత్ సర్వం!' అనుకుంటూ దేవమహర్షి వెళ్ళిపోయాడు.

అప్పటినుంచి మొదలైంది అసలు కథ. మందహాసాలతో, మధుర గీతాలతో, వేణుగానంతో, చిలిపి చేష్టలతో, మాయ వేషాలతో లక్షణను ఉక్కిరి బిక్కిరి చేశాడు.

కలలో మెల్లగా దగ్గరకు వచ్చి మురళీగానం చేసేవాడు. పూలవనంలో నందివర్ధనం నీడన కూర్చుంటే చెట్టు కొమ్మల మధ్యన వున్నట్టు అనిపించేవాడు. తల పైకెత్తి చూస్తే పుష్పవృష్టి కురిసేది. పట్టుకోబోతే ఒక్కెవాడు కాదు. అన్ని వేపులా కనిపించేవాడు. అన్ని దిశల మురళీ రవళి వినిపించేది.

ఎన్నాళ్ళో ఇలా...

లక్షణకు కృష్ణుడి మీద అభిమానం రోజు రోజుకీ

ప్రయాగ రామకృష్ణ

ఎక్కువైంది కాలక్రమాన అది పరిపూర్ణ ప్రేమగా మారింది. ఆయనను తప్ప మరెవరినీ వివాహం చేసుకోరాదని నిర్ణయించుకుంది.

ఆమె తల్లి తండ్రుల కీ విషయం తెలిసింది. లక్షణను ప్రాణానికి ప్రాణంగా చూసుకునేవారు కావటం వల్ల బృహత్సేనుడు ఆయన భార్య కూతురు కోరికను ఏవిధంగానైనా సరే తీర్చాలని నిశ్చయానికి వచ్చారు. లక్షణకు స్వయంవరం ప్రకటించారు. ద్రౌపదికి వరుణ్ణి సంపాదించే నిమిత్తం పాంచాల రాజు మత్స్య యంత్రాన్ని కల్పించినట్టుగా బృహత్సేనుడు కూడా అటువంటిదే మరొక యంత్రాన్ని సృష్టించాడు. అయితే ఈ యంత్రంలో మత్స్యం కనిపించదు. దాని నీడ మాత్రమే నీటిలో కనిపిస్తుంది.

స్వయంవరానికి ఎందరెందరో రాజులు వచ్చారు. మత్స్యాన్ని పడగొట్టటానికి ఎంతగానో ప్రయత్నించారు. కాని ఎవరికీ సాధ్యం కాలేదు.

జరాసంధు, శిశుపాల, భీమ, దుర్యోధన, కర్ణాది వీరులు వింటికి నారిని సంధించటం వరకూ విజయాన్ని సాధించారు. కాని మత్స్యం ఎక్కడ వున్నదీ తెలుసుకోలేక ఆ వింటిని అక్కడే వదిలిపెట్టి పోయారు. అర్జునుడు ముందుకు వచ్చాడు. నీటిలో కనిపించే నీడను చూసి చేప వున్న స్థలాన్ని కనిపెట్టాడు. దాన్ని మనసులో నిలుపుకుని వింటికి బాణాన్ని సంధించాడు. కాని అది మత్స్యాన్ని కూల్చలేకపోయింది.

విలుకాండ్రు అందరూ ఓడిపోయి సిగ్గుతో చతికిలబడ్డాక శ్రీకృష్ణుడు రంగంలో ప్రవేశించాడు. ఒకే ఒకసారి ఆ చేప నీడను నీటిలో చూశాడు. గురి చూసి బాణాన్ని వదిలాడు. బాణం దెబ్బ తగిలి చేప క్రింద పడింది.

సభలో ని వారందరూ హర్షధ్వానాలు చేశారు.

మద్ర రాజపుత్రి ఆయన మెళ్ళో వరమాల వేసింది.

లక్షణ శ్రీకృష్ణుడి ధర్మపత్ని అయింది. ●

తాజాకాలమ్

బీహార్ సంక్షోభం!

ఒక రాష్ట్రానికి యిద్దర్నో, ముగ్గుర్నో ముఖ్యమంత్రుల్ని వేసి – ముఖ్యమంత్రి మండలి పాలన లాంటిది పెడితే తప్ప బీహార్ కాంగ్రెసుపార్టీలో తిరుగుబాటు "జెండాలు" దిగవనిపిస్తోంది. పాత కాంగ్రెసు వృద్ధ నాయకుణ్ని – సత్యేంద్ర నారాయణ్ సిన్హాని తీసుకొచ్చి ఎట్లాగో తంటాలుపడి గద్దెమీద కూర్చోబెడితే – సర్దుకుంటారులే అనుకుంటే – అక్కడికక్కడ అరవైమంది అసమ్మతీయులు ఒక్కటిగా చేరారు – ఈకాలం అసమ్మతీయుల కాలం లాగావుంది చూస్తుంటే! హాయిగా సీక్రెట్ బ్యాలట్ పెట్టి – ఒకణ్ని ముఖ్యమంత్రిని చేయకుండా – సభ్యుల్ని గెడ్డాం క్రింద బెల్లంముక్క పెట్టి బ్రతిమాలి – బామాలి యీ సోకాల్డు ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకుంటా రెందుకో అర్థంకాదు. రాజీవ్‌గాంధీ కేవలం రేపటి ఎన్నికల్లో రాజపుత్రుల వోట్లు వి. పి. సింగ్‌కి పడకుండా చూడాలనే వుద్దేశంతో సిన్హాని సింహాసనం మీద కూర్చోబెట్టా రనుకుంటున్న పరిశీలకులు – బీహార్‌లోని అసమ్మతీయుల్ని తక్కువ అంచనా వేశారనుకోవాలి – అక్కడ చాలామంది ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన అసంతృప్త ముఖ్యమంత్రులున్నారు. కనుక – యీ మంత్రివర్గం కూడా అంతే సంగతులు అవటానికి ఎక్కువకాలం పట్టదు!

"ఇదేం ప్రజాస్వామ్యం?"

ఇది అన్నగారి ప్రశ్న – అయితే అన్నగారు 'రాంగ్ నెంబర్" డయల్ చేశారు. విలేఖర్ల సమావేశంలో అడిగారా ప్రశ్న – దగ్గుపాటి, వసంతా "సంతలో దర్జీలెనిన్" ఉతకడం ప్రారంభించారు. కర్ణకఠోరమైన భాషలో నువ్వు అంటే నువ్వు అని యింటిగుట్టు రచ్చకీడ్చారు – "అట్లా ఆ యిద్దరు బజారునపడి తిట్టుకోడమా? ప్రజాస్వామ్యం?" అని ఎన్. టి. ఆర్. విలేఖరుల్ని అడిగితే వాళ్ళేం చెబుతారు? – ఈ ప్రశ్న తన అల్లుళ్ళని, తమ్ముళ్ళనీ ఒకచోట చేర్చి – అడిగితే బాగుంటుంది! నిజానికి యీ ప్రశ్న మనం ఆయనకి వేయాలి.

వసంత రాజీనామా అంటూ వార్తపడ్డ 24 గంటల్లోనే "నేను రాజీనామా యివ్వలేదు – అన్నగారికి లేఖ యిచ్చా" నన్నాడు సీనియర్ తెలుగుదేశం నాయకుడు నాగేశ్వరరావు వసంతగారు. అందులో ఏముందో చెప్పమంటే – నేను చెప్పను – ఎన్. టి. ఆర్. గారే చెప్పాలి అంటాడు – ఆయనేమో "పార్టీ"కి రాసిన లేఖ పార్టీకే పోయింది. అందులో యేముందో నాకు తెలియదు అంటున్నాడు – తానే పార్టీ, పార్టీయే తాను అయిన తారకరాముడు యిట్లా మాట్లాడటం వింతగానే వున్నది.

మొత్తానికి అగ్నిపర్వతం భుగభుగలు కనపడుతున్నాయి తెలుగుదేశంలో.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సభ్యులు కూడా రాజీనామాలు చేశారిదివరకు – అవన్నీ కట్టగట్టి పార్టీకి పంపించారు. అట్లాగా, తెలుగుదేశం ఎం.ఎల్.ఏ.లు కూడా రాజీనామాలు చేసి – ఆ కాగితాలన్ని – పార్టీకి పంపిస్తారేమో? – ఈ పార్టీ అనే బ్రహ్మపదార్థం యిది మీరు చదివేవేళకి ఏ స్వరూపం దాల్చుతుందో చెప్పడం కష్టం. అందుకే దినపత్రికలు యీమధ్య బాగా అమ్ముడవుతున్నాయి. అన్నగారంటున్న అరుకోట్ల ఆంధ్రులలో పట్టుమని ఆరు లక్షలమంది పత్రికలు చదుతారేమో – అదే ధైర్యం మన రాజకీయ నాయకులకి! కాని యిప్పుడు సమస్య అదికాదు. దేశంలో ప్రజాస్వామ్యం – అన్నగారి చేతిలోను – కేంద్రంలో రాజీవ్‌గాంధీగారి పిడికిట్లోను భద్రంగా వుంది అని నమ్మే వోటర్లు దేశంలో కోట్లాదిమంది వుండుగాక – కాని యిప్పుడు యీ మహానాయకుల పార్టీలో పల వున్న పెద్ద మనుషులే ఆ మాటలు నమ్మటంలేదు.



గవర్నమెంటు నడిపే మంత్రులుగా వుంటూ, అన్నగారు సైగ చేస్తే తప్ప – ప్రజల ఎదుట తమ తమ శాఖలకు సంబంధించిన విషయాలు కూడా పెదవి విప్పి పలకని (మాజీ)మంత్రులు యివాళ "అన్నగారి వెనుక" నువ్వు అన్నని తిట్టావు అంటే నువ్వు అన్నకి యెసరు పెట్టావు" అంటూ పత్రికల పేజీలను కొత్త కొత్త రకం తిట్ల పంచాంగాలతో నింపేస్తున్నారు! – విజయవాడలో జరిగిన తెలుగునాడు హోరు యింకా మన చెవుల్లో గింగురుమంటూనే వుంది! అన్నగారు పెద్దపులి లాంటివాడు పిల్లికూన లాగా అయిపోయి – ఫ్!.... యిదంతా "కలహభోజను" లైనవారికి మజాగా వుంటుంది కాని సుస్థిరంగా వున్న పార్టీ వొకటి యిట్లా ఛిన్నాభిన్నం అయిపోతున్నదే అన్న ఆవేదన మాత్రం యివాళ కొన్ని కోట్ల మందికైనా వున్నది!

శ్రీ ఎన్. టి. రామారావు చేతులారా చేసుకున్నదే అయినా – యివాళ తెలుగుదేశంలో కుండల దొంతర పడిపోయింది. మళ్ళీ ఆ కుండల్ని దొంతిగా పెట్టకపోతే అవి వేర్వేరు కుంపట్ల మీద ఎండాకాలంలో మరిన్ని కుతకుతలకు కారణమవుతాయి! ఆరు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీలోని సీనియర్ సభ్యులు యిప్పుడు బజారున పడ్డంతగా ఎన్నడూపడలేదు. ఎన్. టి. ఆర్. ప్రతిష్ఠ "మాజీమంత్రు లనే ముళ్ళకంపమీద పడ్డ మల్లె పంచే అయింది!

మాజీలు కాని, అల్లుళ్ళవనీ, మరొకరు కాని – తాము కూడా అదే పడవలో వున్నామన్న మాట మర్చిపోయి – పడవకి చిల్లులు పెట్టుకుంటున్నారు! అంతర్గత ప్రజాస్వామ్యం జెండా ఆ పడవలో ఎగరేదాకా దాన్ని కాపాడుకోడం వాళ్ళ ధర్మం – అని పార్టీలోని సామాన్య కార్యకర్తలు అనుకుంటున్నారు.

రహస్యంగా దాచేవి 'నివేదికలా?'

రహస్యం బయటపడ్డాకా 'గుప్పిలి' మూసినట్టుంది పార్లమెంటులో 'ఠక్కర్' సంఘం నివేదిక గురించి ప్రభుత్వం పడుతున్న మంకుపట్టు! – 'ఆర్. కే. ధావన్‌ని శ్రీమతి


మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!
నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి
ఒక చిన్న చెంచాడు (టీ స్పూన్) ఫారెక్స్‌ను
3-4 చిన్న చెంచాల వెచ్చటి నీటితో కలిపి
ఇవ్వడం ప్రారంభించండి. ఫారెక్స్ మరింత
రుచికరమైనది. మీగడతో కూడినది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.
Delicious
Farex®
CEREAL WITH MILK
9 months
Give Farex Cereal with Milk
with dal, kanji, suji or
puddings.
• ఎక్కువ మీగడ
• ఎక్కువ పోషణ
ఫారెక్స్® - పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
GX/63/244 TEL

యిందిరాప్రియదర్శిని హత్యానంతరం మెడబట్టి గెంటిందీ రాజీవ్‌గాంధీయే– అబద్ధాలను పట్టుకునే యంత్రం పరీక్షలకి కూడా అతణ్ణి గురికమ్మన్నారు సి బి. ఐ దర్యాప్తు చేయించారు అనంతరామన్ కమిషన్ వేయించారు– కాని యిప్పుడు అకస్మాత్తుగా అదే ఆర్ కె. ధావన్‌ను తెచ్చి అందలం ఎక్కించుకున్నారు దేశ ప్రధానమంత్రి!!– ఈలోగా ఠక్కర్ కమిషన్‌లో వున్నాయంటున్న ఆర్ కె ధావన్ మీది నేరారోపణలు బయటికి పొక్కాయి' పత్రికల్లో పడ్డ వార్తలెప్పుడు "తీగ" లాగితే డొంకంతా కదిల్చి వేయటానికి దారితీయాలి!! కాని యీసారి లోక్‌సభలో వాగ్యుద్ధానికి, గందరగోళానికి, అధికార ప్రతిపక్షాల మధ్య ఘర్షణలకి మాత్రం యీ వ్యవహారం దారితీసింది! 63 మంది ప్రతిపక్ష సభ్యులను వారి నాయకులతో సహా సభ నుంచి బహిష్కరించారు.– యిది చాలా అవాంఛనీయమయిన స్థితి.

మొన్న మొన్ననే ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ బహిష్కరణలు అమలు చేశారు. అప్పుడే ఈసారి అధికార పక్ష తీర్మానం ఫలితంగా స్పీకర్ వారి మీద బహిష్కరణ విధించారు. ఇది మామూలు మనిషికి విడ్డూరంగానే కాదు ఆందోళనకరంగా కూడా తోచే వార్త!! పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనే ఎక్కడో లోపమున్నది! అనిపిస్తుంది! కేవలం "మంది బలం" వున్న ఒక పార్టీ అధికారంలో వుండి– యిట్లా తమ "పార్టీ" స్వామ్యాన్నే ప్రజల నెత్తిన రుద్దుతూ వుంటే? ప్రతిపక్షాలెందుకు? ఎన్నికలు ఎందుకు? అంతా ఏకపక్ష వ్యవహారమేనా? యివాళ ప్రతిపక్షాల స్థితి పార్లమెంటులో బల్లలూ కుర్చీలు విరిచేయడం, ఘర్షణ పడటం– అరవడం



ఈ సంచిక అచ్చు అవుతూండగా, ఠక్కర్ కమిషన్ రిపోర్టును (27 మార్చి నాడు) పార్లమెంటు ముందు వుంచుతామన్న ప్రధానమంత్రి ప్రకటన వెలువడ్డది ఇది ప్రజా విజయంగా భావించాలి

తాజా కాలమ్

అటుతరువాత సభ నుంచి "బయటపడట"మూనా?– ఠక్కర్ కమిషన్ నివేదిక విషయమైంది యివాళ నిన్న మరొకటి రేపు– యింకొక్కటి అవుతుంది!! ఏదైనా యింతేనా? దేశభద్రతకి సమగ్రతకి ప్రతిపక్షాల సభ్యులకు మాత్రం బాధ్యత లేదా? . ఒక నివేదిక దేశంలో వెల్లడి కాదన్న ఆంక్ష విధించిన గవర్నమెంటు– అదే ఆర్డినెన్స్‌ను అమలు చేయగలిగి వుంటే యివాళ– అది పత్రికలకు ఎక్కేదే కాదు ఎక్కిన తరువాత ప్రతిపక్ష సభ్యులు దాన్ని తమ ముందు పెట్టమని అడగడంలో తప్పేమిటి?– అంతగా అయితే లోక్‌సభ ప్రత్యేక సమావేశం పెట్టుకోవచ్చును

ఆర్. కె ధావన్ చాలా పెద్దమనిషి అని బూటాసింగ్ గారు సర్టిఫికేట్ యిచ్చినప్పుడు– తత్‌సంబంధమైన నివేదికలోని అంశాలు వెల్లడించడానికి గవర్నమెంట్‌కి శంకఎందుకు?భయం దేనికి?

నిస్సహాయంగా ఉత్త గంధరగోళం మేళంగా దేశ ప్రజల ముందు 63 గౌరవ సభ్యులు సస్పెండైపోయి– సభ వెలుపలికి రావటం మాత్రం గౌరవప్రదమా?– అసలు ఏ విషయంలోను గవర్నమెంటు ప్రతిపక్ష సభ్యుల కోరికలకు తలవొగ్గక తన 'దాష్టీకాన్ని' ప్రదర్శిస్తూ వుంటే పార్లమెంట్‌లో ప్రతిపక్ష సభ్యుల ఉనికి దేనికి? వారి ప్రతిపత్తి ఏమిటి?– 'ధావన్'ను యివాళ అకస్మాత్తుగా రాజీవ్‌గాంధీ నెత్తికెక్కించుకుంటే అది వారి యింటి దగ్గర అయితే– అది వారి వ్యక్తిగత వ్యవహారమైతే ఏమీ అనుకోరు ఎవరూ కాని ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా ప్రధానమంత్రి వద్ద ఆయన నియమితుడైనందు వల్ల యీ వ్యవహారం గుట్టు కేవలం ఒక పత్రికాముఖంగా గాక పార్లమెంటు ద్వారా తెలుసుకోవాలని కోరడంలో తప్పేమిటి? దీనికి ప్రతిపక్ష నాయకులను బహిష్కరించటం మాత్రం జవాబు కాదు–

రాజ్యాంగం– పార్లమెంటు నియమావళి యీ రెండు కూడా ప్రతిపక్ష సభ్యులు (యెప్పుడూ మైనారిటీలో నే వుంటారు) ప్రజల పక్షాన పోరాడే మార్గాలను విస్పష్టంగా చట్టయుతంగా నిర్వచించే మార్గాలను అన్వేషించే తరుణం రాలేదా?యిప్పుడు?

(17-3-89)



క్రికెట్... క్రికెట్...

శివకామేశ్వరమ్మ మాటేవేదం.

పెళ్ళాంతో సరససల్లాపం – శివకామేశ్వరమ్మ సలహాలేనిదే లేదు. పిల్లలకి అచ్చట – ముచ్చట శివకామేశ్వరమ్మ చెవిన వేయనిదే కుదరదు. ఇన్నేల, ప్రపంచాన్నంతటినీ ఆ జగద్రక్షకుడైన విష్ణువు



కె.కె. రఘునందన

ఆ ఇంట సర్వాధికారాలు శివకామేశ్వరమ్మగారి సొత్తు. ఆవిడ గీచిన గీటు దాటే సత్తా ఇంట్లో ఒక్కరి కంటి ఒక్కరికి లేకుండా పోయె!!

ఒకే ఒక్క బిడ్డడిని కని శిరోముండనానికి సిద్ధపడిందామె. ఆమె తన కొక్క సంతానం అన్న ముద్దుముచ్చట్ల మాట లేకుండా చాలా కటువుగా పెంచింది రామావతారాన్ని. డబ్బున్నం ఇస్తే దినుసులు వచ్చే ఆ చౌకదినాల్లో కూడా డబ్బు ఎయమ్మెపోయి గడ్డుగానే వెక్కిరించాయి రోజులు. ఫలితం రాత్రి పగలు ఆ ఇంట చాకిరీలు బంధువులన్న వాళ్ళు పేరుకేగాని పరిస్థితుల పట్ల జాలిక్కాదు

ఎట్లాగో తల మునకలైనాక – రామావతారం ఒక ఉద్యోగస్తుడై ముగ్గురు బిడ్డల తండ్రి అనిపించుకున్నాడు అయినప్పటికీ తల్లి నడిపిస్తున్నట్టు ఆ ఇంటి పెత్తనమంతా శివకామేశ్వరమ్మే వహిస్తోంది

రామావతారం కూడా ఓర్పు – సహనం నూటికి నూరుపాళ్ళు వున్నవాడు కాబట్టి ఇంతకాలం తల్లిదగ్గర మనగలిగాడు లేదా యీ పాటికో పెళ్ళాం – ఎల్లలో జెండా ఎత్తేసేవాడు

అత్తగారి ఆంక్షలకీ – అదుపాజ్ఞలకీ సడలింపులు లేకుండా తలొంచుకు పని చేసుకుపోవటం సునందపని.

మనవలు ఎదిగేదాకా శివకామేశ్వరమ్మగారిది ఓ పంథా! ఒక ఈడొచ్చాక వాళ్ళని అదుపులో పెట్టడం – ఆజ్ఞల్లో వుంచటం ఆవిడకి అదనపు చాకిరి అయింది.

అయితేమట్టుకు మాత్రం ఏం? రామావతారం ఎట్లా బిక్కుబిక్కుమని బ్రతుకీడుస్తున్నాడో – పిల్లలు సైతం అంతే!

నాన్నమ్మని చూస్తే పులిని చూసినట్లే ఝుడుపు.

ఒకవేళ ఏ కారణంగానో ఏదయినా పెట్టించుకొని ఏల్లలు తినకుండా వదిలి వేస్తే "వెధవల్లారా! అన్నీ తినకపోతే ఎట్లా ఎదుగుతార్రా! అయినా ముందు తెలీదా ఎంత మింగగలరో?... తినండి!" అని కూరి మరి తినిపించేది.

చదవకుండా జ్వరంగిరం అని టక్కులేస్తే థర్మామీటర్ నోట్లో దూర్చి మరీ ఉష్ణోగ్రత చూసి జ్వరం లేకుంటే గుంజిగుంజి లేపి పుస్తకం చేతిలో పెట్టేది

ఇంక ఆటల విషయం మాత్రం ఆవిడకి బొత్తిగా విరుద్ధం. ముఖ్యంగా పిల్లలకి క్రికెటంటే పరమ పిచ్చి. అది చూస్తే గుంటూరుకారం రాసుకున్న మంట శివకామేశ్వరమ్మకు.

అందులోనూ క్రికెట్ ద్వేషి శివకామేశ్వరమ్మగారు.

నిజానికి రామావతారానికి క్రికెట్ పట్ల మక్కువ ఎక్కువేకాని, ఏం చేస్తాడు? తల్లి చేత చీవాట్లు తినాల్సి వస్తుందని మక్కువను మట్టిలో కలిపేసుకున్నాడు.

ఒక్కొక్కప్పుడు అతని అదృష్టంకొలదీ ఆవిడ ఏ పురాణానికో, పారాయణకో పోతే ఆ రోజు క్రికెట్ ప్రసారంగాని వుంటే తలుపు లన్నీ బంధించుకొని అతి తక్కువ స్థాయిలో సౌండ్ పెట్టుకొని పెళ్ళాం పిల్లలతో బిక్కుబిక్కు మని చూస్తాడు స్వేచ్ఛలేని పక్షిలా!

ఆ రోజు సైతం రామావతారం రాత్రి తొమ్మిది గంటల పది నిముషాలకి మద్రాసులో జరిగిన క్రికెట్ పోటీ హైలైట్స్ ప్రసారం వుందని తెలిసి తల్లి గుడి కెళ్ళటం తన గుడ్‌లక్‌గా భావించి టి.వి. వేసుకున్నాడు.

ఇలా వేసిన మరు నిముషం అలా అడుగు పెట్టింది శివకామేశ్వరమ్మ.

క్రికెట్ పిచ్చిలో తలుపు గడియ పెట్టడం మరచిన తన హడావుడికి మనసులో తిట్టుకుని తన గదిలోకి పరిగెత్తాడు రామావతారం.

గిన్నెలు తోలచడానికి పెరట్లో బావి దగ్గరకు జారుకుంది సునంద. పులి అలికిడికి ఛెంగున దూకిన లేళ్ళలా గదుల్లోకి దూరి పుస్తకాలు పట్టుకున్నారు పిల్లలు.

పాపం వాళ్ళు చేసిన తప్పు టి.వి. కట్టకపోవటం.

వచ్చీ రాగానే టి.వి.లో క్రికెట్ కనపడిందేమో ఆవిడకి కోపం నసాళాని కంటింది. వెంటనే గబుక్కున వెళ్ళి టి.వి. ప్లగ్ లాగేసింది.

అట్నుంచటు కొడుగ్గదిలోకి వెళ్ళింది.

"ఏం నాయనా! రామావతారం! ఏం చేస్తున్నావు?" వ్యంగ్యంగా అంది.

"ఏం లేదమ్మా! వాల్మీకి రామాయణంలో కిష్కింధకాండలో ...." నసిగాడు.

"అందులో కోతివా నువ్వు ఈ గదిలోకి గెంతావు అంతేనా?"

"మరి.... మరి..." నాన్చాడు.

"ఒరే! రామావతారం! నీకు బుద్ధి జ్ఞానం వున్నాయా లేవా? చెప్పు! టి.వి. కొనిపించింది దేనికి? పవిత్రమైన రామాయణం చూడ్డానికి. దానివలన పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. కాని ఇదేం దిక్కుమాలిన ఆటరా! దీనివలన పుణ్యమా పాడా! పిల్లలు సైతం చదూ సంధ్యలు మాని టి.వి.లు చూడ్డమూను. రోడ్డు మీద మూడు పుల్లలు పాతి, తాటి టెంకలతో ఆడ్డమూను.... యిదేం క్రికెట్రా! మన ప్రాణాలమీదికి" అని ఎకాఎకీన ఏకింది.

గిన్నెలు బోర్లించడానికి వచ్చిన సునంద దొరికిపోయింది "ఏమ్మా! నే చూడలేదనుకున్నావా! నీ కేమొచ్చిందమ్మా! ఇంటిపనీ, వంటపనీ చక్కగా చేసుకొని ఆదర్శగృహిణిగాపేరు తెచ్చుకొని నలుగురి నోట్లో నానాలి కాని ఇలా క్రికెట్లంటూ వెర్రిమొర్రి కాలక్షేపా లెందుకూ? హాయిగా ఏ భాగవతమో చదూకుంటే పుణ్యం పరమార్థం" అని కసరకుండా కసిరినట్లు చీవాట్లు వేసింది.

ఇంక పిల్లలు సరేసరి బెదురు గొడ్లయ్యారు.

"ఒరే! ఈ దెయ్యం ఎప్పుడు చస్తుందో కాని మనం హాయిగా క్రికెట్ చూడ్డానికి వీల్లేకపోతూంది." సలసల కాగే గుండెల్లో భావాన్ని గుసగుసగా తమ్ముడి దగ్గర బయటపెట్టాడు పెద్దాడు ప్రవర్!

"ఛీ! ఎవరింట్లోనూ లేదిలా! ఈ రాక్షసిపీడ బాగా తగులుకుంది. ఏ రాత్రో రాయెత్తేస్తాను." ఇంకా చిన్నగా చెవి కొరికాడు సుగమ్. అన్నలిద్దరిలాగే నాయనమ్మపట్ల ఏహ్యతను వ్యక్తం చేసింది వెక్కిరింపులతో టి ఉష.

"ఈ నెలాఖరుకి రిలయన్స్ మొదలౌతుందిట. ఎలాగ చూట్టం"

"ఎక్కడికయినా నాయనమ్మ క్యాంపు కొడితే బాగుణ్ణు !"

"ఔన్రా! అన్నయ్యా!" ముగ్గురూ చదువుమాని గుసగుసలాడుతున్నారు.

"చదువుతున్నారా! హస్కుకొడుతున్నారా!"– అసలే శివకామేశ్వరమ్మగారివి పాము చెవులు.

ఆవిడ అదిలింపు వినీ వినడంతో ఎక్కడివారక్కడ కిక్కురుమనకుండా నిశ్శబ్ద పఠనంలో పడ్డారు.

మరునాడుదయం– పది గంటల ప్రాంతాన....


ఒకాయన– "శివకామేశ్వరమ్మగారూ!" అంటూ వచ్చాడు.

"పొందూరు పంచె– పైమీద తెల్లటి గ్లాస్కో ధోవతి... నుదుట్న విభూతి రేఖలు... నున్నగా గీసిన గడ్డం మీద మెరుస్తున్న ముడతలు.

ఆ శాల్తీ ఎవరో తెలీక అబ్బురపాటు నసుభవించింది.

"అమ్మా లక్ష్మీమాతా! తమరేనా శివకామేశ్వరమ్మగారు." అని వదనాన్ని అవనతం చేసి ప్రణమిల్లి పలికాడు.

"నేనే నాయనా! ఏం పని" నడుం మీద చేతులు



వేసి ధీమాగా అడిగిందావిడ.

"ముందు నన్ను ఆశీర్వదించండమ్మా!" అని బోర్లాపడి ఆవిడ కాళ్లని పట్టుకొని కళ్లకి అద్దుకున్నాడు.

ఎవరో ముక్కూ మొహం తెలీనివాడు తన మనమడిని అపభ్రంశం చేసినందుకు తెగ మంటనిపించింది శివకామేశ్వరమ్మకు.

"నేనమ్మా! తంగవేలు కొడుకుని... నల్లతంబిని" వివరంగా చెప్పాడు

"ఆఁ! ఓరి నువ్వట్రా తంగవేలు కొడుకువి. అంటే హరిద్వార్‌లో పళ్లవ్యాపారం చేసిన తంగవేలు! రా రా... నాయనా.. ఒరే రామావతారం.. రామావతారం.." అని గావుకేక వేసినట్లు సంబరంతో పిలిచింది.

రామావతారం, సునంద పిల్లలు అంతా వచ్చారు

"ఒరే! వీడు నల్లతంబిని.. మన శిష్యుడు తంగవేలు... హరిద్వార్‌లో ఉంటున్నారని చెప్పానే! వాడి కొడుకు" అని రామావతారానికి చెప్పిందామె

అప్పుడు రామావతారంకి గుర్తుకొచ్చింది తన చిన్నతనంలో తండ్రి వెంట శివరావుతో కలసి హరిద్వార్ వెళ్లి పురాణ కాలక్షేపం పేరుతో శిష్యుల్ని వెంటబెట్టుకొని సంచారాలు చేయటం వారిచ్చే సంభావాలతో జీవితం నెట్టుకు రావటం. అంతా లీలగా

"అమ్మా! బాబుగారు కాలం చేశాక మీరు హరిద్వార్ వైపు రానయినా లేదు. మేమింతవాళ్లం అయినామంటే మీ చలవేనమ్మా! అందుకే నాన్న మిమ్మల్ని నాతో తీసుకురమ్మని పంపించాడు తప్పకుండా రావాలమ్మా! నాలుగు రోజులపాటు మా ఇల్లు పావనం చేద్దురుగాని.." అని ఎంతో ఆత్మీయత ఉట్టిపడేలా ఆహ్వానించాడు.

ఆ మాట విన్నంతనే అందరికీ కాకినాడ కాజా తిన్నంత పసందుగా అనిపించింది.

క్రికెట్ చూద్దామన్న ఆశను అణచేసుకోవటమే కాక నాయనమ్మ పెట్టిన నాల్గూ తినేశారు.

ఇది జరిగాక క్రికెట్ వస్తే చాలు కట్టేస్తూ వుండేవాడు రామావతారం. పిల్లలు బేలముఖాలు చూడలేక, తల్లిదగ్గర భీతితో ఏమనలేక మల్లగుల్లాలు పడేవాడు

ఆదివారమైతే మరీను! రామాయణం కోసం కొంపంతా కుమ్మిపారేసేవారు చుట్టుప్రక్కల జనాలు.

వండుతూ వండుతూ సరిగ్గా ప్రకటనలన్నీ అయ్యేసమయానికి టి వి రూంలోకి అడుగుపెట్టాలనుకునేది శివకామేశ్వరమ్మ. కానీ వీల్లేకపోయేది పోనీ ఎవరినీ అంటకుండా ఓ మూలన నిలుచుని దర్శించాలనుకునేది ఒక్కసారి అట్లాగే నిలుచుంటే ఎవడో పిల్లాడు ఆవిడని తగిలేశాడు. దాంతో గయ్యిమని లేచిపోయి తిట్ల వర్షం కురిపించటమే కాక ఏ గుంటడు కనిపిస్తే ఆ గుంటడి పిర్ర మీద, వీపు మీద నాలుగు వేసింది.

శివకామేశ్వరమ్మ ఉగ్ర రూపం చూడ్డంతోటే మిగతా గుంటలంతాహడలిపోయి పరిగెత్తారు

ఇదీ ఒకందుకు మంచిదే అనుకున్నాడు రామావతారం మరేనాడూ టి వి. దగ్గరకు చేరలేదెవ్వరూ.

రామాయణం టైముకి మాత్రం మనవల్ని కోరి పిలుచుకువచ్చి కూర్చోమనేది. కాని రామాయణం తరువాత గవాస్కర్ ప్రజెంట్స్ – క్రికెట్ ప్రోగ్రాంపై వుండే శ్రద్ధ, రామాయణం మీద లగ్నమయ్యేది కాదు. కాని సరిగ్గా 'మంగళ్' అన్న చివర పాట రా భయం – "ఇంక కట్టేద్దూ! వెధవ సంత.. క్రికెట్ కాబో లింక" అని రకీమని చెప్పేది

"నాయనమ్మా! ప్లీజ్ ప్లీజ్ ఈ అరగంట" అని మనవలు ధైర్యం తెచ్చుకుని బ్రతిమాలితే "ఏదీ పుస్తకాలు తీస్తారా! వాత తియ్యాలా?" అని త్రుళ్ళి కసిరేది శివకామేశ్వరమ్మ.

వెంటనే– "బాబూ! మీ బాబుగారు వెంకట శివరావుగారుండే రోజులేవేరు... అప్పటి శక్తులు వేరు. ఈ ముసలికాలాన ఎక్కడికని తిరగ్గలను. " అని ఆ నాటి రోజులకీ- ఈ నాటి రోజులకీ భేదం చెప్పటంలో ఒక పావుగంట కాలం తినేసింది.

అది వినగానే అంతా చప్పబడిపోయారు.

"అలాగంటే కాదమ్మా! నాన్న మరీ మరీ చెప్పారు తీసుకురమ్మని మీరు నాతో ఎలాగయినా, హరిద్వార్ ఎట్లాగయినా రావాలి. మీ పురాణ కాలక్షేపం విందామని నాన్నకి చాలా కోరిగ్గా ఉంది" పట్టుబట్టాడు నల్లతంబి.

కాదనలేక పోయింది శివకామేశ్వరమ్మ

భోజనాలయినాక కాస్త ఎండ పొడ తగ్గంగానే పెట్టెలు సర్దుకొని నల్లతంబితో హరిద్వార్ బయలుదేరి వెళ్లిపోయింది

"యాహూ!" అరిచారు పిల్లలు

గిరగిర పిల్లల్ని త్రిప్పేశాడు రామావతారం

కూనిరాగాల్ని స్వేచ్ఛగా మొదలెట్టింది సునంద

"ఒరే పిల్లలూ! నాయనమ్మ వెళ్లిపోయింది నాలుగు రోజుల్లో రిలయన్స్ కప్ పోటీలు మొదలు నల్లతంబి దయవల్ల క్రికెట్ చూడ్డానికి స్వాతంత్ర్యం వచ్చింది" ఏమిటి మాట్లాడుతున్నాడో తనకే తెలియని గమ్మత్తయిన హుషారు రామావతారాన్ని చుట్టేసింది.

"గవాస్కర్ సిక్సర్స్ కొట్టాలి" పిల్లలు గాల్లోకి దండాలు విసురుతున్నారు.

సునంద విలాసంగా నవ్వుతోంది. భర్త పిల్లల చేష్టలకు రిలయన్స్ వరల్డ్ కప్ క్రికెట్ ప్రత్యక్ష ప్రసారం అయ్యే రోజురానే వచ్చింది.

అందరూ ఉద్విగ్నంగా బుల్లితెర ఎదుట ఎంతో ఆపేక్షగా చూస్తున్నారు.

రిలయన్స్ ఎంబ్లమ్ రంగు రంగుల విశ్లేషణాలను కుమ్మరిస్తూ.. కొన్ని లక్షల కళ్లకెదురుగా దర్శనానికి వచ్చి సెకనులో మాయమైంది.

చాలా టెన్షన్‌గా ఉంది.

పాకిస్తాన్ వెర్సస్ వెస్టిండీస్

ఆట మొదట్లో నెమ్మదిగా ఉన్నా.. క్రమేపి వేడిని పుంజుకుంది క్లీన్ బౌల్డ్‌లు . బౌండ్రీ, సిక్సర్‌లు మనసుల్లో అంతర్చేతన నుద్దీపిస్తున్నాయి

కొద్ది దినాలయినాయి

భారత్ జట్టు దిగిన రోజు. రామావతారం సెలవుపెట్టి మరీ టి వి. కి అతుక్కుపోయాడు.

దిలీప్ అడుగు జాడల్లో అమితాబ్!



తన యిమేజ్‌ను నిలబెట్టుకొనేందుకు అమితాబ్‌బచ్చన్-దిలీప్‌కుమార్ అడుగు జాడల్లో నడుస్తున్నాడట. నితిన్‌బోస్‌ను అడ్డం పెట్టుకొని దిలీప్‌కుమార్ 'గంగా-జమున'ను నిర్మించినట్లు బచ్చన్ 'కౌన్‌కరే ఫరియాద్'కు కె. సి. బొకాడియాను బినామీ డైరెక్టర్‌గా పెట్టుకున్నాడని కొందరంటున్నారు.

చిత్రరంగంలో ఒకనాడు ఎంతో ఎత్తుకెదిగి దెబ్బ తిన్న బచ్చన్ ఈనాడు తారాపథంలో తన స్థానాన్ని పదిలపరచుకునేటందుకు ఎన్ని పాట్లు పడుతున్నాడోనని శత్రువులంటున్నారు. అప్పట్లో దిలీప్ కుమార్, రాజేష్‌ఖన్నాలను అమితాబ్ దాటిపోయాడనుకున్నారుగాని, యిప్పుడు అటువంటి వాళ్ళు ఎక్కువగా లేరు అని ఒక వాదం.

యువతి కవితా!



యువకుని పాత్ర

చదువుకున్న కళాశాల,
నిరుద్యోగిగా నిలిపింది
నమ్ముకున్న ప్రకృతి
నట్టేటున ముంచింది
ప్రేమించిన ప్రేయసి
పిచ్చివాడుగా మార్చింది
ఆడి, పాడుకున్న స్నేహం
అగుపడకుండా పోయింది
కరడుగట్టిన ఈ సమాజం
కసాయివాడిగా మార్చింది
ఇదీ మన సమాజంలో
యువకుని పాత్ర. ... .!

—పి. మురళి

గురుదేవో భవ!

ఐదు వేళ్ళూ నోటికందని రోజుల్లో
అచ్చులు, హల్లులతో
నరాలు తెగేట్టు
తరగతి గదుల్ని
కంపింప చేసారానాటి
బతకలేని బడిపంతుళ్ళు... !
కాని
రూపాయలకు రూపాయలు
అందుకుంటున్నా
నోరు పెగల్చక
అజీర్తితో కుర్చీల్లో కునికిపాట్లు
పడుతున్నారీనాటి చాలామంది
మాష్టార్లు!

—మోదు రాజేశ్వరరావు

ఆభరణం

స్తబ్దతను
భంగం చేసె శబ్దం
కార్మికుని వ్యక్తిత్వం
నేలకు
నాగలి పెట్టే గిలిగింత
కర్షకుని కృషికి సంకేతం
చీకటిని
చేదించె వెలుగు కిరణం
ఆశావాది ఆభరణం!

—జో గారావ్ గుండాన

కన్నీటిని ఈదకు

కన్నీటిని ఈదకు నేస్తం
కన్నీటిని చేదు నేస్తం!
ఊట ఊట కలిస్తే
జలపాతమౌతుంది
చేప చేప కలిస్తే
చెరువు ఎండిపోతుంది!

అడుగోపుల వెంకటరత్నమ్

భ్రమ

నీ మనోరూపం 'కారు నలుపని
తెలియక మునుపు
నీవో మెరిసిన రంగుల హరివిల్లువని
నీ ప్రతి చర్య ఓ 'ముల్లని'
తెలియక మునుపు
నీవో విరిసిన పొదరిల్లువని
'భ్రమ' పడ్డాను సుమా!?

—దగాని సుధ

సీరియస్‌గా సాగుతోంది. ఆట. హిందీ, ఇంగ్లీషులలో కామెంట్రీ మృదుతరంగా వినిపిస్తోంది.

మధ్యలో తలుపు చప్పుడు వినిపించింది.

వెళ్ళి తీసింది సునంద.... కెవ్వుమంది.

ఆ అరుపుకి ఒళ్ళు జలదరించిన రామావతారం మూర్ఛ తప్పి పడిపోవలసిందే కాని, టి. వి. కట్టేశాక రూంకెళ్ళి పడిపోయాడు. చిన్న మరిడమ్మ పండుగకి ఎలుగుబంటి వేషం చూట్టంతో బెంబేలెత్తినట్టు గదుల్లోకి దూరారు పిల్లలు.

ఒక్క క్షణం—

"ఇస్ ఓవర్ మే యహ్ అఖరీ గేంద్ హై...." కామెంట్రీ వినిపించ సాగింది.

నమ్మలేక పోయాడు రామావతారం!!

మాయనుకుంది సునంద!!

గిల్లి చూసుకున్నారు పిల్లలు.

నెమ్మది, నెమ్మదిగా తలలు బయటకు పెట్టి చూశారు. పిదప ఒక్కొక్కరే ఒక్కొక్క అడుగు వేసుకుంటూ టి. వి. పరిసరాల్లోకి రాసాగారు.

క్రికెట్! క్రికెట్ !!

ఆమె! ఎవరో కాదు,
క్రికెట్‌ను తీవ్రంగా ద్వేషించే—
క్రికెట్ ఊసెత్తితే పిల్లలకు వాతలేసే—
క్రికెట్ వస్తే చాలు తకాలున టి. వి. కట్టేసే—
శివకామేశ్వరమ్మ—!?!

సాక్షాత్తూ అమే టి. వి. కి ఎదురుగా కుదురుగ్గా కూర్చొని క్రికెట్ తిలకిస్తోంది.

ప్రపంచంలో క్రొత్త వింతేదైనా వుటంకించమంటే ఇదని చెప్పటానికి సంసిద్ధుడై ఉన్నాడు రామావతారం.

ప్రసారం పూర్తయ్యేదాకా కిక్కురుమనలేదెవరూ!

టి. వి. కట్టేసి ఇటు తిరిగి అందరి వంక సుప్రసన్నంగా చూసిందావిడ.


"ఒరే! మీ అందరికీ నేను క్రికెట్ చూడడం వింతగా, విడ్డూరంగా అనిపిస్తోంది కదూ! హరిద్వార్‌లో తంగవేలు మనుమడు క్రికెట్ చూస్తుంటే గభాలున టి వి కట్టేశాను ఇక్కడిలాగే కోపంతో

కాని వాడు గయ్యిమని లేచి క్రికెట్ అంటే మీకు తెలీదు. అదెలా ఉంటుందో ఒక్కసారి చూస్తే మరి వదలరని చెప్పి నన్ను బలవంతంగా కూర్చొ బెట్టాడు. మొత్తం క్రికెట్ గురించి వివరిస్తూ చెప్పాడు... ఎందుకోగాని ఒకే ఒక్క గంటలో నా మనసు మారిపోయిందిరా! ఇంతకాలంకి "క్రికెట్" అంటే అందరూ ఎందుకు పడిఛస్తారో అర్థమైందిరా! ఒకే ఒక్క రోజుతో క్రికెట్ పిచ్చి మీలానే నాకూ పట్టుకుందిరా! అందుకేరా!.... మీ అందరితో సరదాగా మనింటిలో చూద్దామని వచ్చేసారా!" అని ఉల్లాసపు టూయలలో ఊగిపోతూ చెప్పింది శివకామేశ్వరమ్మ.


పిల్లలు ఆ సంతోషంలో శివకామేశ్వరమ్మ గారి దగ్గర భయభక్తుల మాట మరిచి అరిచారు.

"ఒరే రామావతారం.... నా కన్నీ అర్థమైనాయి కాని "రన్‌రేటంటే ఏమిట్రా!" అని తల్లే తనని ప్రశ్నిస్తుంటే ఈ లోకాన్ని విస్మరించాడు రామావతారం. ●

నా ప్రపంచమే తలక్రిందులై పోయేది...



నేను న్యూ ఇండియాతో పంపుసెట్టు భీమా చేయించి వుండకపోతే



నా పంపుసెట్టు దొంగలెత్తుకొని పోయారు, కాని పని మాత్రం ఆగి పోలేదు ఎందుకంటే, న్యూ ఇండియా సహాయంతో కొత్త పంపుసెట్టు కొని పెట్టేసుకొన్నా

రైతుకు అతడి పంపుసెట్టు ఎంత విలువైనదో, అతడికీ, అతడి కుటుంబం వారికి బాగా తెలుసు. కాని ఆ పంపుసెట్టు కాలిపోతే, విరిగిపోతే. పాడైపోతే లేదా దొంగలెత్తుకు పోతే? అలాంటప్పుడు న్యూ ఇండియా ఎష్యూరెన్స్ ఒక మంచి నేస్తంలా మీకు ఆధారంగా నిలుస్తుంది.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారి పంపుసెట్టు భీమా

పంపు మోటారు యొక్క హార్స్ పవర్‌ను బట్టి, ఒక ఏడాదిలో 50 రూపాయల నుంచి 190 రూపాయల దాకా చెల్లిస్తే చాలు. దేశమంతటా న్యూ ఇండియా ఎష్యూరెన్స్ వారివి దాదాపు 1000 కార్యాలయాలు వున్నాయి. ఎక్కువ వివరాలకోసం నేడే మీ ఏజెంట్‌ను కలవండి, లేదా మీకు దగ్గరలోని కార్యాలయానికి విచ్చేయండి.

JAWAHARLAL NEHRU CENTENARY 1889 1989

న్యూ ఇండియా ఎష్యూరెన్స్

THE NEW INDIA ASSURANCE CO. LTD.

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ

పంపుసెట్టు భీమా–నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం!

R K SWAMY/NIA/3573 TEL R

సీరియల్



ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

"సాయంత్రం శ్రీనివాసొచ్చాడు. నువ్వింకా రాలేదప్పటికి" తడి చెయ్యి పైట కొంగుకి తుడుచుకుంటూ లోపలికొచ్చి అంది తల్లి.

"ఊఁ" అంది శైలజ, ముభావంగా

"ఎందుకూ?"

"ఎందు కేమిటి? ఊరికే. వాళ్ళెవరో ఇంటర్వ్యూకి పిలిచేరట, వచ్చే సోమవారం వైజాగు వెళ్ళాలట. నీ కోసం వస్తే నువ్వెప్పుడూ దొరకవు వాడికి. ఎప్పుడూ ఇల్లు పట్టకుండా తిరుగుతుంటావాయె" అంది తల్లి, కొంచెం కోపంగా. అంతకంటె గట్టిగా ఎప్పుడూ ఏమీ అనదు. దానిక్కారణం తండ్రి కూతుర్నెప్పుడూ వెనకేసు కొస్తూ ఉంటాడు. తండ్రీ కూతుళ్ళిద్దరూ తనని వెక్కిరిస్తుంటారని ఆవిడ ఎప్పుడూ కొంచెం తగ్గే ఉంటుంది.

కూతురు ఏమీ జవాబు చెప్పక పోయేసరికి దగ్గరి కొచ్చి, "అయ్యో ఇదేమిటే, తడి చీర మార్చుకోనే లేదా? నీకు చెప్పలేనే తల్లీ! వొంటికేదో వచ్చేదాకా మా మాట వినవు నువ్వు" అంది నిష్ఠూరంగా.

శైలజ నిశ్శబ్దంగా లేచి చీర మార్చి లంగావోణీ వేసుకుంది కామాక్షమ్మ ఆ గదిలోనే మంచం మీద నడుం వాల్చింది. "మీ నాన్న చదువింకా పూర్తి కాలేదు కాబోలు" అంటూ. కొంచెం సేపుండి, "రేప్పొద్దున్న వస్తాట్ట, నిన్నుండ మన్నాడు. నీతో ఏదో మాట్లాడతాట్ట. ఇంటర్వ్యూకి కావలసిన వేవో నిన్ను కొన్ని అడుగుతా నన్నాడు" అంది

"ఊఁ, రానీ" అంది శైలజ

శ్రీనివాస్ అంటే ఆమెకి తలనొప్పి. అతడి ఉనికినే భరించలేదు. కాని తప్పదు కనక సహిస్తుంది. శ్రీనివాస్‌కీ వాళ్ళకీ ఏదో దగ్గర చుట్టరికమే ఉంది, కామాక్షమ్మ వైపు నుంచీ. శైలజకి బావ వరస అవుతాడు శ్రీనివాస్. తండ్రిలేనివాడు, తల్లికి ఒక్కడే సంతానం. బీయెస్సీ అయిందనిపించి రెండేళ్ళ ఏవో ఉద్యోగాలకి అప్లికేషన్లు పెడుతూనే ఉన్నాడు. ఇంటర్వ్యూకి పిలుపులు రాకపోయినా పెద్దగా పట్టించుకోడు. అతనిది కొంత విచిత్ర మనస్తత్వం. ఎప్పుడూ గలగల మాట్లాడు తూంటాడు. తన ధోరణే తనది కాని, అవతలి వాళ్ళు ఏ మూడ్‌లో ఉన్నారో, తను చెప్పే మాటలు వింటున్నారో లేదో కూడా గమనించడు. బోరు కొట్టించడంలో ప్రవీణుడు. శైలజ అతడిని 'షంటింగ్ మాష్టర్' అని వ్యవహరిస్తూ ఉంటుంది, అతను లేనప్పుడు, తల్లి వినకుండా.శ్రీనివాస్ మీద వేసే జోకులు తండ్రి మాత్రం నవ్వుతూ వింటాడు.

శ్రీనివాస్‌కి శైలజ అంటే బోలెడు అభిమానమూ కించిత్ భయమూ కూడా ఉన్నాయి.

శైలజ తప్పకుండా తనని పెళ్ళి చేసుకుంటుందనే అతడి నమ్మకం. ఆమె ఆలోచన మరోలా ఉండవచ్చని అతడు ఊహించనైనా లేడు ఎప్పటికైనా అతడి వల్ల ప్రమాదం తప్పదని శైలజ గుర్తించక పోలేదు. కాని తన అయిష్టతని స్పష్టంగా వ్యక్తం చేసే అవకాశం ఇంతవరకు రాలేదు. ఎవరూ పెళ్ళి ప్రసక్తి ఎత్తకుండానే "నేను చేసుకోను" అనడం బాగుండదు కదా! ఈ లోగా అతడితో ఒంటరిగా ఉన్నప్పుడల్లా మాటల్లోనూ చేతల్లోనూ తన విముఖతని సూచిస్తూనే ఉంది.

(2)

ఉదయం ఎనిమిది గంటలు కాకుండానే వచ్చాడు శ్రీనివాస్. అప్పటి కింకా శైలజ బాత్‌రూం లోనే ఉంది. శ్రీనివాస్ వచ్చాడని తల్లి చెప్పాక కావాలని మరింత తీరిగ్గా స్నానం చేసి తాపీగా బట్టలు కట్టుకుంది. వీలైనంత ఎక్కువసేపు ఒంటరిగా గడిపితే అవతల నిరీక్షిస్తున్న శ్రీనివాస్ మీద కసి తీర్చుకుంటున్నట్టు ఏదో ఆనందం. అతడి బోర్ వీలైనంత తక్కువ సేపు భరించి, కాలేజీకి టైమ్ అయిపోతూందన్న సాకుతో తప్పించుకోవచ్చు.

"హలో శైలజా, చిన్న సాయం చెయ్యాలి నువ్వు" అన్నాడు శ్రీనివాస్ ఆమెని చూడగానే మొహం అంతటితో నవ్వుతూ.

"ఏమిటీ, ఏదో ఇంటర్వ్యూకి వెళుతున్నా వటగా? అమ్మ చెప్పింది నిన్న." ఠీవిగా కుర్చీలో కూర్చుంటూ అంది శైలజ. ఎందుకో అతడి కంటె సుపీరియర్‌గా కనిపించే ప్రయత్నం చెయ్యాలని పిస్తుంది ఆమెకి.

"అవును. అప్పుడు డిసెంబర్‌లో పెట్టిన అప్లికేషన్‌కి ఇప్పు డొచ్చింది ఇంటర్వ్యూ. టిన్త్ సోమవారం ఉదయం పది గంటలకి. వైజాగ్ వెళ్ళాలి. ప్రిపరేషన్‌లో నువ్వు కొంత సాయం చేస్తే, ఈసారైనా ఒడ్డెక్కుతాను" అన్నాడు శ్రీనివాస్, బుద్ధిమంతుడిలా ఒదిగి కూర్చుంటూ.

"ప్రత్యేకంగా ప్రిపేర్ అవడానికి ఏముంది? ఇన్ని ఇంటర్వ్యూలకి వెళ్ళేవు, చూస్తున్నావుగా వాళ్ళ పద్ధతి? ఆ క్షణానికి వాళ్ళకి ఏ ప్రశ్న వెయ్యాలని పిస్తుందో? మనం వాళ్ళ తలలో దూరి కనుక్కోలేం కద! అడిగే వాడికి చెప్పేవాడు లోకువ అని అర్థం పర్థం లేని ప్రశ్నలు వేస్తారు ఇంతకీ అదంతా తెలివి తేటల్ని బట్టి కాదు, నువ్వు టేబుల్‌కి ఎటు వైపున కూర్చున్నావు అన్న దానిమీద ఆధారపడి ఉంటుంది. రెండు వైపుల వాళ్ళకీ తెలియదు, ప్రశ్నకి జవాబు. కాని నువ్వు ఆక్వర్డ్‌గా, నెర్వస్‌గా మొహం పెడతావు, వాడు ఎగతాళిగా నవ్వుతాడు. అంతే తేడా" అని నవ్వేసింది శైలజ.

శ్రీనివాస్‌కి ఇప్పుడే ఇంటర్వ్యూ రూమ్‌లో కూర్చున్నట్టు ఉంది. అదో మాదిరిగా మొహం

జరిగిన కథ –1: విశాఖపట్నంలో కృష్ణ, ప్రసాద్‌లు ఒకగదిలో కలిసి వుంటారు. ఒకనాడు యూనివర్సిటీ పనిమీద వెళ్ళిన కృష్ణకు – అక్కడి క్లర్క్ వద్దవున్న పరీక్ష దరఖాస్తులలో ఒక అందమైన అమ్మాయి అడ్రసు కంటపడుతుంది. ప్రసాద్ సహాయంతో కృష్ణ ఆ అమ్మాయికి ప్రేమలేఖ వ్రాస్తాడు.

పెట్టేడు. అది చూస్తే శైలజకి లోలోపలే నవ్వూ, కొంచెం జాలీ కలిగేయి. "నువ్వు చెప్పిందంతా నిజమేలే. కాని అలా అని ఊరుకోలేం కద! ఏదో మన ప్రయత్నం మనం చెయ్యాలి. ఏమిటో ఇన్ని ఇంటర్వ్యూలకి వెళ్ళినా ఇంకా ధైర్యంగా ఫేస్ చెయ్యడం చేతకావడం లేదు నాకు." విచారంగా, విసుగ్గా మొహంపెట్టేడు.

"అలా డిస్కరేజ్ అవకు. ఈ సారి ధైర్యంగా ప్రయత్నించు. తప్పక సెలక్ట్ అవుతావు. సరైన జవాబులు చెప్పడం కన్న ధైర్యంగా చెప్పడం ముఖ్యం" అంది, బోధిస్తున్నట్టు.

శ్రీనివాస్ వినయంగా విన్నాడు. తరవాత ఏవేవో సందేహాలు అడిగాడు. ఆ దేశం ప్రధాన మంత్రి వాడే కదా, ఈ దేశం కరెన్సీ ఇదే కదా, చంద్రుడి చుట్టుకొలత ఇంతే కదా లాంటి ప్రశ్నలూ సమాధానాలూ తనే చెప్పి, శైలజ అవునన్న తర్వాత సంతృప్తి పడ్డాడు. చంద్రుడి చుట్టుకొలత, సాంద్రత, వేగం- ఈ వివరాలు అన్నీ అందరికీ తెలియక పోతే ఏం? పున్నమి నాటి రాత్రి చిగురాకుల్లో ప్రతిఫలించే పాలవెన్నెల ఇచ్చే ఆనందం ఈ అంకెలన్నీ ఇస్తాయా? ఆ అనుభవం ముందు ఈ స్టాటిస్టిక్స్ అన్నీ దిగదుడుపు కాదూ? వెన్నెలని అనుభవించడానికి ఇవన్నీ తెలియాలా? జీవితంలో అందాన్నీ ఆనందాన్నీ అనుభవించడం తెలియకే ఎంతో మంది రసహీనంగా యంత్రాల్లా బతుకుతారు.

కొంతసేపు ఉత్సాహంగానే చర్చలో పాల్గొంది కాని క్రమంగా తలనొప్పి వచ్చింది శైలజకి. శ్రీనివాస్‌తో పైకి మామూలుగా మాట్లాడుతూనే ఈ పరీక్షలు, ఇంటర్వ్యూల అర్థ రాహిత్యానికి లోపల్లోపల విసుక్కుంటూంది. పైగా కాలేజీకి టైము కూడా అవుతూంది. ఈ వేళ డిబేట్‌కి కొంచెం ప్రశాంతంగా ఆలోచించి సిద్ధం అవుదామనుకుంది.

ఉదయం అలా సన్నగా ప్రారంభమైన తలనొప్పి సాయంకాలమైనా తగ్గలేదు. మధ్యాహ్నం లంచ్‌టైమ్‌లో మరీ తలపోటు ఎక్కువైంది. అప్పటికీ లాస్టవర్ ఎగ్గొట్టి వెయిటింగ్ రూమ్‌లో కూచుంది. తలనొప్పి మాత్ర తెప్పించుకుని వేసుకుంది. డిబేట్ సమయానికి కొంతనయమనిపించింది.

బాగానే మాట్లాడిందని అందరూ అన్నారు గాని తనకే సంతృప్తి లేదు. తన వాదన ఎప్పటిలాగే వివరీతంగానే అనిపించింది అందరికీ. అందరు ఆడపిల్లల్లా కాక తను విచిత్రంగా ఆలోచిస్తుంది తాను ఆడదై ఉండి మగవాళ్ళని సమర్థిస్తుంది. మగవాళ్ళంతా ఉత్తములూ ఆదర్శ పురుషులూ అని కాదు. కాని మిడిమిడి జ్ఞానంతో, అతిశయంతో ఆడవాళ్ళంతా పురుషులని దుయ్యబడుతూ ఉంటే వాళ్ళకి వ్యతిరేకంగా వాదించాలని పిస్తుంది. దీని క్కారణం తాను రోజూ తన చుట్టూ చూసే అమ్మాయిల్లోని గుణాల్ని చూసి అసహ్యించుకోవడమే. ఎందరో మధ్య తరగతి కుటుంబాల్లోంచి వచ్చిన అమ్మాయిలు భ్రమల్లో కాలం గడుపుతూ ఉంటారు. డాబుసరిగా ఉండడానికి ప్రయత్నించడం, అతిశయం, అసూయ, చాడీలు చెప్పుకోవడం, కొంత వెకిలితనం- ఇన్నింటికీ అజ్ఞానమే కారణమని పిస్తుంది శైలజకి. వీళ్ళు ఏ విషయమూ బుర్ర పెట్టి ఆలోచించరు జీవితాంతమూ వీళ్ళిలాగే అసంపూర్తి, అసంతృప్తి బతుకులు బ్రతుకుతారా అని ఆశ్చర్యపోతూ ఉంటుంది శైలజ. అంతేమరి! జీవితంలో, ప్రపంచంలో, ఎన్నో ఉన్నతమైన, ఆదర్శాలు, విలువలు, విషయాలు ఉంటాయని, వాటి గురించి మనమూ కొంత తెలుసుకోవాలనీ ప్రయత్నించాలనీ వాళ్ళ కెప్పుడూ తట్టదు.

అందుకే అలా వాదిస్తుంది శైలజ. మగవాళ్ళు అందరూ సహజంగా చెడ్డవాళ్ళు కారనీ, స్త్రీలు




ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

తమ అజ్ఞానం వల్లనే మోసపోతూంటారనీ, స్త్రీలకి ఎన్నో సమస్యలున్నా వాటిలో ఎన్నిటికో సానుభూతి చూపించ నక్కర్లేదనీ, ఎందుకంటే అవన్నీ స్వయంకృతాలే అనీ ఆమె వాదిస్తుంది.

అంతే కాదు. శైలజ క్లాసులో అన్నింటిలోనూ ఫస్టు అందమైనది అందరూ ఆమె స్నేహాన్ని కోరేవాళ్లే ఆమె తెలివి తేటలూ అందమూ ఆమెకి వినయాన్నే ఇచ్చాయి గాని గర్వాన్నీ అహంకారాన్నీ ఇవ్వలేదు అందరి దృష్టిలో ఆమె ఆదర్శ విద్యార్థిని. మరి, కొన్ని విషయాలలో మాత్రం ఎందుకు ఇలా విపరీత వాదన చేస్తుందో ఎవరికీ అంతు పట్టదు. ఆమెతో సన్నిహితంగా తిరిగే స్నేహితురాళ్ళకి కూడా శైలజ పూర్తిగా అంతుపట్టని మిస్టరీ ఇతరుల మాట ఎందుకు? ఒక్కొక్కప్పుడు శైలజ తన భావాలకి తనే ఆశ్చర్యపడుతుంది ఈ భావాలు, ఈ ఆశ్చర్యమూ ఆమెని కొన్ని సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి.

ఇల్లు చేరడం ఈ రోజు కూడా ఆలస్యమే అయింది అయితే ఈ రోజు వానలేదు జరిగిన వాదోపవాదాలన్నీ మననం చేసుకుంటూ ఉత్సాహంగా నడిచిన శైలజ ఇల్లు చేరగానే మళ్లీ నిరుత్సాహానికి లోనైంది. కాఫీ తాగి బట్టలైనా మార్చుకోకుండా నిస్సత్తువగా మంచం మీద వాలిపోయింది తలనొప్పి తగ్గినట్టే బయట వాతావరణం బాగానే ఉంది కాసేపు డాబా మీదకి వెళ్లి చల్లగాలిలో కూర్చుంటే బాగుండును కాని ఓపిక లేదు

ఇల్లంటే ఎందుకింత విసుగు? కాలేజీలో గడిపే కొద్ది గంటలూ ఎంతో ఉత్సాహంగా గడిచి పోతాయి అసలు అదో ప్రపంచం అక్కడంతా ఎంతో సరదాగా ఉంటారు. టీచర్లకీ, ప్రిన్సిపాల్‌కీ కూడా తనంటే అభిమానమే

గిల్టీగా ఫీలయింది శైలజ. ఇక్కడ మాత్రం? తల్లీ తండ్రికీ తనంటే అభిమానం లేదా? తనని ఎంత అపురూపంగా చూసుకుంటున్నారు! తనకి ఏ విషయంలోనూ లోటు చెయ్యడం లేదే! తనకి కాస్త తలనొప్పి వస్తే తల్లిదండ్రు లిద్దరూ ఎంతో తల్లడిల్లి పోతారు. తన మాట ఎప్పుడూ కాదనరు. తండ్రి మరీను. తనే తెలివైనదనీ, సక్రమంగా ఆలోచించి ఏపనైనా చేస్తుందనీ ఆయన నమ్మకం.

కాని.... కాని... ఎందుకో తనకి విషయంలో అసంతృప్తి. పెద్దవాళ్ళు అనీ, తల్లిదండ్రులనీ, తనంటే ప్రేమా అభిమానమూ గలవారనీ తలుచుకుంటే ఓ రకమైన... సానుభూతి! అంతేకాని వాళ్ళంటే నిజమైన ప్రేమా ఆప్యాయతా ఉన్నాయా తనకి? ఎందుకు లేవు? ఉన్నాయి. ఉన్నాయా? ఏమో! శైలజకి భయం వేసింది. ఎలా తెలుస్తుంది? ఏది నిజం?

తన స్వంత తల్లిదండ్రులంటే తనకి గౌరవమూ ప్రేమా లేవనే ఆలోచనే ఆమెను సిగ్గుపడేటట్టు చేసింది. ఛ! ఛ! లేకపోవడ మేమిటి? కాని... అది ఆత్మవంచన కాదు కదా! నిజంగా, నిజంగా అమ్మా నాన్నా అంటే తనకి అభిమానం ఉందా? ఉంటే ఇలా ఒంటరిగా, ముభావంగా ఎందుకు కూచుంది? వెళ్లి వంటింట్లో తల్లికి పని సాయం చెయ్యకూడదూ? వరండాలో తండ్రిని పలకరించ కూడదూ? ఈ వేళ జరిగిన డిబేట్ గురించి ఆయనకి చెప్పకూడదూ?

తండ్రికి అలాంటివంటే చాలా ఆసక్తి. కొన్నాళ్ల క్రింపటి వరకు అలాగే చెప్పేది తనంటే టీచర్లకి ఎంత అభిమానమో, ఏ క్లాసులో ఏ టీచర్ ఎలా కామెంట్ చేసిందో, ఎవరి గురించి ఎవరు ఎలా అనుకుంటున్నారో, తన స్నేహితురాళ్ల సంగతులు– అన్నీ వివరంగా చెప్పేది. కాని ఈ మధ్య ... ఇదిగో ఇలాగే. రావడం, నిశ్శబ్దంగా కూచోవడం, ఏదో పుస్తకం చదువుకోవడం, మాట్లాడకుండానే భోజనం ముగించడం, నిద్దరొస్తే పడుక్కోవడం– తల్లిదండ్రులు కూడా ఈ మార్పుని గమనించారు. కాని ఏమని అడగాలో వాళ్లకి బోధపడ లేదు. ఆ విషయం వాళ్ళు అంత సీరియస్‌గా తీసుకున్నట్టూ లేదు

శైలజకి ఒంటరితనం దుర్భరమనిపించింది. ఎవరైనా స్నేహితురా లింటికి వెళ్తే? ఉహుం! ఓపిక లేదు. పుస్తకాలు– వెధవ పుస్తకాలు. ఎంతసేపని చదవడం! నిజానికి శైలజ ఎక్కువగానే చదువుతుంది క్లాసు పుస్తకాలే కాక పై పుస్తకాలూ చదువుతుంది కాని ప్రస్తుతం చదివే మూడ్ లేదు.

మళ్లీ మొదటి ప్రశ్న– వంటింట్లోకి వెళ్ల కూడదూ? వరండాలోకి వెళ్లకూడదూ? వెళ్లదు. వాళ్లతో మాట్లాడదు మంచం మీంచి లేవలేదా? ఏమిటీ స్తబ్ధత? ఏమిటీ నీరసం? మంచానికి అతుక్కు పోయినట్టు. లేవడానిక్కూడా శక్తి లేనట్టు, కాళ్ళు తేలిపోతున్నట్టు– ఏమిటిలా ఉంది?


శైలజ కళ్ళు మూసుకుంది. కంటి రెప్పల లోపల చుట్టూరా మనుష్యులు. తెలిసిన వాళ్ళు, తెలియని వాళ్ళు, స్నేహితురాళ్ళు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్, ఇరుగు పొరుగులు, చుట్టాలు, ఇంకా ఎవరెవరో.... అందరూ ఒకటే మాట, కృతఘ్నురాలు! తన వైపే చూపిస్తున్నారు. అమ్మా నాన్నా అంటే ఇష్టంలేని కృతఘ్నురాలు! అందరూ కోపంగా చూస్తున్నారు. అసహ్యంగా చూస్తున్నారు. దూరంగా వేరేగా అమ్మా నాన్నా ఇద్దరే జాలిగా దీనంగా నిలబడ్డారు. అందరూ వాళ్లకేసి సానుభూతిగా చూస్తున్నారు. శైలజ కళ్ళు నులుముకుంది

శైలజకి ఏడవాలని ఉంది గట్టిగా ఎంతోసేపు ఏడవాలని ఉంది తను చాలా తెలివైనది. క్లాసులో ఫస్టు రేంక్. వెధవ ఫస్టు రేంక్! ఎందుకూ అది? తనలాంటి కృతఘ్నురాలికి ఎందుకూ తెలివి తేటలు? ఎందుకూ అందం?

కృతఘ్నురాలు. పాపాత్మురాలు. కసిగా అనుకుంది. తనని తనే శిక్షించుకుంది. ఏదో తృప్తి. దీనినే కాబోలు "మసోకిజం" అంటారు. ఏదో పత్రికలో చదివింది తను. తనూ ఓ మసోకిస్టు. తనకి బోలెడు కాంప్లెక్సు' లున్నాయి. అదో జబ్బు. జబ్బేనా? తనకేనా ఆ అవలక్షణం? ప్రతీవాళ్లకీ ఏవో కాంప్లెక్సు లుంటాయట. తనకి ఎక్కువ ఉన్నాయా? తనకి ప్రేమ, దయ, ఆప్యాయత, అభిమానం వంటి మంచి గుణాలు ఏవీ లేవా? లేవు? ఉన్నాయి. ఉహు, లేవు. కాదు ఉన్నాయి.

శైలజకి పిచ్చెక్కి పోతూంది. ఏమిట ఈ రోజు మరీ ఇలాంటి ఆలోచనలు! ఇలా ఆలోచిస్తూ ఉంటే కొన్నాళ్లకి తనకి పిచ్చెక్కడం ఖాయం!

అప్పుడు తనకి పెళ్లవు తుందా? పిచ్చి పిల్లకి పెళ్లి చెయ్యడానికి పాపం నాన్న ఎన్ని అవస్థలు పడాలో! ఛీ! చీ! ఏమిటీ పాడు ఆలోచనలు?



శ్రీరస్తు - శ్రీ త్రిపుర సుందరి పరశివభ్యాంనమః

వెలువడింది! ఆంధ్రపత్రిక

శ్రీ శుక్ల నామ సంవత్సర పూర్ణ శాస్త్రీయ పంచాంగమ్



'దైవజ్ఞ చిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తి శాస్త్రి, 'భాషా ప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది.

ఆంధ్రపత్రికా కార్యాలయము

గాంధీనగరం - విజయవాడ-3, దోమల్‌గూడ, హైదరాబాద్-29.

ప్రతి 1-కి రూ. 6.00 రిజిష్టరు బుక్ పోస్టులో రూ. 13-00

ధర్మపథం

శ్రమజీవులు

కష్టపడి కర్మాగారాల్లో పని చేసే వారినే "శ్రమ జీవు"లని యిప్పటివారు అంటున్నారు. కాని శ్రమకోర్చి ఏ వృత్తిని ఆశ్రయించి పనిచేసి జీవించేవారందరూ వాస్తవానికి శ్రమ జీవులే! పెద్దలు గడించిపెట్టిన ఆస్తిపాస్తులు లేక ఉన్న ఊరిలోనో, బయటనో ఉద్యోగం సంపాదించి, జీవయాత్ర సాగిస్తున్న వారందరూ ఈ పద్దులోకే వస్తారు.

కొందరు పిత్రార్జితమైన సంపదను అనుభవిస్తూ ఏ శ్రమా పడకుండా నిర్విచారంగా, విలాసంగా కాలం గడిపేవారు ఉన్నారు. కాని తాను శ్రమపడి సంపాదించక ఇతరుల సొత్తుపయి ఆధారపడి ఉండడం పురుషలక్షణం కాదు. అది ఉత్తమమైన పద్ధతీకాదు. ఈ విషయాన్నే మన పెద్దలు ఎన్నడో ఇలా చెప్పారు.

"ఉత్తమం స్వార్జితం విత్తం
మధ్యమం పితురార్జితమ్
అధమం భ్రాతృవిత్తంచ
స్త్రీ విత్తమాధమాధమమ్

తాను సంపాదించిన ధనం పయి ఆధారపడి జీవించడం ఉత్తమమనీ, తండ్రి సంపాదించి పెట్టిన సంపదపయి ఆధారపడి జీవించడం మధ్యమ పక్షమనీ, తాను సంపాదించనూ లేక, తండ్రి సంపాదించినదీ లేక, సోదరుల సంపాదనపయి ఆధారపడి జీవించడం అధమపక్షమనీ, ఈ సంపాదన లేవీ లేక, మహిళకు పుట్టింటివారు ఇచ్చిన– లేక ఆమే సంపాదించిన సొత్తుతిని జీవించడం అధమాధమమనీ దీని అభిప్రాయం.

స్వార్జితమైనా న్యాయంగా సంపాదించినదయి ఉండాలి. అన్యాయార్జితం మేలైనది కాదు. ఒకటి, రెండు రూపాయిల లాటరీ టిక్కెట్టుతో వేలకొద్దీ ధనం లభించినా అది ఉత్తమం కాదు. అలాగే యితరులను మోసగించి దొంగతనం చేసి సంపాదించిన డబ్బు కూడా నీచమైనదే! అన్యాయార్జితం అనుకోకుండానే ఏదో విధంగా వ్యయమయి పోతుందేగాని నిలవదు. అది దుర్వ్యసనాలకీ, దుష్టస్నేహానికి మార్గం చూపి, చివరకు మనిషిని అణచి వేస్తుంది. అందువల్ల శ్రమపడకుండా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉండకూడదు.

శ్రమపాటు అభివృద్ధికి దారి చూపుతుంది. ప్రఖ్యాతి పొంది ఉన్నతస్థితిలో ఉన్న వారిలో చాలామంది ఆదిలో శ్రమపడి సంపాదన చేసినవారే!

శ్రమ జీవికి ఎప్పటికీ మేలే కలుగుతుంది.

–బులుసు వేంకట రమణయ్య.

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

ఇప్పుడు పిచ్చెక్కకపోతే మాత్రం తనకి పెళ్ళి సిద్ధంగా ఉందా ఏమిటి? ఎందుకీ అనవసరపు ఆలోచనలు?

అసలు, తనకి నార్మల్‌గా ఉన్నా పెళ్ళవదా? ఎందుకవదు? తనకేం తక్కువ? అందం, చదువు.... అసలు నిజంగా ఇవి పెళ్ళికి కావలసిన ముఖ్యమైన క్వాలిఫికేషన్లేనా? అందమూ చదువూ ఉన్నవాళ్ళకి మంచి మొగుళ్ళు దొరుకుతార్లా? తర్వాత వాళ్ళు సుఖంగా కాపురాలు చేసుకుంటారా?

అసలు మంచి మొగుడంటే ఎలా ఉంటాడు? పెద్ద ఉద్యోగం, హోదా, డబ్బు– అవా? చిన్న ఆఫీసు గుమాస్తా అయినా మనసునిండా ప్రేమ నింపుకున్నవాడా? ఎంత ప్రేమ ఉంటే మాత్రం– డబ్బు ఇబ్బందులు, ఇంటి నిండా జనాభా, అనారోగ్యాలు– అబ్బ! పేద ఇంటి కోడలిగా అసలు వెళ్ళ కూడదు. పెద్ద ఉద్యోగస్తులకీ ధనవంతులకీ ప్రేమ ఉండదా ఏమిటి?

ఈ కథలు రాసేవాళ్ళకి ఇదో జబ్బు మంచి గుణాలన్నీ పేదవాళ్ళ దగ్గరే ఉన్నట్టు రాస్తారు. అక్కడికి దనవంతు లందరూ దుర్మార్గులే అయినట్టు! వాళ్ళకి మాత్రం ప్రేమ విలువ తెలియదూ? తెలుస్తుంది, తెలుస్తుంది. కనీసం కొంత మందికైనా తెలుస్తుంది. కాని ఆ కొద్ది మందిలో ఒకడు తనకి భర్త అవుతాడని గ్యారంటీ ఏమిటి?

తన మొగుడు పెద్ద ఆఫీసరు. కాని తాగుతాడేమో! తాగుబోతు భర్తతో తన జీవితం....

"చీకట్లో పడుకున్నా వేమమ్మా, ఒంట్లో బాగా లేదా?" అంటూ వచ్చాడు నారాయణమూర్తి గారు గదిలో లైటు వేశాడు.

"అదేం లేదు నాన్నా, బాగానే ఉంది" అంటూ లేచి కూచుని పైట కొంగుతో ముఖం తుడుచుకుని ముఖంలో ఫీలింగులు కూడా తుడిచేసుకుంది శైలజ.

"అన్నట్టు, అమ్మాయికి ఆ ఉత్తరం ఇచ్చావా" అన్నాడు గట్టిగా, వంటింట్లో భార్య నుద్దేశించి.

"అయ్యో, దాని సంగతే మరిచి పోయానండీ! వస్తున్నా" అని వచ్చింది జవాబు.

ఉత్తరమా? ఏం ఉత్తరం? శైలజ కుతూహలంగా చూసింది.

అమ్మయ్య! ఏదో ఆసక్తికరమైన విషయం లాగుంది. అన్నయ్య వస్తున్నాడేమో! రొటీన్ జీవితం లోంచి కొంత విముక్తి! అన్నయ్య వస్తే–

అసలు అన్నయ్యదేనా ఆ ఉత్తరం? అదే అయితే నాన్నే చెప్పేవారుగా, అన్నయ్య వస్తున్నాడమ్మా అని!

"ఊఁ, ఇదిగో" అని తడి అంటకుండా రెండు వేళ్ళతో జాగ్రత్తగా పట్టుకుని ఉత్తరాన్ని తెచ్చి ఇచ్చింది కామాక్షమ్మ. ఉత్తరం అందుకుని చూసింది శైలజ. తనకే. తండ్రి కేరాఫ్ ఎడ్రసుకి రాశారు ఎవరో! తన కెవరు రాస్తారు? ఫ్రం ఎడ్రసు లేదు. తండ్రి వైపు చూసింది.

"మధ్యాహ్నం ఆఫీసు ప్యూన్ తెచ్చి ఇచ్చాడు. నేను శలవులో ఉన్నన్నాళ్ళూ ఉత్తరాలేమైనా ఉంటే ఇంటికి తెచ్చి ఇచ్చెయ్యమని చెప్పాన్లే. ఇది ఆఫీసుకి వచ్చిందట, తెచ్చి ఇచ్చాడు" వివరించాడు తండ్రి.

"మీరు చదవలేదా?" అంది శైలజ. అర్థంలేని ప్రశ్న. కవరు ఓపెన్ చేసి లేదు కదా!

"ఉహూఁ... మీ ఫ్రెండ్స్ ఎవరో రాసి ఉంటారని చదవలేదు". నారాయణమూర్తి గారు బయటికి వెళ్ళి పోయాడు.

(ఇంకా ఉంది)

పిరికిపంద

పేరేపు లక్ష్మి

తల దువ్వుకుంటూ నా ముఖకవళికల్ని అద్దంలో యధాలాపంగా గమనించాను. అక్కడక్కడ నెరుస్తున్న జుట్టు, కళ్ళక్రింద యేర్పడ్డ నల్లటి చారలు, యౌవ్వనపు బిగువు సడలి కొద్దిగా ముడుతలు పడుతున్న శరీరం, గడిచిన నా ముప్ఫైనాలుగేళ్ళ జీవితాన్ని యెత్తి చూపుతున్నట్లున్నాయి.

నలభయ్యోపడిలో పడ్డ నన్ను యెగతాళి చేస్తున్నట్లున్నాయి. మరోసారి క్రాఫ్ సరిగ్గా దువ్వుకుని టై కట్టుకున్నాను. స్నఫ్ కలర్ పేంట్, క్రీమ్‌కలర్ షర్టు వేసుకుని మరోసారి నా ప్రతి రూపాన్ని నిలువుటద్దంలో చూసుకున్నాను. ఫర్వాలేదు! అచ్చం పెళ్ళి కొడుకు లాగే వున్నాను.

'మేరే సపనోఁకీ రానీ కబ్ ఆయేగీ తూ' సినిమా పాట హమ్ చేస్తూ, మధ్యలో చంటిపిల్లాడి యేడుపు అపశ్రుతిలా వినబడి టక్కున ఆగిపోయాను. ప్రక్కయింట్లో నుండి వస్తున్న ఆ యేడుపు ఎవరిదై వుంటుందబ్బా! అప్పుడు గుర్తొచ్చింది.... నాలుగు రోజుల క్రితం అమ్మ చెప్పింది 'గౌరి వచ్చిందిరా. మూడవ కాన్పు. మగపిల్లాడు పుట్టాడు. ఆపరేషన్ చేయించుకుందిట. కొన్నాళ్ళు యిక్కడ విశ్రాంతి తీసుకుని వెళ్దామని వచ్చింది, అని.

గౌరి గుర్తుకురాగానే నా నోటంట అప్రయత్నంగా 'పిరికిపంద!' అన్న మాట బయటకువచ్చి నవ్వుకున్నాను. గౌరికి నేను పెట్టిన పేరది! నేను ఆ పేరుతో పిలవగానే రోషంతో ఎరుపెక్కిన గౌరి ముఖం, విశాలమైన ఆ కళ్ళను గుండ్రంగా త్రిప్పి, కనురెప్పలు క్షణకాలం రెపరెప లాడించి తుఱ్ఱుమని పరుగుతీసే తూనీగలాంటి ఆ పరుగు! ఆ మధుర స్మృతుల వేటలో పదేళ్ళు వెనక్కి పరుగులు తీస్తున్న మనసుకి కళ్ళెం వేయడం సాధ్యమా మరి?

* * *

నేను ఉద్యోగంలో క్రొత్తగా చేరిన రోజులవి!

ఇద్దరు అక్కయ్యలు, ఒక చెల్లాయి మధ్య 'మగ మహారాజు'లా పెరగడంవల్ల, అప్పటికే రెండు మూడు సంబంధాలు కాళ్ళదగ్గరకు రావడంవల్ల నాలో పురుషాహంకారం పాదులు తన్నుకొంది.

ఉరకలువేసే ఆ వయసు ప్రభావమే నేమో అంతవరకు నాకు, గౌరికీ మధ్యనున్న స్నేహానికి క్రొత్త అర్థాలు స్ఫురించాయి. నా ఊహలు పసిగట్టినట్లుగా గౌరి కూడా క్షణంలో వచ్చి అమ్మతో యేదో మాట్లాడి మెరుపులా మాయమయ్యేది గౌరితో యేమేమో మాట్లాడాలని, ఏదో చిలిపిపని చెయ్యాలని మనసు ఉరకలు వేసేది. అలాంటి అవకాశం కోసం ప్రతీక్షణం యెదురు చూసే వాడిని కూడా. కాని గౌరి చాలా జాగరూకతతో మెలగడం వల్ల యెప్పుడు నాకావీలు చిక్కలేదు.

ఆ రోజు శుక్రవారం అమ్మ గుడిలోకి వెళ్ళింది. ఏదో పనిమీద వచ్చిన గౌరి ద్వారానికి నేను అడ్డుగా కూర్చుని ఉండడంతో క్షణం తటపటాయించి 'అత్తయ్య వున్నారా?' అంది.

'ఉన్నార'ని అడ్డు లేచాను. ఆ క్షణం ఆ చిన్న అబద్ధం యెంత కాడానో నా అంతరాత్మకే తెలుసు లోనికి వెళ్ళబోతున్న గౌరిని చేయిపట్టుకు ఆపాను. అనుకోని యీ హఠాత్సంఘటనకి బిత్తరపోయింది గౌరి.

'ఛ! ఏమిటిది? వదలండి' అంది కంగారుగా నా పట్టు యింకా బిగుసుకు పోయింది 'ప్లీజ్.. ఎవరైనా చూస్తే బాగుండదు' అంది.

'అంటే చూడకపోతే ఫర్వాలేదన్నమాట!' నవ్వాను. తన చేయి బలంగా గుంజుకుని పారిపోయింది. అప్పుడే నా నోటినుండి వచ్చింది 'పిరికిపంద!' అని. అప్పటికే గౌరి ముఖం సిగ్గుతో యెఱ్ఱగా కందిపోయింది రెండు రోజులు నా కంటబడకుండా తిరిగింది.

ఆ సంఘటన జరిగిన తర్వాత నా కళ్ళు ప్రతీక్షణం గౌరి కోసం యెదురుచూసేవి. అమ్మ దగ్గరకి వచ్చినా నేను కంటబడకపోతే గౌరి కళ్ళు కూడా యిటు – అటు ఆత్రంగా వెదికేవి రాను రాను అమ్మ – నాన్న లేని సమయం చూసుకుని గౌరి మా యింటికి రావడం, పని కల్పించుకుని నాతో మాట్లాడటం యెక్కువైంది. నేను కూడా యేదో అందించినట్లు, చూపించినట్లు గౌరి స్పర్శ ననుభవించేవాడిని దానినే 'ప్రేమ' అంటారేమో! కాని అంతకుమించిన చొరవ యెప్పుడూ తీసుకోనివ్వలేదు గౌరి. అందుకే కసిగా తిట్టుకునేవాడిని 'పిరికిపంద!' అని.

ఒకరోజు వున్నట్టుండి అమ్మ చెప్పింది 'గౌరిని చూసుకునేందుకు పెళ్ళివారొస్తున్నారురా యీ రోజు' అని. నాలో యేదో చెప్పలేని కలవరం! ఎందుకో తెలియదు. ఆఫీసు నుంచి త్వరగా వచ్చేసి, ఆ సాయంకాలం వచ్చే ఆ పెళ్ళివారి కోసం యెదురు చూస్తూ కూర్చున్నాను వీధి వరండాలో. మరో పది నిమిషాల్లో రానే వచ్చారు. పెళ్ళికొడుకు నా ఊహకి భిన్నంగా వున్నాడు. దృఢకాయుడు, చామనచాయ రంగు, ఉంగరాల జుట్టు. చూడగానే ఆకట్టుకునేటట్లుగా వున్నాడు. అతని ప్రక్కనే గౌరిని ఊహించుకున్నాను – పచ్చని పసిమిఛాయ, కలువ రేకుల్లాంటి కళ్ళు, లక్క పిడత లాంటి చిన్న నోరు, పిరుదులు దాటిన కురులు, దివి నుండి భువికి దిగివచ్చిన దేవకన్యలా గుంటుంది

నా ఆలోచనలనుండి నే నింకా తేరుకోనేలేదు. మరో గంటలో పెళ్ళిచూపుల కార్యక్రమం ముగించుకుని పెళ్ళివారు తిరిగి వెళ్ళిపోయారు. పెళ్ళికొడుకు తండ్రి గాబోలు 'వారం రోజులలోగా ఉత్తరం' రాస్తామంటున్నాడు బరువెక్కిన మనసుతో యింట్లోకి నడిచాను.

అమ్మ వస్తే మరో నాలుగు వివరాలు తెలుస్తాయి. మరో పది నిమిషాల్లో అమ్మ వచ్చింది. ఏం చెప్తుందోనని ఆతృతగా అమ్మ వెంటే వంటింట్లోకి నడిచాను

'అదేమిటిరా ఆ గౌరి పెళ్ళిచూపులకి కూర్చోనని ఒకటే గోల! అబ్బాయి లక్షణంగా బాగున్నాడు. బి. ఇడి టీచరు, రెండు మూడెకరాల పొలం అదీ వుందట. మరెవరైనా ఆ అమ్మాయి మనసులో వున్నారేమో అంటే యేం చెప్పదు. ఎంతో నచ్చచెప్పాక వచ్చి కూర్చోవడానికి ఒప్పుకుందనుకో' చెప్పవలసింది చెప్పి అమ్మ పనిలో మునిగిపోయింది.

'ఎవరైనా ఆ అమ్మాయి మనసులో వున్నారేమో' అన్న అమ్మ మాటలనే పదేపదే మననం చేసుకున్నాను. అదో విధమైన తృప్తి కలిగింది. అంతటితో ఆగక ఆ వ్యక్తి యెవరో తెలుసుకోవాలనే ఆరాటం కలిగింది.

రెండు రోజుల తర్వాత గౌరి వచ్చింది. నా అదృష్టం అమ్మగాని, నాన్నగారు కాని యింట్లో లేరు.

'రా గౌరీ! ఇలా కూర్చో. మాట్లాడుకుందాం'. గౌరి కూర్చునే ప్రయత్నం చెయ్యలేదు. ద్వారానికి చెంప ఆన్చి దగ్గరగా వచ్చి నిలబడింది.

'అమ్మ లేదు. కాస్సేపు కూర్చో' అన్నాను.

‘తెలిసే వచ్చాను మితో మాట్లాడాలని’. నా గుండె నాకే విన్పించేంత వేగం కొట్టుకుంటోంది కుడిచేతితో ద్వారమ్మీద తాళం వేస్తూ, నేలచూపులు చూస్తూ, నిల్చుంది.

‘మొన్న పెళ్ళివారు వచ్చేరుట కదా? నీకు నచ్చేరా?’ అనడిగాను యేదో మాట్లాడాలని. చివ్వున తలెత్తి చూసింది నావైపు. ఆ కళ్ళనిండా కన్నీళ్ళు! మనసు చివుక్కుమంది.


‘సా..... ర..... థీ.... మీకు నే.... నంటే యిష్టం లేదా?’ అని అడిగి ముఖం చేతుల్లో దాచేసుకుంది. ఆ ఒక్క మాటలో గౌరి మనసు అర్థమైంది. మెల్లగా లేచివెళ్ళి చేతిమీద చెయ్యి వేసాను అనునయంగా.

‘మీరు..... నన్ను పెళ్ళిచేసుకుంటారా?’ అంత సూటిగా, నిష్కల్మషంగా అడుగుతున్న గౌరి ప్రశ్నకు సమాధానం నా దగ్గర సిద్ధంగా లేదు. ఏమని చెప్పగలను? నా ఖరీదు నీ తల్లి దండ్రులు చెల్లించలేరనా? నా తల్లి దండ్రుల ధనదాహం మీరు తీర్చలేరనా? నా ముగ్గురు అక్క చెల్లెళ్ళ పెళ్ళి ఖర్చులు, కట్నాలు, నా చదువుకైన ఖర్చు అన్నీ కలిపి నా రేటు యింకా పెరిగిపోయిందనా? ఏమని చెప్పను? నాకు నువ్వంటే ఆ భావం లేదని చెప్పి ఆత్మవంచన చేసుకోనా? నా జవాబు కోసమే ఆత్రంగా యెదురుచూస్తోంది గౌరి.

‘గౌరీ నాకు యిష్టమే. కాని’ ఆ తర్వాత మరి నా నోరు పెగల్లేదు. ఆ ‘కాని’కి అర్థం గౌరికి తెలుసునని నాకు తెలుసు

‘అర్థమైంది సారథీ.. మరేం చెప్పకండి’ చెంపల మీదుగా జారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ వచ్చినంత వేగం వెళ్ళిపోయింది. నేను ఆపే ప్రయత్నం చెయ్యలేదు

మరొక వారం రోజులలో గౌరి పెళ్ళి నిశ్చయం అయిపోయింది ముహూర్తాలు పెట్టుకున్నారు. పెళ్ళికి నేనూ వెళ్ళాను ‘నాదీ’ అనుకున్న వస్తువు నెవరో లాక్కున్న భావన, దక్కించుకోలేని నా అశక్తత నన్ను వెక్కిరిస్తుంటే మౌనంగా పందిట్లో నుంచి నిష్క్రమించాను



* * *

అత్తవారింటికి వెళ్ళివచ్చిన ప్రతిసారీ గౌరి మా యింటికి వచ్చేది నాతోనూ మాట్లాడేది కాని ఆ చూపుల్లో, ఆ మాటల్లో యేదో పెద్దరికం సంతరించుకుంది ఉన్నట్టుంది ‘మావా రొచ్చే వేళయింది వస్తా’ నంటూ లేచి పోయేది ‘ఏం మీ వారంటే అంత భయమా? పిరికిపంద!’ అని హాస్య మాడితే మనస్ఫూర్తిగా నవ్వేది పెద్ద ఆరిందాలాగ నాపెళ్ళి విషయా లెన్నో అడిగి తెలుసుకునేది

ప్రతీసారీ ‘ఈసారైనా నేను వచ్చేసరికి పెళ్ళి ముహూర్తాలు పెట్టించండి.. ఏకంగా మీ యింట్లోనే మకాం పెట్టేస్తాను’ అనేది అమ్మతో

* * *

‘హలో! సారథీ బాగున్నారా?’ ఆ పలకరింపుకి వెనుదిరిగి ఆశ్చర్యపోయాను. ఎదురుగా గౌరి! ప్రక్కనే మూడేళ్ళ పాప!

‘రా రా! ఎప్పుడొచ్చావు?’ ఏమిటి సంగతి? అంటూ నేను కుర్చీలో కూర్చుంటూ తనకీ ఓ కుర్చీ చూపించాను. ‘మీరే యేమైనా సంగతులు చెప్తారని యిలా వచ్చాను’ అంది నా వైపు క్రీగంటితో చూస్తూ. మీ రెక్కడికో బయలుదేరుతున్నట్టుంది. నేను అడ్డు వచ్చానా? అత్తయ్య యెక్కడికి వెళ్ళారు?’

నా బలహీనత యేమిటోగాని గౌరి ముందు అబద్ధం ఆడలేను. ‘అమ్మ ఏదో సంబంధం వుందంటే భోగట్టా చెయ్యడానికి వెళ్ళింది. నీకు తెలుసుకదా అమ్మ సంగతి? నాన్నగారు పోయినదగ్గర్నుంచీ మరీ చాదస్తం పెరిగిపోయింది. తను చూసి, నచ్చితే నన్ను తీసుకువెళ్తుంది. ఇందులో నా దంతా

నామినల్ రోల్ అనుకో' నవ్వలేక నవ్వాను ఆ నవ్వులో యెంత విషాదం వుందో ఒక్క గౌరే అర్థం చేసుకో గలదని నా నమ్మకం మరో అయిదు నిమిషాలు మాట్లాడి గౌరి వెళ్ళిపోయింది చంటి పిల్లాడు ఏడుస్తున్నాడని.

నాకు, గౌరికీ వయస్సులో నాలుగైదేళ్ళే తేడా! అయినా మా జీవితాలలో యెంత తారతమ్యం? గౌరి ముగ్గురు పిల్లల తల్లి నేను? ఇంకా పెళ్ళిచూపుల కోసం వెళ్ళివస్తున్న పెళ్ళికొడుకుని! అక్కయ్య లిద్దరి పెళ్ళి ఏవో లోన్‌లు, కొంత ఆస్తి పెట్టి చేసేసారు ఆ తర్వాత కూడా నాకు వచ్చిన సంబంధా లన్నింటిని అమ్మ 'అమ్మాయి పెళ్ళిచేస్తేగాని చెయ్యమ'ని తిరస్కరించింది చెల్లాయి పెళ్ళి అయి నాలుగేళ్ళు కావస్తున్నా, ఈ నాలుగేళ్ళలో కనీసం ఓ ముప్ఫై దాటి సంబంధాలు వచ్చినా 'నీకు తగ్గది రాలేదురా' అంటుంది అమ్మ. అమ్మాయి నచ్చితే కట్నం నచ్చదు. కట్నం నచ్చితే అమ్మాయి నచ్చదు. అన్నీ నచ్చితే లాంఛనాలు నచ్చవు! ఇన్నేళ్ళకి నాకు వచ్చిన ఆలోచనలకి నాకేనవ్వు వచ్చింది

'పోస్ట్' కేకవిని లేచివెళ్ళి ఉత్తరం అందుకున్నాను. ఫ్రమ్ అడ్రస్ లేదు. ఉత్తరం చించి చదవడం ప్రారంభించాను.

'డియర్ సారథీ,

మీకు నేను వ్రాస్తున్న మొదటి ఉత్తరం. మొన్న ఊరు నుంచి వచ్చిన దగ్గర్నుంచీ మీ గురించే ఆలోచిస్తున్నాను. కొందరికి జీవితాన్ని యెలా అనుభవించాలో తెలియదు. అలాంటివారిలో మీరూ ఒకరు. నా మనసువిప్పి మాట్లాడినప్పుడు, నా చేయి అందుకోలేకపోయారు. నా ఫ్రెండ్ సునందని చూస్కువచ్చారు మీ అమ్మగారికి వాళ్ళిచ్చే లాంఛనాలు సరిపోలేదుట! ఆ విషయం నాకు మొన్ననే తెలిసింది. మరొక సంబంధం ఆస్తిపాస్తులు లేవని, మరొకటి అమ్మాయి నచ్చలేదని అలా అలా అన్నీ వదులుకున్నారు. నా ఊహ నిజమైతే మీకు ముప్ఫై అయిదేళ్ళు పూర్తి అవుతాయి. యీ మాఘానికి. అంటే జీవితంలో సగ భాగం (నేటి జీవిత ప్రమాణాలనిబట్టి) అన్వేషణలో గడిచిపోయింది. అనుభవించే దెప్పుడు? మిమ్మల్ని ఒక బజారు వస్తువుగా విక్రయించదలచుకున్న మీ తల్లి దండ్రులకి తల వంచి, ఎదురు తిరగలేక మీలో మీరే కుమిలిపోతున్నారు. జీవితం మీది..... అనుభవించేది మీరు. నిర్ణయం కూడా మీదే కావాలి! మీ జీవితాన్ని అనుభవించే సంపూర్ణమైన హక్కు మీ కుంది. కాని ఆ హక్కుని వినియోగించుకునే ధైర్యం మీలో లేదు. మీరే కాదు.. మీలాంటి 'పిరికిపంద'లు ఎందరో వున్నారు. మీ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోలేని మీరు స్వతంత్ర భారతంలో అస్వతంత్ర పౌరులుగా బ్రతుకుతున్నా రంటే అతిశయోక్తి కాదేమో!

త్వరలోనే మీ నుండి శుభవార్త కోసం యెదురు చూస్తున్న –

'గౌరి'

'పిరికిపంద!' ఎంత ధైర్యంగా నన్ను సంబోధించింది? వెన్నుమీద యెవరో చెళ్ళున చరచినట్లయింది. ఉత్తరాన్ని రెండుసార్లు చదివాను. అందులో అక్షరంముక్క కూడా అబద్ధంకాదు నా ఆటో బయోగ్రఫీ నేను వ్రాసుకున్నట్లుగా వుంది


'అమ్మా ప్రక్కింటి తాతగారు చాక్లెట్ యిచ్చారు' మూడేళ్ళ గౌరి కూతురు తల్లితో చెప్పింది.

'తప్పమ్మా . తాతగారు కాదు.... అంకుల్ అనాలి' గౌరి కూతుర్ని మందలించింది వారం రోజుల క్రితం మాట యిది! అంటే నేను...? నాకే అనుమానం వచ్చి మరోసారి నిలువు టద్దం ముందు నిల్చున్నాను అలా అలా అరగంట. గంట .. నాలోని యౌవనం అంతా తరిగిపోతున్నట్లు . . నా చుట్టూ చిన్న చిన్న పిల్లలంతా చేరి 'తాతయ్యా – తాతయ్యా' అని అరుస్తున్నట్లు భావన!

నేను నువ్వు అనుకున్నట్లు పిరికిపందను కాలేను గౌరీ! గట్టిగా అరవాలన్పించింది.

* * *

'సారథీ వెడ్స్ సునంద' శుభలేఖ చూసిన గౌరి. ఏమంటుందో యిప్పుడు? అనుకుంటూ కవర్లో పెట్టి పోస్ట్ చేశాను – మరో పది రోజుల తర్వాత. నా తిరుగుబాటు ఊహించని అమ్మ మాత్రం మౌన వ్రతం వహించింది మరి!



నవ్వు నాలుగందాలా ఆరోగ్యం

"ముందుకు పడ్డాను"

నేను 5వ తరగతి చదువుతున్న రోజులు, నేను మా స్నేహితులు కలసి అల్లరికి అల్లరి చదువుకు చదువు హాస్యానికి హాస్యంలో మా చదువు గడిచి పోతోంది. ఒకసారి మా మాష్టారు వేసవికాలం అవ్వడం వలన చొక్కా తీసి కుర్చీకి తగిలించారు. మాష్టారు వంటి మీద "జంధ్యం" చూసి ఓరే సత్యం "జంధ్యాలు" ఎందుకు వేసుకుంటారురా? అని సతీష్ అడిగితే నా ప్రక్కన వున్న రాము కంగారుగా దురదవస్తే వీపు గోక్కోడానికిరా. అది కూడా నీకు తెలియదురా!! అంటూ అల్లరి చేసే వాళ్లం... మాష్టారు కూడా మాతో చాలా సరదాగా వుండేవారు.

ఒకసారి ఇంటర్‌వెల్‌కి సతీష్ ఏడుస్తూ వస్తున్నాడు. మా మాష్టారు ఏమిటిరా ఎందుకు ఏడుస్తున్నావు అని అడిగితే...

ముందుకు పడ్డాను మాష్టారు అంటూ ఇంకా ఏడుస్తున్నాడు. ఎలా పడ్డావురా? ఎందుకు పడ్డావు? అసలు ఏమయ్యింది అని అడిగేసరికి....


మళ్లీ మీకు పడి చూపించాలా? ఇప్పటికే రెండు పళ్లు ఊడిపోయినాయ్ అంటూ ఏడుస్తూ చెయ్యి నోటికి అడ్డం పెట్టుకుని వాళ్ళ ఇంటికి వెళ్లిపోయాడు

నా చిన్ననాటి స్నేహితులు కనిపించినా నాకు వెంటనే గుర్తుకు వచ్చేది మా చిన్ననాటి అనుభవము. తీపిగుర్తులే!

—కె. సత్యనారాయణ

ఆఖరి ఛాన్స్

అది హైదరాబాద్ నగరం ఆ నగరంలో నలుగురు కాలేజీ స్టూడెంట్స్ కలిసి వేరే ఎక్కడా రూము దొరక్క ఒక ఏడంతస్తుల బిల్డింగ్ చివరి అంతస్తులో ఉన్న ఒకే ఒక గదిని అద్దెకు తీసుకున్నారు



ఆ భవంతికి లిఫ్టు వుంది. ఒక రోజు మధ్యాహ్నం ఆ నలుగురు కలిసి భోంచేసి లిఫ్టు దగ్గరకు వచ్చారు. అక్కడికి వచ్చేసరికి కరెంటు పోవడం వలన లిఫ్టు పని చెయ్యలేదు. అసలే భుక్తాయాసం. ఎలా.... ఏడంతస్తులు ఎక్కడరీ అన్న ఆలోచన వచ్చింది. సరే చివరికి ఒక నిర్ణయానికి వచ్చారు.

నలుగురు కలిసి నాలుగు జోకులు చెప్పాలి. ఆ జోకులు వింటూ శ్రమను మర్చిపోయి ఏడు అంతస్తులు ఎక్కేసి గదిని చేరుకోవాలి. ఒ.కో అంటే ఒ.కే. అనుకున్నారు. ఆరు అంతస్థులు ముగ్గురి జోకులు వింటూ ఎక్కేసారు. ఇంకో అంతస్తు వుంది. ఈ సారి జోకు చెప్పేవంతు నాలుగోవాడిపైన పడింది. నాకు జోకులు రావు అన్నాడు. ఏదో ఒకటి చెప్పు అన్నారు మిత్రులు 'నిజంగా రావు' అన్నాడు. "అరె ఏదో ఒకటి చెప్పరా" అన్నారు వాళ్ళు.

ఈ మాటలు జరిగేలోగా ఆ ఒక్క అంతస్తు కూడా ఎక్కేసారు వాళ్ళు గది దగ్గర కొచ్చారు అప్పుడు నాలుగోవాడు "గది తాళం చెవి నా దగ్గరలేదు. మనం భోంచేసిన చోటే మర్చిపోయి వచ్చేసాను" అన్నాడు. "అహా బలే జోకు వేసావురా" అని అందరూ నవ్వేశారు. కాని తర్వాత తెలిసింది అది జోకుకాదు నిజం అని. అతడితోపాటు మిగిలిన ముగ్గురి ముఖాలు కూడా మాడిపోయాయి.

"అదేమిటి ముందే ఎందుకు చెప్పలేదు". అనడిగారు వాళ్ళు. "ఏది మీరు నన్ను చెప్పనిస్తేగా... నాకు ఛాన్సు ఇచ్చింది ఏడవ అంతస్తు దగ్గరేగా" అన్నాడు. అంతే.. అసలే భుక్తాయాసం.... ఏడంతస్తులు ఎక్కివచ్చారేమో అందరూ కూలబడిపోయారు తాళం చెవి ఎవరు వెళ్ళి తీసుకు రావాలో తేల్చుకోవడంలో నిమగ్నమై పోయారు.

—బొబ్బిలి శ్రీనివాసరావు

* * *

వారంట్

మేము 1970వ సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్స్‌గా విజయనగరంలో ట్రయినింగ్



అవుతున్నాం మాకు ప్రిన్సిపల్‌గా ఒక ముస్లిం ఉండేవారు. వారికి తెలుగు రాదు మాకు "లా" బోధించే ఇన్‌స్ట్రక్టర్‌గారు ఎప్పుడైనా ప్రిన్సిపల్‌గారొచ్చి ఏదన్నా ప్రశ్న అడిగితే బొమ్మల్లా నిల్చోక ఏదో ఒకటి చెప్పండి. వారికి తెలుగురాదుకదా అన్నారు.

ఒక రోజు ప్రిన్సిపల్‌గారు వచ్చి "వాట్‌ఈజ్ ది మీనింగ్ ఆఫ్ వారంట్" (వారంటు అనగా నేమి) అని నా ప్రక్కనున్న పరశురాముణ్ణి అడిగారు అతనికి వారంటు అంటే ఏం చెప్పాలో తెలీదు కాని "లా" ఇన్‌స్ట్రక్టర్‌గారు ఏదో ఒకటి చెప్పమన్న పాయింటు తట్టింది. అతను వెంటనే సతీసావిత్రి నాటకంలో డైలాగ్ అందుకుని "ఆహా! ఏమాశ్చర్యం గరుడ గంధర్వ, కిన్నెర, కింపురుష, యక్ష, సిద్ధ, సాధ్య, భూతప్రేతాదు లెదురువచ్చినను, ఏలయరుద్రుని, ప్రళయతాండవ ఘోష విన్నను నెమరాపక తల త్రిప్పక ముందునకుసాగి పోవునా మహిషరా జంబేలనో తత్తరపాటున బిత్తర పోవుచున్నదే"అన్న యమధర్మరాజు డైలాగు వల్లించాడు.

ఆ డైలాగు విని ప్రిన్సిపల్‌గారు ప్రశంసా పూర్వకంగా అతన్ని 'వెరీనైస్‌బాయ్' (చాల మంచి అబ్బాయి) వృద్ధిలోకి వస్తాడు అంటూ వెళ్ళిపోయారు.

ఇదంతా విన్న మేము, మా "లా" ఇన్‌స్ట్రక్టర్‌గారికి నవ్వలేక కడుపుబ్బి పోయింది.

—కడలి వెంకటేశ్వరరావు

స్పెషలిస్టుల మాటలు

చెవి, ముక్కు, గొంతు వీటి వ్యాధులు–జాగ్రత్తలు!



బహుముఖ వైద్య ప్రజ్ఞాశాలి
డాక్టర్ ఎన్. సత్యన్నారాయణ
(విజయవాడ)

'ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన డా. ఎన్. సత్యన్నారాయణ గారు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలలో గల అనేక వైద్య సంస్థలతోనూ, స్వచ్ఛంద సేవా సంస్థలతోనూ, ప్రత్యక్ష సంబంధాలు గల ప్రముఖులు. విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షులుగానూ, నాగార్జున యూనివర్సిటి సెనేట్ మెంబర్‌గానూ, ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్‌గాను, బాధ్యతలు నిర్వహించారు. ఇ. యన్. టి. కి సంబంధించిన విషయాలపై వారి జవాబులు క్లుప్తంగా యిక్కడ యిస్తున్నాం.

–సం.

ప్రశ్న:– డాక్టర్ గారూ.... కొంత మందికి చెవిలో చీము ఎందుకు వస్తుందంటారు?

జవాబు:– ఇలా చెవిలో చీము రావటానికి ముఖ్యంగా ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వలన రావచ్చు. అలాంటి సందర్భంలో సొంతంగా ట్రీట్‌మెంట్స్ చేయకూడదు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి అశ్రద్ధ చేస్తే (మృదులాస్థి) చెవి లోపలిభాగంలోకి ప్రవేశిస్తుంది. మస్టాయిడ్ బోన్) కూడా దెబ్బ తినటానికి అవకాశం ఉంది. కనుక డాక్టర్‌కు చూపించుకోవటం అవసరం.

ప్ర:– కొంత మంది చెవిలో నూనెలు వేస్తుంటారు? మంచిదా?

జ.– రకరకాల నూనెలు చెవిలో వేయడం వలన ఒక్కోసారి ఆ నూనె ద్వారా కూడా ఇన్‌ఫెక్షన్ కలగ వచ్చును. నూనె వేయటం వలన చెవికి ప్రత్యేకమైన ఉపయోగం లేదు అనే చెప్పాలి.


ప్ర:– చెవిలో గులిమి పుల్లలు, పిన్నులు పెట్టి తీయవచ్చా?

జ.– పుల్లలు, పిన్నులు చెవిలో పెట్టి తిప్పడం గులిమి తీయడం చాలా ప్రమాదం ఒక వేళ గులిమి బాగా ఏర్పడినప్పుడు డాక్టరు చేత తీయించుకోవాలి.

ముక్కుకి కుట్లు

ప్ర:– చెవులకు, ముక్కుకు రింగులు, ముక్కుపుడకలు కుడతారు కదా, అలాంటి సందర్భంలో ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి?

జ.– అలా కుట్టడం వలన ఒక్కోసారి సెప్టిక్ అవవచ్చు. కనుకతగిన జాగ్రత్తలు తీసుకోవాలి. డాక్టరు దగ్గర కుట్టించుకుంటే ఏ ప్రమాదం ఉండదు. అంతేకాకుండా నొప్పి లేకుండా కూడా కుట్టవచ్చు. ఒకవేళ కంసాలితో కుట్టించుకున్నాక ఆ ప్రాంతంలో చీముపడితే వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలి



ప్ర:– చెముడు ఎందుకు వస్తుంది? హియరింగ్ మిషన్ వాడడం వలన పూర్తి ఉపయోగం ఉంటుందా? చెముడు తగ్గుతుందా?

జ:– చెముడు రావటానికి అనేక కారణాలు ఉన్నాయి. చెవిలో నుండి మెదడుకు వెళ్ళే నరాలు

సరిగా పని చేయనప్పుడు, టింపానిక్ మెంబ్రెయిన్ దెబ్బ తినటం వల్లన కాని, దానిని అనుకుని ఉండే చిన్న ఎముకలు లాంటివి కదలికలు సరిగా లేకపోవటం వలన చెముడు ఏర్పడుతుంది. హియరింగ్ మిషన్ విషయానికొస్తే, నరాలు దెబ్బ తిన్నప్పుడు పరిస్థితులలో ఉపయోగం ఉంటుంది. టింపానోప్లాస్టి ఆపరేషన్ వల్ల కూడా చెముడు బాగవుతుంది. ఆడిటర్ నర్వ్ వీక్‌గా ఉంటే మందులు వాడటం వలన చెముడు తగ్గిపోతుంది.

ప్ర:– చెవిలో గింజలు, చిన్న కీటకాలు దూరినప్పుడు ఏమి చేయాలి?

జ:– మనం సొంతంగా చెవిలో కెలకకుండా వెంటనే డాక్టరును కలుసుకోవాలి. చాలా ఈజీగా తీసి వేస్తారు.

చెవులు : చప్పుళ్ళు

ప్ర:– చిన్న పిల్లలు అతి పెద్ద శబ్దాలు విన్నప్పుడు ఏమైనా దుష్ఫలితాలేర్పడుతాయా?

జ:– చిన్న పిల్లలు అతి పెద్ద శబ్దాలు వినకుండా తగిన జాగ్రత్తలు పెద్దవారు తీసుకోవాలి. దగ్గరలో అటువంటి శబ్దాలు వస్తున్నప్పుడు చెవిలో దూది పెట్టవచ్చు. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలి! లేకపోతే చెవిలో పలి భాగం దెబ్బతిని చెముడు రావచ్చు!

గొంతు మాటేమిటి?

ప్ర:– ఒక్కోసారి గొంతు పూర్తిగా బొంగురు పోతుంది! ఇలా ఎందువలన జరుగుతుందంటారు?

జ:– రోజుల తరబడి అధిక ఉపన్యాసాలు ఇవ్వడం, కంటిన్యూగా ఎక్కువ సేపు మాట్లాడటం, బ్రాంకైటిస్ ఉన్నప్పుడు కాని, ఎలర్జీ, ఇన్‌ఫెక్షన్ వల్ల కాని గొంతు బొంగర పోవచ్చు. విశ్రాంతి ఎక్కువగా తీసుకోవడం, మందులు వాడటం వలన అది తగ్గిపోతుంది.

ప్ర:–దగ్గు వచ్చినప్పుడు కొండనాలుక జారిందని మాడుపై వెంట్రుకలు పైకి విరుస్తారు. దానివలన దగ్గు తగ్గిపోతుందా?

జ:– దగ్గు రావటానికి చాలా కారణాలు ఉండవచ్చు. అది పరీక్ష చేయించుకొని సరిఅయిన మందులు వాడితే తగ్గిపోతుంది. అంతేకాని మోటు పద్ధతులతో వెంట్రుకలు పైకి విరవడం లాంటి పనులు చేయకూడదు.

ప్ర:– నాలుక పగలడం, నోటిలో పుళ్ళు ఏర్పడటం ఎందుకు జరుగుతుంది?

జ:– ఇలా ఎక్కువగా వైటమిన్ లోపం వల్ల ఏర్పడుతుంది. దానికి వైటమిన్స్ ఇవ్వడం వల్ల అవి తగ్గిపోతాయి.

ప్ర:– టాన్సిల్స్ ఏ వయస్సులో వారికి వస్తాయి? దానికి ఎలాంటి చికిత్స ఉపయోగపడుతుంది?

జ:– టాన్సిల్స్ అందరకూ ఉంటాయి. అవి బాగా వాచినప్పుడు ఆహారం తీసుకోవటానికి ఇబ్బందిగాను, నొప్పిగాను ఉంటాయి ఇలా పిల్లలకు పెద్దలకు ఎవరికైనా రావచ్చు ముందు మందులు ద్వారా చికిత్స చేయవచ్చు. ఒక్కోసారి ఆపరేషన్ చేయవల్సి వస్తుంది. 7 సం.లు వయస్సు దాటిన వారికి సాధారణంగా ఆపరేషన్ చేస్తారు

ప్ర:– కొంత మందికి నోటిద్వారా "సొల్లు" కారుతుంటుంది. అలా ఎందువలన అంటారు?

జ.– టాన్సిల్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా నోటి ద్వారా "సొల్లు" రావచ్చు. ఎడినాయిడ్స్ ఉన్నప్పుడు ముక్కుతో గాలి పీల్చ లేరు అటువంటి వారు నోరు తెరిచి గాలి పీలుస్తుంటారు. అలాంటి వారిలో కూడా సొల్లు కారుతుంటుంది.

*

(యింటర్వ్యూ: హిప్నాటిస్టు టి. యస్. రావు)



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

"హలో అంకుల్" కార్తి అంది.

"హాయ్ బేబీ" అవతల్నుండి చైతన్య పలకరించాడు.

"ఏం చేస్తున్నారు?"

"ఆడదాని అంతర్యాన్ని గురించి ఆలోచిస్తున్నాను!"

ఆశ్చర్యపోయింది కార్తి. వాట్? వండర్‌ఫుల్ ఛేంజ్? కొత్తగా యిదెప్పటినుండి నేర్చుకున్నారు?"

చైతన్య గట్టిగా నవ్వాడు.

"నిజం అంకుల్! నా దృష్టిలో ఈ విషయంలో మీరు ఏడేళ్ళ పసిబాలుడి లాంటివారు."

"నో బేబీ! యూ ఆర్ మిస్టేకెన్! నేను నువ్వు వూహించినంత చిన్నవాడ్నేం కాదు! మాటల్నిబట్టి మనిషి నడవడికను అంచనా వెయ్యడం చాలా పొరపాటు. కాకపోతే ఈ రోజు ఎదురైన ఓ అనుభవం కొత్తగావుంది. అంతే.." చాలా హుషారుగా మాట్లాడుతున్నాడు చైతన్య.

"అంకుల్! ఏదైనా లవ్ ఎఫయిరా?" చటుక్కున అడిగేసి నాలుక కరచుకుంది కార్తి!

బేచిలర్ అయిన అంకుల్‌కి యిలాంటివి వుండడం అసహజం ఏమీ కాదుగదా? అని కూడా అనుకుందామె

ఆమె ప్రశ్నకి సమాధానం చెప్పకుండా.. "ఎక్కడినుంచి మాట్లాడుతున్నావు బేబీ?" అని అడిగాడతను.

"ఫ్రెండ్ యింటి నుండి అంకుల్! మిమ్మల్ని అడిగి ఓ సందేహం తీర్చుకోవాలని ఫోన్ చేశాను" అంది కార్తి.

"వాట్స్ దట్?"

"అంకుల్... మనకి అప్తులుగాని, స్నేహితులుగాని ఏమీకాని వాళ్ళుగాని ఒక యిబ్బందిలో లేదా ప్రమాదంలో చిక్కుకుని మన నుండి ఏదైనా సాయం అర్థించినప్పుడు మనస్ఫూర్తిగా మనం ఆ సాయం చెయ్యాల్నా వద్దా?" అడిగింది కార్తి.

"చేసితీరాలి" ఖచ్చితంగా చెప్పాడు చైతన్య.

"మానవత్వం అక్కడేవుంది బేబీ! కష్టాల్లో వున్నవార్ని ఆదుకున్నప్పుడే మనిషి దేవుడవుతాడు"

కార్తి సంతోషంగా అంది "ఐనో! నాకు తెలుసు అంకుల్ మీరు ఆ మాట చెబుతారని! ఇందుకు మమ్మీ ఒప్పుకోదే" కాస్త నిష్ఠూరంగా అంది కార్తి.

చైతన్య నవ్వాడు. "తనకి ఒకే ఒక సంతానం అయినందువల్ల... సుమిత్ర అతి మామూలుగా ఆలోచించే సాదాసీదా గృహిణి అయినందువల్ల నీలోని డేరింగ్ నేచర్‌ని చూసి భయపడుతుంది! తనవైపు నుండి చూస్తే అది సహజమేననిపిస్తుంది."

"మీరు మమ్మీని సమర్థిస్తున్నారు అంకుల్" బుంగమూతిపెట్టింది కార్తి.

"సమర్థింపు కాదు బేబీ! ఈ దేశంలో గానీ, ఏ దేశంలో గానీ సగటు స్త్రీకి ప్రతినిధి మమ్మీ అని చెబుతున్నాను" అన్నాడతను.

ఇలా ఆమెని ప్రోత్సహిస్తున్న చైతన్యకి తెలీదు ఈసారి తను ఆమెకి యిచ్చే ప్రోత్సాహం ఆమెని మరింత ప్రమాదపు లోతుల వైపు నెడుతూందని. అందుకే అంత నిశ్చింతగా మాట్లాడుతున్నాడతను.

"ఇప్పుడు నువ్వు ఎవరికి ఎలాంటి సాయం చెయ్యాలి?" అడిగాడు చైతన్య.

"అరే! ఎలా వూహించారు అంకుల్?"

"కారణం లేనిదే నువ్వలా మాట్లాడవని నాకు తెలుసు."

"అంకుల్! మీరు యిప్పుడు నాకో సాయం చెయ్యాలి" గారాంగా అడిగింది ఆమె.

గట్టిగా నవ్వాడు చైతన్య.

"బేబీ! యూ ఆర్ జీనియస్! రియల్లీ! ముందరి కాళ్ళకి బంధం వెయ్యడం అంటే యిదే! ఖైదిబై ఎలాంటి ప్రమాదంలో వున్నావేమిటి నువ్వు?"

"అదేం లేదంకుల్" గారాంగానే అంది కార్తి "నేను ఫ్రెండ్ యిచ్చే పార్టీకని ఉదయం యిక్కడికి వచ్చానా? నా ఫ్రెండ్ శేషాలీ లేదూ.. విజయవాడ నుండి వచ్చింది పాపం యిక్కడికి మమ్మల్ని చూడాలని! దానికి టెలిగ్రాం వచ్చింది. . వాళ్ళ డాడీకి సీరియస్‌గా వుందని. అదేమో ఏడుస్తూ కూర్చుంది మీకు తెలుసుగా అదీ హార్ట్ పేషంట్ అని. దాన్ని యిప్పుడు ఒంటరిగా విజయవాడ పంపడమెలా? మీరే చెప్పండి! ఇక్కడ వీ ళ్ళెవరూ దానివెంట వెళ్ళడానికి సిద్ధంగా లేరు. ఏం చేద్దాం చెప్పండి? మైనారిటీ తీరబోతున్నా యింకా అమ్మల కొంగులో నుండి బయటికి రాలేకపోతున్నారు. వీళ్ళని చూస్తే నాకు కోపమేగాదు. జాలిగా కూడా వుంటుంది. ఇక నేనైనా వెళ్ళద్దా?"

అర్థమైంది చైతన్యకి కార్తి తన నేం అడగబోతోందో.

"మమ్మీని ఒప్పించమంటావా?"

"ఇట్స్ ఇంపాజిబుల్" అంది కార్తి "మమ్మీకి ఈ విషయం తెలిస్తే ఒప్పుకోదుగాక ఒప్పుకోదు."

"మ రెలా?"

"ఏదో పనిమీద మీరు విజయవాడ వెళుతూ నన్ను వెంటబెట్టుకుపోతున్నట్టు చెప్పండి. అప్పుడు 'కాదూ' అనలేదు" సలహా యిచ్చింది కార్తి.

"ఒండర్‌ఫుల్. ఎక్సలెంట్ అయిడియా" నవ్వాడు చైతన్య.

"అంతేగాదు మరో మాట చెప్పాలి మమ్మీకి మీరు. తనకి ఎలాంటి అనుమానమూ రాకుండా వుండాలంటే నేను ఈ మధ్యాహ్నం నుండి మీ దగ్గరే వున్నట్టు చెప్పాలి ఓ. కే. నా?" హెచ్చరించింది.

"ఓ.కె." ఒప్పుకున్నాడు చైతన్య.

అతనికి కార్తిపట్ల ఆమెలోని పరోపకారగుణం పట్ల అంతులేని అభిమానంవుంది! అప్పుడప్పుడు అతను అనుకుంటూ వుంటాడు.. కార్తి లాంటి కూతురు తనకి వుంటే బాగుండేదని. . తను ఆమెని ఓ శక్తిగా రూపుదిద్ది వుండేవాడు అని.

"అంకుల్ యికపెట్టెయ్యనా?"

చైతన్య అడిగాడు "బేబీ... నేను వచ్చి మిమ్మల్ని ట్రైన్ ఎక్కించనా?"

ఉలిక్కిపడింది కార్తి. "అబ్బే వద్దు అంకుల్! అయినా మేం ట్రైన్‌లో వెళ్ళడంలేదు. అందులో రిజర్వేషన్ లేదాయె. రోజ్ లేదూ? ది గ్రేట్ లేడీ డ్రైవర్! ఆమె టాక్సీలో బయలుదేరబోతున్నాం."

"దట్స్ గుడ్! రిజర్వేషన్ లేనప్పుడు కార్లో జర్నీయే బాగుంటుంది" అన్నాడు చైతన్య.

"ఉంటాను అంకుల్! మీ ప్రోత్సాహమే లేకపోతే నేను శేషాలీకి ఈ సాయం చెయ్యగలిగేదాన్ని కాదు" అంది కార్తి కృతజ్ఞతగా.

జరిగిన కథ –10 : రాణికి సహాయం చేయాలనుకున్న కార్తికి సోఫియా ముఠా అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తుంటుంది. రాణా తాలూకు మూటకోసం ఎత్తుకు వెళ్ళిన వినాయకం కోసం వాళ్ళవూరు వెళ్ళి ప్రమాదంలో చిక్కుకున్న కార్తిని రోజ్ రక్షిస్తుంది. చైతన్య యింట్లో బందీలుగా వున్న దుండగుల్ని పనివాడు గోవిందు వదిలేస్తాడు. తన తల్లిని దుండగుల బారి నుంచి కాపాడుకోనేందుకు గోవిందు ఆపని చేశాడని బింధుమోహిని అనే ఆమె చైతన్యకు ఫోనులో చెప్తుంది.

బస్‌స్టాపుల్లోనూ... రైల్వే స్టేషన్ల లోనూ ఏర్‌పోర్టుల్లోనూ కాపలా కాస్తూ వుండివుంటారు. నువ్వు ఎవరికో ఏదో సాయం చెయ్యాలన్న దయాగుణంతో ఏదో పెద్ద ట్రాప్‌లో ఇరుక్కు పొయ్యా వనిపిస్తోందినాకు! నిన్ను ఇలా ఒంటరిగా వదిలివెయ్యడానికి నాకు బుద్ధి రావటంలేదు' విజయవాడ వరకూ నీ వెంట రావడానికి నిర్ణయించుకున్నాను! అయితే మరో అనుమానం నన్ను పట్టి పీడిస్తోంది....." అంది రోజ్!

"ఏమిటి రోజ్ సిస్టర్ అది"?

"నువ్వు నీకు అప్పగింపబడిన ఆ బాధ్యతని సక్రమంగా నిర్వర్తించ గలవనే అనుకుందాం! ఆ తరువాతయినా వాళ్ళు రివెంజ్ తీసుకోవటం కోసం నీ వెంట పడరని నమ్మకం ఏమిటి"?

"నో.... ఆ భయంలేదు నాకు! రాణి రహస్యం నాచెయ్యి దాటి ఆమె చెప్పిన వ్యక్తుల చేతికి పొయ్యాక వీళ్ళు నన్నేం చెయ్యరు! చెయ్యలేరు! అంతగా అయితే అప్పుడు విషయం..... డాడీకి అంకుల్‌కి చెప్పేస్తానుగా! ఇంకేం భయం వుంటుంది"? నిశ్చింతగా అంది కార్తి!

"మాట్లాడలేదు రోజ్....."

"అయితే బయటికి వెళ్ళి ఏదైనా తెస్తాను! తినేసి బయలు దేరుదాం....." అంది రోజ్!

తలూపింది కార్తి!.... హఠాత్తుగా గుర్తువచ్చింది ఆమెకి!

"రోజ్.... ఆగు! నీ టాక్సీలో అయినా సరే..... నేను ఈ రూపంతో రావటం అంత క్షేమం కాదు! కార్లనీ టాక్సీలని చెక్‌చెయ్యకుండా వాళ్ళు అంత తేలిగ్గా వదిలి పెడతారనుకోను....." అంటూ తన హేండ్‌బేగ్ తీసింది!

నిన్న తన బర్త్‌డే అని తండ్రి ఓ రెండు వేల రూపాయలు యిచ్చాడు ఏదైనా కొనుక్కోమని అవి బేగ్‌లో వుండడం... బేగ్‌ని తనతో తెచ్చుకోవడం అదృష్టం. కార్తి కొన్ని వస్తువుల లిస్ట్ రాసి, అదీ... కొంత డబ్బు రోజ్ చేతిలో పెట్టి "రోజ్ వీటిని అద్దెకి యిస్తారుగా? అడ్వాన్స్ కట్టి తీసుకురా" అంది.

ఆశ్చర్యంగా చూసింది రోజ్. తరువాత తలూపి వెళ్ళిపోయింది.

మరో అరగంట తరువాత రోజ్ టాక్సీలో విజయవాడ బయలుదేరింది కార్తి! అయితే ఆమె ఓ పొరపాటు చేసింది! ఆమె తన రూపం అయితే మార్చుకుందిగాని రాబోయే ప్రమాదం అంతా ఆ సూట్‌కేస నుంచే అన్న విషయం మర్చిపోయింది! అసలు రహస్యం ఈ రెడ్ సూట్‌కేస్‌లో వుందన్న విషయం గురించి రోజ్‌కి ఏమాత్రం తెలీదు! ఆ విషయం ఆమెకి తెలిసివుంటే అసలు కథ మరోలా వుండేదేమో.

కానీ, ఆ యిద్దరికీ తెలీదు .. అంతకు గంటక్రితం కార్తి యింటివైపు వెళ్ళి తిరిగివస్తున్న సమయంలో ఆ ప్రక్క వీధిలో నుండి ఓ బ్లూ అంబాసిడర్ తమని అనుసరిస్తూ వచ్చిందని. ఇప్పుడు కూడా అది తమని ఫాలో అవుతోందని.

* * *

ఇందిరా పార్క్‌లో ఆమెని చూడగానే గుర్తుపట్టాడు చైతన్య. అతను ఏవో అనుమానాలతోనే అక్కడికి వచ్చాడు. మళ్ళీ తనను ట్రాప్ చెయ్యడానికి శత్రువులు వేసిన మరో సూపర్‌ప్లాన్ కాదుగదా యిది?

అతను అన్నింటికీ సిద్ధపడే వచ్చాడు. నిన్న రాత్రి తను వూరు నుండి వచ్చిన తరువాత నుండి వరుసగా జరిగిన ఒక్కో సంఘటననే నెమరువేసుకో సాగాడతను. చిత్ర విచిత్రమైన సంఘటనలు

కార్తి సాహసం



మాకు ఫొటో స్టూడియో ఉంది. క్రింద వెల్డింగ్ షాపు వాళ్ళకి అద్దెకిచ్చాము. పైన స్టూడియో. ఆ రోజు రాత్రి పని ఉండి మా వారు స్టుడియో కట్టేసి పొరుగూరు వెళ్ళారు.

వెల్డింగు షాపులో పని చేసే కుర్రాడు వెల్డింగ్ చేసేటప్పుడు వచ్చే నిప్పురవ్వలు



చెక్కను కాలుస్తాయా లేదా! అని పరీక్ష చేయను చెక్క మెట్లపై ప్రయోగం చేసాడట. ఇంకేముంది అర్ధరాత్రి స్టుడియో దగ్గర బుట్టలమ్మే స్త్రీ కంగారుగా నిద్రలేపింది. విషయం విని అదిరి పోయాను. నాకు డ్రైవింగ్ వచ్చు గనుక మా చిన్నోడిని తీసుకుని స్కూటర్‌పై బయలుదేరాను.

కాలుతున్న చెక్కమెట్లను చూసేసరికి నాకు పిచ్చెక్కినంత పనయింది. ఒక విధమైన తెగువతో పక్కనున్న టెలిఫోన్ స్తంభాన్ని ఆధారం చేసుకుని పైకి ఎక్కాను. స్టూడియో వరండాలోకి చేరాను. అక్కడ పంపు ఉందిగాని ఆవేళప్పుడు నీళ్ళు రావు కదా! తొట్టిలో కొంచెం నీరుంది కాని మగ్‌లేదు. నా చీరకొంగునే తడిపి నీళ్ళను మెట్లపై పిండసాగాను. నా ప్రయత్నం ఫలించింది. ఇంతలో బుజ్జమ్మ బంధువులు కూడ కుండలతో నీళ్ళు తెచ్చి మంటలు

విజయ-విహారం

పూర్తిగా ఆర్పడానికి తోడ్పడ్డారు. మా చిన్నోడయితే నా సాహసానికి అదిరి పోయాడు. బుజ్జమ్మ వాళ్ళు తెచ్చిన నిచ్చెన సహాయంతో కిందకి దిగాను. వెల్డింగుషాపులో కుర్రాడు ఈ సందట్లో పారిపోయాడు. మెట్లు కొంత కాలిపోయినా బిల్డింగు మొత్తం తగలపడకుండా కాపాడుకో గలిగాను.

మరుసటి రోజు సంగతి వివరించిన చిన్నాడితో మా వారు "తన పేరు పెట్టినందుకు తన స్టూడియోను తనే రక్షించుకుంది" అన్నారు. నావేపు మెచ్చుకోలుగా చూసారు.

యంత్రపాటి విజయ (నెల్లూరు)

"మనిషి అన్నాక యితరులకి కాస్తయినా ఉపయోగపడాలి బేబీ! మనకోసం మనం బ్రతకడంలో తప్పులేదు. ఆర్తులకోసం కష్టాల్లో వున్నవారికోసం కాసేపయినా జీవించడంలో వుంది మానవత్వం నీలో ఎవరికో ఏదో చెయ్యాలన్న తపనవుంది ఆ విషయం నాకు బాగా తెలుసు అందుకేనువ్వంటే నాకెంతో యిష్టం" అన్నాడతను

అతని కంఠంలో ఆమెపట్ల ప్రేమాభిమానాలు పొంగిపొర్లాయి.

"థాంక్స్ అంకుల్' థాంక్స్ ఫర్ ద ఎంకరేజ్‌మెంట్' గుడ్‌బై."

"గుడ్‌బై అండ్ గుడ్‌లక్ బేబీ."


ఫోన్ పెట్టేసి అక్కడే చూస్తూ నిలబడ్డ రోజ్ వైపుతిరిగి "రోజ్ నే నో డెసిషన్‌కి వచ్చాను" అంది కార్తి.

"వాట్ డెసిషన్?"

"నీ టాక్సీలోనే విజయవాడ బయలుదేరా లనుకుంటున్నాను."

"ఓ. కే! అలాగే వెళదాం. నేనూ నీకు అదే చెప్పాలనుకుంటున్నాను" అంది రోజ్.

రోజ్ ఇంటిక తిరిగి వచ్చాక చెప్పింది..... "కార్తి నీ శత్రువులు ఈ పాటికి తేరుకుని సిటీలోకి వచ్చి పడివుంటారు! నీ మాటల్ని బట్టి నీ విజయవాడ ప్రయాణాన్ని గురించి వారికి తెలుసు అనుకుంటున్నాను! ఇప్పటికే వాళ్ళు కొందరు విజయవాడ బయలుదేరి వుంటారు' షరి కొందరు



జరిగాయి ఇలాంటివి చైతన్యకి కొత్తేం గాదు అయితే ప్రతీదానికి ఓ కారణం అంటూ వుంటుంది ఈసారలా కాదు శత్రువు లెవరో తన నుండి తమ కేం ప్రమాదం సంభవిస్తుందని యిలా తనమీదక దండెత్తారో?

రాత్రి తనని మోసగించి స్పృహ తప్పించి పనికిరాని పుస్తకాన్ని ఒకదాన్ని ఎత్తుకుపోయిన ఆ నెరజాణ ఈ రోజు తనకి యిలా సాయం చెయ్యడం ఘోరప్రమాదం ముంచుకురాబోతోందని హెచ్చరించడం- ఏమిటిదంతా? ఏదో పజిల్లా వుంది ఈ ప్రశ్నలకి సమాధానం దొరక్క అంతా గజిబిజిగా అనిపించింది అతనికి అతను విషయం ఏమిటో తేల్చుకోవడానికి నిర్ణయించుకుని యిక్కడికి వచ్చాడు

హలో హేండ్ సమ్!

ఆ అల్లరి పలకరింపుకి ఉలిక్కిపడి చూశాడతను పెదవులు బిగించి కళ్ళతో నవ్వుతోం దామె తమాయించుకున్నా డతను

హల్లో బ్యూటిఫుల్! నఖశిఖపర్యంతం ఆమెని పరిశీలిస్తూ అన్నా డతను

ఆమె నిన్నటి రాత్రి తన యింట్లో ప్రవేశించినప్పటిలానే వుంది ఆమె ప్రక్కన నల్లగా తనవైపు సంతోషంగా చూస్తున్న కుక్క

అర్థమైంది చైతన్యకి ఈమె నిజంగా తన శ్రేయోభిలాషేనా? అయితే నిన్నటి రాత్రి ఈమె ప్రవర్తనకి కారణం ఏమిటి?

ఏమిటి ఆలోచిస్తున్నారు? నేను నిజంగా మీ శ్రేయోభిలాషిని అవునా కాదా అనా?

అఫ్‌కోర్స్ అతను భుజాలు ఎగరేశాడు

కొద్దిసేపట్లో మీకు నిజం ఏమిటో తెలిసిపోతుంది ఓరగా చూస్తూ అన్న దామె

చైతన్య ఎంతయినా మగవాడు ఆమె నవ్వులు ఓరచూపులూ అతన్ని చిత్తుచేస్తున్నాయి

అలా కూర్చుందాం రండి అం దామె

ఆమెకి సమీపంలో కూర్చుంటూ అడిగా డతను మొదట మీరు అడిగింది కావాలా? లేక నాకు కావలసిన ఇన్ఫర్మేషన్ యిస్తారా?

ఎర్రబడింది ఆమె మొహం

ఎంతైనా ఆడపిల్ల ఆడపిల్లే – కామెంట్ చేశా డతను

ఒప్పుకుంటున్నట్టు మౌనం వహించిం దామె

సో మీరే నన్నమాట ఈ ఉదయం నన్ను ...త్రువులబారినుండి రక్షించింది ఈ శునకరాజాన్ని ...పి?

ఈసారి క్రీగంట అతనివైపు చూసి నవ్విం దామె ...కు వేరే శత్రువు లెవరు! నేనే మీ అసలైన శత్రువునీ ...దినీ

ఆశ్చర్యంగా చూశాడతను

ఏమిటి మీ రంటున్నది?

ఎస్! ప్రస్తుతపు మీ ఎనిమీ నెంబర్ ఒన్ నేనే పెదవులు బిగించిం దామె

అంటే ?

నిన్నటి రాత్రి నుండి వరుసగా జరుగుతున్న ప్రతీ వింత సంఘటనలోనూ నాకు భాగంవుంది

వాట్ డూ యూ మీన్? నుదురు చిట్లించా డతను

తాపీగా చెప్పిం దామె అవును! వీటికి కారణం నేనే మీ యింటిదగ్గర మీ మీద హత్యాప్రయత్నం చెయ్యబోయిన రామన్ వినోద్ నా మనుషులే నేనే వాళ్ళ బాస్‌ని ఆడ బాసుని' పెదవులు బిగించి నవ్వుతోం దామె

తెల్లబోయ్యాడు చైతన్య కొంపతీసి ఈ పిల్లకి మతిపోలేదుగదా? శ్రేయోభిలాషి నంటుంది మళ్ళీ జరగబోయిన ప్రమాదా లన్నింటికీ కారణం తనే నంటుంది!

ఏం టలా చూస్తున్నారు? నెలకి రెండుసార్లు వచ్చే ఎటాక్ ఐ మీన్ మెంటల్ డిప్రెషన్ అనుకుంటున్నారా యేమిటి నాకు? నవ్వుతున్నాయామె కళ్ళు అల్లరిగా

అయోమయంగా చూశాడతను ఆమెవైపు హఠాత్తుగా అనిపించింది అతనికి ఈమె తనని ఫూల్‌ని చెయ్యడంలేదుగదా? అస లీమె ఎవరు?

చటుక్కున కోపం వచ్చింది చైతన్యకి హు ఆర్ యూ? కోపంగా అడిగా డతను

మీ ఆరాధకురాల్ని టక్కున సమాధానం యిచ్చిం దామె

చైతన్యకి ఆమెని ఎలా అర్థంచేసుకోవాలో ఆమెతో ఎలా మాట్లాడాలో అర్థంకాలే దసలు

అల్లరిగా నవ్విం దామె 'ముద్దు కావాలా?

హఠాత్తుగా ఆమె చెయ్యి పట్టుకుని అడిగాడు చైతన్య ఎవరు నువ్వు? ఏమిటీ గొడవ? నీ మాటలకి ప్రవర్తనకి అర్థం ఏమిటి? మర్యాదగా నా ప్రశ్నలకి సమాదానం చెప్పావో సరే లేదంటావా? అగా డతను

అంటే రెట్టించిం దామె కోటుజేబులో వుండే రివాల్వర్ తీసి కాల్చేస్తారా ఏమిటి? లాభంలేదు సర్ ఓపెన్ స్పేస్‌లో వున్నాం అందరి కళ్ళూ మనమీదే నవ్విం దామె

వెర్రిగా చూశా డామెవైపు చైతన్య ఓ ఆడపిల్ల అతనిని ఆటపట్టించడం యిలా టీజ్ చెయ్యడం అదే మొదటిసారి

మై గాడ్ ఆ మెంటల్ డిప్రెషన్ ఏదో నాకు వచ్చేలావుంది నీ వెర్రిమొర్రి మాటలు వింటూవుంటే రెండు చేతులతో తల పట్టుకున్నా డతను

అప్పటికి ఆపిం దామె అతన్ని ఆటపట్టించడం

సారీ మిస్టర్ చైతన్యా! మిమ్మల్ని యిక వేధించను జరిగింది జరిగినట్టు చెబుతాను తరువాత మీరు నా మీద మండిపడకూడదు అం దామె

అనుమానంగా చూశా డామెవైపు చైతన్య మళ్ళీ

బ్రూనో డాంబికాలు!



ప్రగల్భాలు పలికి చావు దెబ్బతిన్న ఫ్రాంక్ బ్రూనో చింత చచ్చినా పులుపు చావు లేదన్న చందాన మళ్ళీ మైక్ టైసన్‌పై కాలుదువ్వుతున్నాడు. ఈ సారి టైసన్‌ను నిరోధించగలను అని జబ్బ చరుస్తున్నాడు.

లాస్ వేగాస్‌లో 20 లక్షల పౌండ్ల పోటీ ఏర్పాటు చేసిన జార్విస్ అస్టెయిర్ 1990 మేలో ఇంగ్లండులో బ్రూనోతో, టైసన్ తిరిగి పోటీకి 50 లక్షల పౌండ్లు ప్రైజ్ మనీ పెంచడానికి సిద్ధంగా ఉన్నాడు. అయితే ఈ పోటీకి ముందు తిరిగి ప్రపంచ టైటిల్‌కు పోటీ పడటానికి ముందుగా ఒకటి లేదా రెండు టాప్ ర్యాంకులో ఉన్న హెవీ వెయిట్ ఛాంపియన్‌లను ఓడించడం ద్వారా తన అర్హతని బ్రూనో తిరిగి రుజువు చేసుకోవాల్సి వుంది. టైసన్ తరువాత పోటీ మేలో క్యూబాన్‌కు చెందిన జోస్ లూయిస్ రిబాల్టాలో జరగవచ్చు. ఏమైనా గతంలో హడావుడి చేసి మైక్ టైసన్ చేతిలో కేవలం పావుగంటకే తోక ముడిచిన బ్రూనో మళ్ళీ హుంకరించడం అది ఉడుకు మోత్తనంగా కాక పోతే ఆహ్వానించవచ్చు మరి.

ఏం పిచ్చి డైలాగులు చెప్పబోతోంది" అన్నట్టు.


అతనివైపే చూస్తూ ప్రారంభించిం దామె.

"నేను ఈ జిల్లా కలెక్టర్‌గారి అమ్మాయిని. ఎం. ఏ. పాసై ఐ.ఏ.ఎస్.కి సెలక్టయ్యాను" అం దామె.

అతను నమ్మలేనట్టు చూశాడు ఆమెవైపు. అల్లరి ఆడపిల్లలా కనబడుతున్న ఈ అమ్మాయి ఐ.ఏ. ఎస్.?

"నేను మిమ్మల్ని మొదటిసారిగా కార్తీతో ఓ సినిమా థియేటర్ దగ్గర చూశాను. తొలి చూపులో నే నన్నెంతగానో ఆకర్షించారు! నాకు వయసు వచ్చాక ఒక పురుషుడి పట్ల ఆకర్షింపబడటం యిదే మొదటిసారి. ..తొలిసారి. మిమ్మల్ని చూడకముందే కార్తి నాకు తెలుసు. ఆమెతో స్నేహాన్ని పెంచుకున్నాను. మిమ్మల్నిగురించి చాలా విషయాలు తెలుసుకున్నాను. మీరు బేచిలర్ అని, ఒంటరిగా వుంటున్నారని తెలిశాక చాలా ఆనందంగా తేలిగ్గా నిట్టూర్చాను. మీ గురించి చాలా గొప్పగా చెప్పేది కార్తి. ఆమె మాటలు వినేకొద్దీ మీ పట్ల నాకుగల ఆరాధన అధికమయింది. ఎలాగైనాసరే మిమ్మల్ని పరిచయం చేసుకుని మీకు దగ్గరవ్వాలని గట్టిగా నిశ్చయించుకున్నాను."

"కార్తి ద్వారా మీకు పరిచయం కావడం పెద్ద కష్టమేమీగాకపోయినా.... నాకు నేనుగా మీకు దగ్గరవాలని ఆశించాను. అప్పటినుండి మీ



డాక్టర్: మీకు వివాహం అయినప్పటి నుంచీ మీ భార్యంటే భయపడేవాళ్లా?

పేషెంట్ : మీకెలా తెలుసు డాక్టర్!!!!?

డాక్టర్ : చూడండి! మీ వెన్నెముక ఎలా వంగి వుందో ఈ ఎక్స్-రేలో కనబడుతోంది కదా?!!

- శాంతి

గురించిన ప్రతీ విషయం ఆరాతీయసాగాను. అందుకు మీ వీధిలో వుండే నా ఫ్రెండ్స్ యిద్దరు నాకు సహకరించేవారు. మీరు యింట్లో ఏ సమయంలో వుంటారో, ఎప్పుడు ఊరు వెళతారో ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ నాకు అందిపొయ్యేది. ఇక కార్తితో సినిమాలకీ, ఏవైనా ఫంక్షన్స్‌కి మీరు వస్తే మీ నీడలా కనిపెట్టి వుండేదాన్ని. కార్తికి సైతం నా మనసు తెలీకుండా చాలా జాగ్రత్త వహించాను నేను. మీ గురించి, మీ వృత్తి గురించి నాకేం తెలియకపోయినా మీరో గొప్ప వ్యక్తి అన్న భావం నాతో స్థిరపడి... అంతకంతకూ మీ పట్ల అభిమానం, ఆరాధన అధికం కాసాగాయి. ఇంకా ఎంతో మీకు దూరంగా వుండలేననిపించింది. వీలయినంత తొందరగా మీకు నా గురించి... నా మనసుని గురించి తెలియజెయ్యాలని నిర్ణయించుకున్నాను..." క్షణం ఆగి మళ్ళీ చెప్పసాగింది ఆమె.

"ఎలా... ఎలా... మళ్ళీ మరపురానివిధంగా ప్రత్యేకంగా నన్ను గుర్తుతెచ్చుకోనవసరం లేకుండా మీ మనసులో శాశ్వతమైన స్థానం ఏర్పరచుకోవడం? ఇలా బుర్ర బద్దలుచేసుకుని ఆలోచించి నా ఫ్రెండూ నేనూ కలసి ఓ సూపర్ ప్లాన్ రూపొందించాం. మా ప్లాన్ ప్రకారం యిరవై నాలుగు గంటల్లో మీకు చాలా దగ్గర కాగలగాలి నేను. దానిప్రకారం మొదటి ప్రయత్నంగా 'నిన్న రాత్రి తొలిసారిగా కార్తి ఫ్రెండ్‌పేరు చెప్పి మీ యింట్లో ప్రవేశించాను. ఆ తరువాత మిమ్మల్ని నమ్మించి కాఫీలో మత్తుమందు కలిపి మీకు స్పృహ తప్పించి మీ లైబ్రరీలోకి వెళ్ళి "టాప్ సీక్రెట్" అని కవర్ పేజీమీద వ్రాయబడివున్న ఎర్రని బౌండ్‌బుక్‌ని తీసుకుని వెళ్ళాను. ఇంకేముంది.... నన్ను శత్రువుగా భావించి నా వునికిని ఆచూకీని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారని భావించాను. నా హేండ్ బ్యాగ్‌ని కూడా కావాలనే మీ యింట్లో వదిలేశాను నా డైరిలో



సూపర్‌గర్ల్

నన్ను మీరు కలుసుకోవడానికి ఓ ప్రదేశాన్ని సూచించాను. తెలివైన మీరు.... నేను వదిలివచ్చిన క్ల్యూనిబట్టి నన్ను శత్రువుగా భావించి వెతుక్కుంటూ వస్తారని నాకు తెలుసు."

"మా ప్లాన్ ప్రకారం యింకా ఖంగారుపెట్టి మిమ్మల్ని టెన్షన్‌లో పడెయ్యాలి. మీ కేదో సాయం చేస్తున్నట్టు మీ మనసుకి దగ్గర కావాలి. దాంట్లో భాగమే.... మిమ్మల్ని మీ యింటినీ శిథిలం చెయ్యడానికి రామన్, వినోద్‌లు హఠాత్తుగా మీ యింటిముందు ప్రత్యక్షం కావడం.... ఫోన్‌లో నేను మిమ్మల్ని ప్రమాదాన్ని గ్రహించమని హెచ్చరించటం" అంటూ ఆగి నవ్వింది బిందు.

ఆమె మాటలు వింటున్న చైతన్య మొహంలో భావాలు అతివేగంగా మారసాగాయి.

"మీ యింటికి ఎదురుగా ఎడమవైపు వుండే యింట్లో నా ఫ్రెండ్ సుచరిత వుంది. దాని సహకారంతో పకడ్బందీగా నా ప్లాన్‌ని అమలుపర్చసాగాను. రామన్, వినోద్‌లకి మీ చేతికి పట్టించడంకోసం నా పెంపుడు కుక్కని వాళ్ళమీదికి ఉసిగొల్పాను. నేను యిచ్చే కిరాయికి ఆశపడి పాపం... కుక్కకాట్లు మీ చేత చావుదెబ్బలు తినడానికి అంగీకరించారు వాళ్ళు. చూశారా మీ మీద వున్న ప్రేమ ఎలాంటి పిచ్చిపనులు చేయించిందో నా చేత? విద్యావంతురాల్నయివుండి ఒక మగాడి ప్రేమను సంపాదించడం కోసం పిచ్చి నాటకాలన్నీ ఆడాను. 'లవ్ ఈజ్ బ్లయిండ్' అంటారుగదూ? నా కనిపిస్తుంది ప్రేమ ఒక్క గుడ్డిది మాత్రమే గాదు .. పిచ్చిది కూడానేమో అని!"

"ఆ తరువాత నేను చెప్పినట్టే మీ ప్రశ్నలకి సమాధానాలు యిచ్చారు వాళ్ళు. వాళ్ళని మీరు యింకా బాధిస్తే అసలు విషయం ఎక్కడబయటికి వస్తుందో అన్న భయంతో నా ఫ్రెండ్ తమ్ముడు ఒకడిచేత ఓ చిన్న చీటీ వ్రాసి పంపాను. కార్తీని ఎంతో అభిమానించే మీరు కార్తి ప్రమాదంలో వుందంటే మీ ప్రాణాలకి తెగించి అయినా పరుగెత్తుకువస్తారని నాకు తెలుసు. నేను వూహించినట్టే మీరు వినోద్, రామన్‌లని వదిలేసి పార్కుదగ్గరికి పరుగెత్తుకువచ్చారు. నేను మిమ్మల్ని నా కార్లో వెంబడించాను. అక్కడ మీరు కార్తి శ్రేయోభిలాషికోసం ఎదురుచూస్తూ అసహనంగా గడుపుతున్న సమయంలో మీ స్కూటర్ టైర్లలోని గాలిని తీసివేసి ఉపయోగపడకుండా చేసి... మీరు ఖంగారుపడుతుంటే లిఫ్ట్ యిస్తానని అడిగాను. అప్పుడైనా ప్రత్యేకంగా మీ దృష్టిలో కి రాగలనన్న ఆశ! అయితే మీరు నన్ను పట్టించుకోలేదు. ఇంట్లోని బంధితులు ఎక్కడ తప్పించుకుపోతారోనన్న భయంతో నాపట్ల ఆ క్షణంలో అనుమానం కలిగినప్పటికీ, నా కార్లో ఎక్కారు. థాంక్స్ చెప్పి నావైపు చూడకుండానే యింట్లోకి పరుగెత్తారు."

"అంతకుముందు నా ప్లాన్‌లో భాగంగా మీ పనిమనిషి మంగమ్మని కిడ్నాప్ చేసుకెళ్ళారు నా ఫ్రెండ్స్. మీ యింట్లో వున్న కిరాయి వ్యక్తుల్ని విడిపించకపోతే మంగమ్మని చిత్రహింసలు పెడతాం అని ఆవిడ కొడుకు గోవిందుని భయపెట్టేశాం. అంతేగాదు... ఈ విషయం ఏమాత్రం బయటపెట్టినా వాడి తల్లిని చంపేస్తాం అని బెదిరించాం. ఇంకేముంది. తల్లిని ప్రాణసమానంగా భావించే గోవిందు భయపడిపొయ్యాడు. మీపట్ల వాడికి ఎంత విశ్వాసంవున్నా తల్లి ప్రాణాలకేం ముప్పు సంభవిస్తుందో నన్న భయం దాన్ని డామినేట్‌చేసింది. ఫలితంగా తెగింపుతో వాడు మా మనుషుల్ని విడిపించాడు "

"మీరు ఈ విషయం తెలుసుకోలేరనుకున్నాం కానీ మా అంచనా తప్పయిపోయింది . మీరు యిది గోవిందుగాడి పని అని గ్రహించి ఉగ్రనరసింహావతారంతో వెళ్ళి వాడ్ని పట్టుకువచ్చారని నా ఫ్రెండ్ ఫోన్ చేసింది. వాడ్ని ఎక్కడ చంపేస్తారోనని భయపడిపొయ్యి మీకు ఫోన్‌చేసి తప్పనిసరిగా నా పేరు బయటపెట్టి మీకై మీరుగా నన్ను వెదుక్కుంటూ రాకముందే నాకై నేనే మళ్ళీ మిమ్మల్ని యిక్కడికి ఆహ్వానించాను ఇది జరిగిన.... జరుగుతున్న కథ" అంటూ ముగించిందామె

(ఇంకావుంది)

ఈ "వేమన" పద్యాలు

యమదోమ

మశకము ఝుమ్మని కూయుచు
పసగల దేహమున వ్రాలి బలుతీక్షణముగా
కొనగల ముక్కున బొడుచుచు
వెనగ్రోలును నెత్తురిలను వినురా వేమ.



"కొడుకు దిద్దిన కాపురం"

"సెంటిమెంట్‌పరంగా, మాస్‌పరంగా నడిచే రెండు వైవిధ్యమున్న పాత్రలను మహేష్‌బాబు పోషిస్తున్నాడు విధి వైపరీత్యానికి విడిపోయిన తల్లి దండ్రులను విజ్ఞతతో కలిపిన కన్న కొడుకుల హృద్యమమైన గాథ" అన్నారు కృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో ఈయన సరసన విజయశాంతి నటించే పద్మాలయా స్టూడియోస్ "కొడుకుదిద్దిన కాపురం" చిత్రానికి భీశెట్టి కథ, పరుచూరి సోదరుల మాటలు, వేటూరి పాటలు, రాజ్–కోటి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, భాస్కరరాజు శిల్పం, శ్రీను నృత్యాలతో జి హనుమంతరావు నిర్మాణ సారథి. "తొలి షెడ్యూల్ మద్రాసులో జరిగింది మేలో ఊటీలో పాటలతో బాటు కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరింపబడతాయి. జూ న్‌లో పాచ్‌వర్క్. ఆగస్టు విడుదల" అన్నారు నిర్మాత జి ఆదిశేషగిరిరావు

రాజేంద్రప్రసాద్, రామచంద్రరావుల "సాక్షి"

"ఉగాది నాడు ప్రారంభోత్సవం. ఏప్రిల్ 17 వరకు మొదటి షెడ్యూల్. మే 1 నుండి 30 వరకు జరిగే రెండో షెడ్యూల్‌తోనే షూటింగ్ ముగుస్తుంది. కేరళలో సూపర్ హిట్ అయి, సంచలనం కలిగించిన 'విట్‌నెస్' అనే మళయాళ చిత్రం ఆధారం. యాక్షన్, మిస్టరీ, కామెడీలతో ఆద్యంతం ఉత్కంఠ కలిగించే

సినిమా సినిమా
-జి.వి.జి

చిత్రం. 'గాంధీనగర్ రెండవ వీధి' తర్వాత నా దర్శకత్వంలో రాజేంద్రప్రసాద్ నటించే రెండవ చిత్రమిది" అన్నారు పి. ఎన్. రామచంద్రరావు. ఈయన స్క్రీన్‌ప్లే – దర్శకత్వంలో విజయ్, వై. టి. నాయుడు నిర్మించే శ్రీ గాయత్రి కళా చిత్రవారి "సాక్షి"లో చంద్రమోహన్, శరత్‌బాబు, రఘువరన్ ప్రభృత నటవర్గం. మరుధూరి రాజా మాటలు, రాజ్–కోటి సంగీతం, కబీర్‌లాల్ ఛాయ, వెంకట్ సహకార దర్శకత్వం, సాహుల్ సాహసాలు, శివశంకర్ నృత్యాలు, లెనిన్ కూర్పు నిర్వహిస్తారు.



"పోలీస్ రిపోర్ట్"లో స్మిత

చిరంజీవితో దేవీ ఫిలిమ్ ప్రొడక్షన్స్

"చిరంజీవి, విజయశాంతి హీరో హీరోయిన్‌లు" అన్నారు కె. దేవీ వరప్రసాద్. ఈయన "మంచిదొంగ" అనంతరం కె. రాఘవేంద్రరావు, చిరంజీవి కాంబినేషన్‌లో నిర్మించే చిత్రానికి చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు శిల్పం తెరవెనుక హంగులు.

విశ్వచిత్రలో సుమన్, కోదండరామిరెడ్డి

"ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో సుమన్ నటించే తొలి చిత్రం. భారీయెత్తున తయారయ్యే ప్రతిష్ఠాత్మక చిత్రం" అన్నారు విశ్వచిత్ర ప్రొడక్షన్స్ అధినేత జి. ఆర్. కె. రాజు. ప్రస్తుతం ఈ చిత్రానికి స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది.

సినిమా

"లారీడ్రైవర్" బాలకృష్ణ

"మార్చి 21 నుంచి షూటింగ్" అన్నారు జె. బి. ఆర్ట్స్ పతాకంలో "లారీడ్రైవర్" చిత్రాన్ని నిర్మించే జయబాబు బాలకృష్ణ, విజయశాంతి, శారద, శరత్‌బాబు, ఈ చిత్రాన్ని సమర్పించే రావుగోపాలరావుతో పాటు మరో ప్రముఖ నటుడు, నటి వుంటారు పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు, బప్పీలాహరి సంగీతం, ఎస్ గోపాలరెడ్డి ఛాయ, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, రాజు శిల్పం, సత్యం ప్రొడక్షన్, నరసింహారావు సంయుక్త దర్శకత్వం తెరవెనుక హంగులు. బాలకృష్ణ – బి. గోపాల్ కాంబినేషన్లో తయారవుతున్న తొలి చిత్రమిది. ఈ సంస్థ లోగడ బాలకృష్ణతో 'భార్గవరాముడు' చిత్రాన్ని రూపొందించింది.

సురేష్‌లో కమలహాసన్

"ఏప్రిల్ నుంచి షూటింగ్. కమలహాసన్ సరసన భానుప్రియ తొలిసారిగా నటించడమే కాక వీళ్ళిద్దరూ కలిసి మా సురేష్ ప్రొడక్షన్స్‌లో నటించడం యిదే మొదటిసారి. మొత్తం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతుంది" అన్నారు డి. రామానాయుడు. పరుచూరి సోదరుల రచన, ఇళయరాజా సంగీతం, పి. ఎస్ ప్రకాష్ ఛాయ, మార్తాండ్ కూర్పుతో సురేష్ కృష్ణ దర్శకుడు

సురేష్ సంస్థ రజతోత్సవ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా డి రామానాయుడు ఎన్నో విభిన్నమైన చిత్రాలను ప్లాన్‌చేశారు. కె. రాఘవేంద్రరావు డైరెక్ట్ చేసే చిత్రంలో, 'తేజాబ్' హిందీ హిట్ ఆధారంగా బి. గోపాల్ దర్శకత్వంలో తయారయ్యే చిత్రంలోనూ వెంకటేష్ హీరో సుమన్‌తో చిత్రం ఈఏడాది మధ్యలో ప్రారంభం కావచ్చు. 'బ్రహ్మపుత్రుడు' ఆధారంగా తయారయ్యే "రఖ్‌వాలా" అనంతరం కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'కలియుగ పాండవులు' చిత్రాన్ని హిందీలో ప్రారంభిస్తారు.

"ముద్దుల మావయ్య"లో బాలకృష్ణ, విజయశాంతి



"భూలోకంలో రంభ-ఊర్వశి-మేనక"

"చంద్రమండలంపై మానవుడు పాదం మోపిన ఈ కాలంలో ఇంద్రలోకంలోకి కూడా వెళ్ళొచ్చని ఒక శాస్త్రజ్ఞుని అభిప్రాయం. అదే సమయంలో మానవలోకం ఎలా వుందో పరిశీలించి రమ్మని దేవకన్యలు రంభ, ఊర్వశి, మేనకలను పంపిస్తాడు దేవేంద్రుడు. ఆ దేవకన్యలు భూలోకంలో ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది, వారిముందు త్రిలోక సంచారియైన నారదుడు సాగించే సరదాలు అందర్నీ అలరింపజేస్తాయి" అన్నారు డాక్టర్ ఎం. బాబూరావు. ఈయన నిర్మించిన ఊర్మిళా పిక్చర్స్ "భూలోకంలో రంభ-ఊర్వశి-మేనక" చిత్రంలో రాజేశ్వరి, విజయలక్ష్మి, ఇందిర దేవకన్యలు. నూతన్‌ప్రసాద్ నారదుడు. శ్రీధర్, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, చిట్టిబాబు, జయమాలిని, ఝాన్సి, జయశీల ఇతర నటవర్గం. దాసం గోపాలకృష్ణ మాటలు. బి. శంకర్ సంగీతం, ఎన్. ఆర్. కె. మూర్తి ఛాయ, రంగారావు శిల్పం, టి. కందస్వామి కూర్పుతో సూర్యవంశీ ఫిలిమ్స్ సమర్పించే ఈ చిత్రానికి పింజల భాస్కరరావు కథ సమకూర్చి, దర్శకత్వం వహించారు.

త్వరలో "రంగవల్లి"

"ధనికవర్గంలోని యువకులు ఉద్యోగాలకోసమని పట్టణాలకు వెళ్ళకుండా తమ గ్రామాలలోనే వ్యవసాయాన్ని అభివృద్ధిపరచి, తోటి రైతాంగాన్ని ఉద్ధరించగలిగితే - కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం వరుసగా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడిన వారవుతారన్న సందేశం అంతర్లీనంగా వున్న కుటుంబగాథ" అన్నారు అమ్మాక్షరి క్రియేషన్స్ (హైదరాబాద్) వారి "రంగవల్లి" చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సమకూర్చి తొలిసారిగా దర్శకత్వం నెరపిన సుదర్శన్ భట్టాచార్య. శశికుమార్, కిన్నెర, సాయికుమార్, కళ్యాణి, హేమాసుందర్, జక్కా సత్యం, వేదవ్యాస, సామ్రాట్, మునిస్వామి, ప్రసన్న, మురళి, శ్రీరాంభట్లర్, ఎం. రాజా, సత్యప్రియ, ఫణి, బెజవాడ చంద్రకళ, సత్యవేణి, పద్మజ పాల్గొన్నారు. జి. ఆనంద్ సంగీతం, సుధాకర్ ఛాయ, శివరాం నృత్యాలు, బొన్నవిత్తుల-చిరంజీవి-సుదర్శన్ భట్టాచార్య గీతాలు, రామచంద్రారెడ్డి సహకార దర్శకత్వం, రమాకాంత్ సంయుక్త దర్శకత్వం, శాస్త్రి-భోజరాజ్ ప్రొడక్షన్, నందకుమార్‌రెడ్డి-రామారావు కూర్పుతో వెంకటలక్ష్మి నిర్మాత.



"అపూర్వ సహోదరులు"లో రూపిణి, కమల్‌హాసన్, గౌతమి.



పిల్లలు లేక పంది!

కనుక పులింగంతో నే మాట్లాడాలి తప్పదు ఈ స్పాట్ కోసం వాళ్ళ యింట్లో పెద్ద బెడ్‌రూమ్ ఒకటి కట్టించారు కాని యీ వరాహరావు కి చిన్నప్పటి నుంచి తల్లి ని వదలి వుండటం యిష్టంలేదు– ఒక రాత్రివేళ లేచి యీ పందిబాబు తన పరుపుమీద నుంచి దిగి తిన్నగా వాళ్ళ అమ్మానాన్నా (డాన్ దంపతులు) బెడ్‌రూంలోకి దూరుతాడు

చిన్నప్పుడు ఆ యిద్దరి మధ్య దూరితే– దుప్పటి కప్పి పడుకో పెట్టుకొనేవారుట కాని యిటీవల స్పాట్ పొక చిన్న– గున్న ఏనుగంత అయింది 250 కిలోల బరువు తూగుతోంది (సారీ! తూగుతున్నాడు) అమ్మకీ నాన్నకీ మధ్య పందిలాగ యీ పెంపుడు బిడ్డ దూరితే– పాపం ఆ యిద్దరికీ పరుపుమీద యింత ఎసరు చోటు వుంతదు అయినా బిడ కి దుప్పటికప్పి ఆ యిద్దరూ క్రిందనే చెరో వేపు తొంగుంటారు (బొమ్మ చూడండి)


కాకిపిల్ల కాకికి ముద్దు అంటామే కాని పందిపిల్ల మనిషికి ముద్దు అని విన్నామా? ఎక్కడేనా?

స్పాట్ బుజ్జి వచ్చి అమ్మకీ నాన్నకీ మద్యలో దూరితే ఆ యిద్దరూ చెరో వైపు దొర్లిపోతారు!

మా శ్రీవారి గురకకన్నా మా పంది బాబు గురకే శ్రావ్యంగా వుంటుంది అంటుంది శ్రీమతి నోలాప్నీ (35 సం లు)

వాళ్ళ "బాబు" గురకకన్నా మా "పంది బాబు" గుర్రే నయం

1986 ఆగస్టులో ఓ రైతు ప్రేమగా తెచ్చి డాన్ గారికి పోఎందిఎప్పని బహూకరించాడు అరు



ఆస్ట్రేలియాలో ని విస్కాన్‌సిన్ నగరంలో మధ్య వయస్కులైన దంపతులు డాన్ నోలాప్నీలకి వారు పెంచుకుంటున్న పందిబాబు అంటే యింతా ంత ముద్దు కాదు! 250 కిలోల బరువున్న యీ ముద్దు బిడ్డకి వారానికో సారి ఆ యిల్లాలు నోలాప్నీ– బేబీషాంపూతో జలకాలాట లాడిస్తుంది.

"మా ' స్పాట్' (వరాహరావు పేరు) అసలు కంపు కొట్టడు– షాంపూతో స్నానం చేశాకవారం రోజులదాకా కమ్మనివాసన వేస్తూంటాడు-అంటుంది తల్లి. మగ పందిపిల్ల


అంటుంది "వరాహరావు" వాళ్ళ అమ్మ!

ఏంతలోకం

టి. ఐ. అంటే యిష్టం

స్పాట్ కి టి ఐ లో కొన్ని కార్యక్రమాలు చాలా యిష్టం వాళ్ల అమ్మ వొళ్ళో తలపెట్టుకొని (తలగాక వొళ్లంతా పెట్టుకుంటే ఆ యిల్లాలు– పేపరు కాగితం అయిపోదూ?) యించక్కా టి ఐ చూస్తాడుట'

దంపతులు ఏధైనా పనిమీద బయటకు పోతే



కేజీల బరువున్న ఆ "శ్వేత సూకర కూన" బుజ్జిగా ముద్దుగా వుండేసరికి దాన్ని కూరగా వండుకుని

యింట్లో– యీ పందిగాడికి బోరు కొడుతుందని– యీ మధ్యనేవో కుక్క నేస్తం ఒకదాన్ని తెచ్చి పెంచుతున్నారు పందీ-కుక్కా గొప్ప ఫ్రెండ్స్ అయిపోయారు – (బొమ్మ చూడుడు)

విందుగా పసందుగా అరగించ నిచ్చగించని ఆ యింటి యిల్లాలు– తమకు పిల్లలులేని కారణాన పెంచుకుందామని నిర్ణయించుకున్నది

అయితే ఏడాది తిరిగేసరికి యీ ఆరు కిలోల పంది బాలుడు స్పాట్ '– అమాంతం దర్వాజాలు పట్టనంత సూకరరాజం అయిపోయాడు

స్పాట్ తిండిపోతు- వాళ్ల అమ్మ ఆ మాటంటే బాధపడుతుంది గాని యీ సర్వ భక్షకుడు– రొట్టెలు వెన్న గంపలకొద్దీ బంగాళాదుంపలు కుప్పలకొద్దీ యాపిలు పండ్లు, బకెట్లతో అయిసుక్రీము గుత్తు గుత్తులు ద్రాక్షలు- లాగించేసి తన బానకడుపుని నిమరమని తల్లి వొళ్ళో తలపెట్టు కుంటాడు బీర్' పట్టించేశాడు యీ స్పాట్ గాడు వొకసారి వాళ్ళఅమ్మ చెడ్డ 'వర్రీ' అయిపోయింది యిల్లు గుల్ల చేస్తాడేమోనని కానీ,ఓ రోజున్నర రూమ్‌లో నుంచి యివతలికి రాకుండా నిద్దురపోయి 'కన్న బయటికి వచ్చాడు

పాపం బుజ్జిగాడు వాడి చేష్టకి వాడే సిగ్గుపడిపోయి మొహం చాటు చేసుకొని అలా అలా తిరిగాడు " అన్నది శ్రీమతి షీ!

యింతే సంగతులు–

* * *



పెద్దకథ

మనిషి

ఉమాశశి

(గత సంచిక తరువాయి)

దీపాల అలంకరణ చక్కగా ఉంది అందంగా వుంది వేసవికాలం వెళ్ళిపోతూ గాలి కాలం ప్రవేశిస్తున్న సంది కాల మది అందుకే అంత వేడిగానూ లేక, చల్లగానూ కాక సమంగా వున్న అందమయిన సాయంకాలం చల్లగా మెల్లగా చిరుగాలి

కవి ఓ కుర్రాడ్ని కేకేసి కుర్చీలు తెప్పించి వేశాడు

ఎందుకోయ్ కొన్ని నిమిషాలేగా అన్నాను

లేదులెండి కూర్చోండి' అన్నాడు వ్యాస్

అందరం కూచున్నాం సభ తర్వాత అల్పాహారం అనుకున్న కార్యక్రమం ముందుకు జరిగిందట ముందు టీ... తర్వాత సభ... 'సూర్య' వస్తాడేమోనని ఇలా చేశారట...

ఓ విషయం గమనించాను. వినుక్కుంటున్నా అందరూ 'సూర్య' కోసం వేచి వుండటం అతని గొప్పతనమేమిటో తెలుసుకోవాలి. డబ్బున్నవాడా? లేక రాజకీయరంగంలో పలుకుబడి వున్నవాడా? కేవలం రచయితకీ, విమర్శకుడికీ ఇంత గౌరవమా? అయితే అతను చాలా గొప్ప వ్యక్తి అయివుండాలి. అనుకున్నాను చూడాలి నాలో ఉత్కంఠ.

కొంతసేపయాక మళ్ళీ ఆ లావుపాటి అతనిమీదకు వెళ్ళింది చర్చ. అతను కూచున్నవైపు చూశాను. మాకు కొంచెం దూరంలో కూచున్న బృందం వైపు... అక్కడే ఆ లావుపాటి అతను... పేరు ఏదో చెప్పారు. చిత్రమయిన పేరు. మళ్ళీ అడుగుతే ఇంత మతిమరుపనుకుంటారేమోనన్న సంకోచం. ఊరికే వీళ్ళు లావు అన్నారుగానీ అంత లావేమీ కాదు... కానీ దిట్టంగా ఉన్నాడు. అందంగా కూడా అనిపించాడు

ఆ అవునోయ్ కవీ... అతని గురించి చెప్పగానే నువ్వెందుకలా ముడుచుకుపోతావ్?" అడిగాడు శ్యాం.

"కవి మనిషి కాబట్టి" అంది సాగరి.

"ఆడవాళ్ళనిపించుకున్నారు" అన్నాడు వ్యాస్ నవ్వుతూ.

"అవునుకదా!" సాగరి అంది నవ్వకుండా.

అయినా అందరూ నవ్వేశాం.

మానసిక స్థితుల్లో వున్న బరువు అక్కడి వాతావరణంలో లేదు కనక చక్కగా వుంది. సాగరి మాతో ఇలా కలిసిపోవడం నచ్చింది.

సాధారణంగా ఆడవాళ్ళు కొందరు ఇలాంటి సమావేశంలో వెకిలిగానేనా వుంటారు. లేకపోతే బెరుగ్గా ముడుచుకుపోతూ వుంటారు... అలా కాకుండా సాగరి అన్నదమ్ములతో మాట్లాడుతున్న భావన మాలో కలిగించడం చిత్రంగా అనిపించింది. బహుశ ఇది నా భావాల్లో వున్న విషయం మాత్రమే వనుకుంటాను.

"ఇంతకీ అసలు సంగతేమిటి?" అన్నాను కుతూహలంగా. కుతూహలాన్నీ, ఉత్కంఠని ప్రదర్శించడం నాకు సామాన్యంగా ఇష్టం లేదు. కానీ తప్పదు. ఇక్కడ ఆ లావుపాటి అతని సంభాషణ మళ్ళీ వచ్చింది కనక నేను మళ్ళీ ఆ ప్రశ్న వేయడంతో కవికి ఉక్రోషం వచ్చింది.

"ఏమీలేదు మేష్టారూ... ఉపన్యాసకులు ముగ్గుర్ని పిలిచాం కదా... వాళ్ళు ముగ్గురు పేరున్నవాళ్ళు... అందులో మీకు వీళ్ళు చూపినాయనకి ముగ్గురు బార్యలు అంతే అంతకంటే ఏం లేదు మరొకాయనకి

కవిని మద్యలో ఆపేశాడు శ్యాం

వీళ్ళందరిలో ఆవేశపుపాలు కొంచెం ఎక్కువే అనిపించింది

అలా అంత సున్నితంగా చెప్పకు కవీ ఒకడు ముండలమురాకోరు ఒకడు తాగుబోతు మరొకడు దగాకోరు రౌడీ అని చెప్పండి అన్నాడు శ్యాం ఆవేశంగా

ఇలాంటి అసభ్యకరమయిన మాటలు మాట్లాడితేనే పోతాను ఇక్కడినుంచి అంది సాగరి కోపంగా విసురుగా లేచి

అవునవును అన్నారందరూ

ఆ క్షణంలో సాగరిమీద గౌరవబావం పెరిగిపోయింది నాకు స్త్రీలంటే ఇలా వుండాలనిపించింది మనసులో మాట పైకి చెప్పగలగాలి ఎటువంటి సమయంలోనైనా ఇలాంటప్పుడు మరీను

మీరూరుకోండి శ్యాం అన్నాడు కవి సర్దుతూ

ఏం ఊరుకోడమండీ నీతి నిజాయితీలు జీవితంలో కూడా ఉండాలా వద్దా కేవలం ఉపన్యాసాలు బాగుంటే చాలా? అసలు మీరెలా పిలిచారు వీళ్ళని అంటూ వ్యాస్ మొదలు పెట్టగానే కవి ఆపాడు.

దయచేసి మీరు వాగ్వివాదాల్లోకి వెళ్ళొద్దు. మా గురువుగారిని బతిమాలి తీసుకువచ్చాను. ఆయన కసలు ఇలాంటి మాటలు గిట్టవు. మనమీద సదభిప్రాయం ఏర్పడాలి అని ఆయన్ని ఇక్కడికి ఆహ్వానించాను. వాదనల్లోకి దిగవద్దు ప్లీజ్" బతిమాలుకున్నాడు కవి.

సాగరి కోపం తగ్గించుకుని కూచుంది.

మంచి అమ్మాయే' అనుకున్నాను నవ్వుకుంటూ.

నా చిద్విలాసాన్ని చూస్తుంటే కవికి ఏడుపొస్తున్నట్టుగా వున్నట్టుంది అలాగే పెట్టాడు మొహాన్ని.

అందుకే నేను ఆ సంభాషణపట్ల ఆసక్తిని చూపలేదు.

ఎందుకో కవికీ తపన? నా దృష్టిలో చులకనవకూడదనే ఈ భావం కవికి ఎందుకు? నా అభిమానంకోసం అతని తాపత్రయం చూస్తే నాకు అతనిపై ప్రేమ కలిగింది.

"వాదనకేంగానీ... ఈ కళాకారులు ఏం చేస్తున్నా ఆత్మ విమర్శ చేసుకుంటే చాలు...." అన్నాడు వ్యాస్.

"ఆత్మ విమర్శ... ఎంత గొప్ప మాటో అది.... వ్యాస్‌గారూ అది అంత సులభమా? ఎంత లోతుగా ఆలోచించాలి అసలా పదానికి. అర్థం తెలుసుకోడానికి... అవగాహన కావడానికి ఇంకెంత సమయం తీసుకోవాలో ...అదేమంత సులభం కాదు. ఆత్మ విమర్శ..." ఎక్కడో చూస్తూ అంది సాగరి.

నిజమన్నట్టు తల పంకించాను నేను.

"ఎలాగైనా సరేనండి సార్. డబ్బు సంపాదిస్తే చాలు. పేరు తెచ్చుకుంటే చాలు సార్..." అన్నాడు శ్యామ్.

"కనీసం మనిషిలో నిజాయితీ అయినా ఉండాలా వద్దా?" అడిగాడు వ్యాస్

"అన్నీ ఉండాలిసార్.... కానీ ఎక్కడ తీరుబడి జనానికి... వేగం... వేగం అన్నీ గబగబ జరగాలి... త్వరగా డిగ్రీలు రావాలి, త్వరగా పేరు రావాలి. త్వర త్వరగా డబ్బు సంపాదించాలి, మరింత త్వరితంగా గొప్పతనమనే నిచ్చెన ఎక్కేసెయ్యాలి. అంతా స్పీడ్... ఆనాటి భారతదేశం వేదయుగమయితే నేటి భారతదేశం వేగయుగం.... నిలబడి నీరు తాగే సమయం, ఓపిక ఎవరికున్నాయి అంది నవ్వుతూ సాగరి.

"అన్ని కబుర్లు ఎలా వున్నా మీరు వాడిన పదం నాకు నచ్చింది" అన్నాను

"ఏది?" అందరు అడిగారు.

"అదే వేగయుగం" అన్నాను.

"అదా" నవ్వేసింది సాగరి.

"ఈ యుగానికే ఆ పేరు... ఇది వేగయుగం" అన్నాడు కవి. ఆ పేరు గురించి కొంచెంసేపు కబుర్లు చెప్పుకున్నాక వ్యాస్ అన్నాడు.

"అయాచితంగా లభించే డబ్బు ఆ యాచితంగా లబించే పేరు అందరికీ

కావాలనిపిస్తోంది అక్షరాలు రాకపోయినా కవులవాలి, రచయితలవాలి సప్త స్వరాలు అంటే ఏమిటో తెలీకపోయినా గొప్ప గాయకు డవాలన్న పేరు కావాలి ఇలాగే అన్ని రంగాల్లోనూ

అవునయ్యా నాకు తెలీక అడుగుతాను తప్పేమిటి సరే ఒదిలెయ్యి ఒక్క విషయం చెప్పు ఇప్పుడు నువ్వు వర్ణించినవాళ్ళు అందలాకెక్కేస్తున్నారు మరి మనలాంటివాళ్ళు చిన్న తరహా కళాకారులు పైకి రావాలని చూడ్డంలో విశేషమేం లేదుకదా' శ్యాం అడిగాడు

పైకి రావాలని కష్టపడటంలో తప్పు లేదు కానీ ఎలాగోలాగ మళ్ళీ చెప్తున్నాను వినండి ఎలాగో ఒకలాగ పైకి వచ్చి పేరు తెచ్చుకుందామన్న ప్రయత్నంలో వుంది లోపమంతా అంటున్నారు వ్యాస్ అంతేనా వ్యాస్‌గారూ అంది సాగరి

వ్యాస్‌ని మాట్లాడనివ్వకుండా అందుకున్నాడు శ్యాం

అంతా సూక్తులు చెప్పేవారే సూక్తి ముక్తావళి ఇలా మీలాగ ఆలోచిస్తే నే పైకి రారు డబ్బు సంపాదించాలి ఎలా సంపాదిస్తేనేమండి? వాళ్ళని ఎవర్నైనా అడుగుతున్నారా?

ఎంత చెడ్డ పేరుంటేనేం డబ్బుంటే చాలు ఎంత చెత్తగా వుంటేనేం కళాకారుడన్న పేరుంటే చాలు ఎంత ఘోరంగా వుంటేనేం అందగాడన్న పేరుంటే చాలు ఇవన్నీ డబ్బుతో కొనగలిగితే చాలు అందరూ బ్రహ్మరథం పడతారు డబ్బుంటే ఏదయినా వచ్చి ఒళ్ళో వాలుతుంది గొప్ప వ్యక్తిగా పేరు పొందుతాడు చుట్టూ భజన బృందం చేరుతుంది నీతిట నిజాయితీట ఇంకా నీతి నిజాయితి క్రమశిక్షణ - ఇలాంటి పేర్లు శబ్దకోశంలో కనబడుతున్నాయా మనదేశంలో

ఇలాంటివి చెప్పి మా మనసుల్ని విసిగించకండి ఈ విషయాల్ని గురించి ఆలోచించమని చెప్పి మా బుర్రలు పాడు చెయ్యకండి పిచ్చెత్తిపోతుంది శ్యాం ఆవేశపడ్డాడు

కవి లేచి మెల్లగా శ్యాం భుజం తట్టి సముదాయిస్తున్నట్టు ఓ వైపుకి తీసికెళ్ళిపోయాడు

ఒత్తిడిగా వున్న వాతావరణం కొంచెం సడలింది

మీరు టీ తాగలేదేం అడిగింది సాగరి

నా కంతగా పడదు అన్నాను



కాలేజీ ప్రపంచం

ఫైనల్ బియస్సీ చదువుతున్న వడ్లమాని సత్యసాయి శ్రీనివాస్ అంతర్ కళాశాలల వక్తృత్వపు పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరచి పలు విజయాలను సాధించాడు ఐదు పదులకుపైగా బహుమతులను సాధించిన శ్రీనివాస్. ఈ ఒక్క సంవత్సరంలో నే ఆంగ్లాంధ్ర వక్తృత్వాలలో ఇరవై ఆరు బహుమతులు సాధించాడు ఈ సంవత్సరం ఫిబ్రవరి 4న విజయవాడ కె బి యన్ కళాశాల నుండి ఆంగ్ల వక్తృత్వ పోటీ లో 'గోల్డ్ మెడల్' సంపాదించడం, ఆర్ ఇ సి వరంగల్‌వారి 'నేషనల్ ఫెస్టివల్'లో తెలుగులో 'ఉత్తమ వక్త' బహుమతి సంపాదించడం శ్రీనివాస్ ఘనత



తన విజయాలకు ప్రోత్సాహాన్నందించిన తన కళాశాల యస్ కె. బి ఆర్ అమలాపురంకు తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, 'సివిల్ సర్వీస్'లో ఉత్తీర్ణత సాధించడం తన ఆశయం అని తెలియ జేశాడు శ్రీనివాస్ క్రికెట్ ఆట, తెలుగు సాహిత్య పఠనం ఇతని హాబీలు!

ఉన్నత పాఠశాల స్థాయి నుండీ వక్తృత్వ పోటీలలో ఆసక్తిని కనబరచిన యీ విద్యార్థి కళాశాలలో చేరేనాటికే ముప్పై అయిదు బహుమతులు సాదించాడు మొత్తం ఇతనికి ఎనభై అయిదు అని అతి జాగ్రత్తగా లెక్క గట్టి చెప్పగలుగుతున్నాడు. త్వరలో నే సెంచరీ కొట్టాలని అతని ఫ్రెండ్సు అంటున్నారట! ●

మనిషి

వ్యాస్ నవ్వి సాగరిగారూ మీ రచయిత్రులు అక్కడ వేడి వేడిగా ఏవో చర్చిస్తున్నారు అన్నాడు

అవును అంది సాగరి

వాళ్ళిద్దరూ మాటాడుకొంటూంటే వింటున్నాను

మీకు తెలీదా వాళ్ళు అడిగాడు వ్యాస్

మునుపు పేర్లు తెలుసు ఇప్పుడు పరిచయం కూడా అయింది

అహ

ఎందుకో వాళ్ళు నన్ను అంత గా కలుపుకోలేదు

మీరూ కలవలేకపోయారేమో

కావచ్చు

అదేం మీరందరూ కొంచెం తేలికయిన విషయాలు చర్చించుకుంటారు గనక బుర్రలు వేడెక్కవు అన్నాడతను నవ్వుతూ

మీకెలా తెలుసు? అడిగింది సాగరి

ఊహిస్తున్నాను అన్నాడు వ్యాస్

మీ ఊహ వీరి విషయంలో నిజమే కానీ ఎల్లవేళలా కాకపోవచ్చు ఇక్కడ మాత్రం అంతే వాళ్ళు మాట్లాడే విషయాలు మాట్లాడుకోడానికి ఇలాంటి సభలకు రానవసరం లేదు

అవి మీకు నచ్చవా?

ఇప్పుడు నచ్చవు అంతే అంది

ముగ్గురం నవ్వేశాం

అయితే నాఊహ నిజమేనన్నమాట వాళ్ళు మాటాడేది అలంకరణ సామగ్రి గురించేకదూ!

నిజమే చీరలు నగలు గురించి మాట్లాడుకోడం తప్పని నేననడం లేదు ఏ పది నిమిషాలు మాట్లాడుకొన్న తర్వాతయినా కాస్త రచనల గురించి మాట్లాడితే బాగుంటుంది మాకన్న గొప్ప రచయితల గురించి లేకపోతే రచనల్లోని నవీన పంథాలను గురించి మాట్లాడితే సభకి వచ్చినందుకు సార్థకత ఉంటుంది ఏదైనా సాహిత్య సభలకు వచ్చినప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటే బావుంటుంది మీరేమంటారు? అంది సాగరి నన్నుద్దేశించి

రాజకీయాల గురించయితే చాలా మజాగా వుంటుంది' అన్నాడు వ్యాస్

అమ్మమ్మమ్మ అంత పని చేయకండి దయవుంచి సాగరిగారు చెప్పిన విషయాలకి రండి అన్నాను నమస్కారం చేస్తూ

అదేం అంత భయం వ్యాస్ అడిగాడు ఆశ్చర్యంగా

భయం కాదు అంది సాగరి

బహుశ జుగుప్సయి వుంటుంది సాగరి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది

ఒద్దు వాటికి దూరంగా వుందాం అన్నాను

సరే నా ప్రశ్నకి సమాధానం చెప్పండి మరి అంది సాగరి

ఆమె నా వైపుకి తిరగ్గానే వ్యాస్ కూడా రాజకీయాల విషయమై నా పై దాడి మానేసి నన్ను చూశాడు

నేను చెప్పడం మొదలు పెట్టాను

మీరు చెప్పింది కొంతవరకు నిజమే అనుకోండి కానీ ఆడవాళ్ళకదా కొంచెం అలంకారసామగ్రిమీద మోజు వుండటం సహజం ఇకపోతే కొంత రిలాక్సింగా వుందామనుకుని ఆ విషయాలు చర్చిస్తూ వుండొచ్చు తప్పులేదేమో మరోసారి ఆలోచించండి అన్నాను

మిరు ఆడవాళ్ళని సమర్థిస్తున్నారే అన్నాడు వ్యాస్

సమర్థింపుకాదు ఆలోచన ఇంటి పని, వంటపని, ఉద్యోగాలు, వీటికతోడు రచనా వ్యాసంగం పైకి వద్దామనే తపన డబ్బు సంపాదించాలనే ఆరాటం ఇవన్నీ కలిపి ఆడవాళ్ళని యాంత్రికంగా తయారు చేస్తున్నాయి సాగరి గారూ.. ఇలా అంటున్నందుకు మీరేమీ కోపం తెచ్చుకోడం లేదుకదా..' ఆగి అడిగాను

అరరె. కోపం ఎందుకు! చెప్పండి ఇలాంటి విశ్లేషణే నాకు కావలసింది నేర్చుకుందామనేకదా నేను వచ్చిందిక్కడికి అంది సాగరి ఉత్సాహంగా

అయినట్లే 'కవి'కి ఈయన దైవం మీక్కూడా అంటే ఇంక నేను తప్పుకోవలసినదే అన్నాడు వ్యాస్ అభినయిస్తు వెడతానన్నట్లు పోజు పెట్టి

తప్పుకోడమెందుకు? మీరూ పాల్గొనండి ఈ చర్చలో అంది సాగరి

'అవును మీరూ మీ అభిప్రాయం చెప్పండి ఆమె అన్నట్లు అందరం ఎంతో కొంత నేర్చుకోవాలని, అంతకుమించి మన ఆలోచనా పంథా సరిగా వున్నదా లేదా అని తెలుసుకోడానికేకదా ఇలాంటి సభలు సమావేశాలూను అన్నాను

మీరు మధ్యలో ఆపేశారు . చెప్పండి అంది సాగరి

ఆ ఆ విషయాలవల్ల ఆడవాళ్ళు యంత్రికంగా, రొబోట్స్‌లాగ తయారవుతున్నారు అనుభూతులు, సున్నితంగా ఫీల్ అవడం అన్నీ మర్చిపోతున్నారు

ఆడతనం పోతోందంటారా? వ్యాస్ అనుమానం

అదికాదు నా అభిప్రాయం ఆడవాళ్ళు అన్నిట్లోనూ పైకి రావాలని చూస్తున్నారు ఒక్క విషయాన్ని మరుగున పడేసి, ఉద్యోగాలు చేస్తున్నారు ఇంటి అలంకరణలో, వంటి అలంకరణలో శ్రద్ధ అభిరుచి ఎక్కువయింది రక రకాల వంటలు వండటంలో ఆసక్తి చూపుతున్నారు పిల్లల్ని పెంచడంలో కూడా ఎక్కువ బెంగ పెంచేసుకుంటున్నారు 'తాము పెంచితే ఎక్కడ చెడిపోతాడోనని క్రమశిక్షణ రావాలన్న కోరికతో బోర్డింగ్ స్కూళ్ళకు పంపుతున్నారు అన్నిట్లోనూ నవీన ధోరణులు అలవరుచుకోవాలని ఆరాటపడుతున్నారు వీటన్నిటిలోనూ చంపుతున్న సహనం ఇతరులని, పరిసరాల్ని అర్థం చేసుకోడంలో చూపలేకపోతున్నారు

ఒకరకమైన సున్నితత్వం, ఆప్యాయత ఆదరణతో కూడుకొని ఒక్క స్త్రీలలో మాత్రం కనిపించే ఆ సన్నని పొర మాయమయింది నేటి స్త్రీలో మగవాడిలో వున్న కర్కశత్వాన్ని కొంతవరకు తమలోనూ జీర్ణించుకున్నారనే చెప్పవలసి వస్తోంది అన్నాను

కారణం ఏమయి వుంటుందంటారు? వ్యాస్ ప్రశ్న

మీరు చెప్పండి అన్నాను సాగరి వైపు తిరిగి

ఆమె ఏమీ మాట్లాడలేదు నేను చెప్పిన విషయం అప్రియంగా వుందేమో ఆమెకి

పోనీ నే చెప్పిన విషయాలు ఒప్పుకుంటారా? అన్నాను

కొంతవరకు ఒప్పుకుంటాను కానీ

అన్నీ అంతే కొంతవరకే నిజాలయి వుంటాయి అందరూ అలా ఉంటారని నేనూ అనను అంతా నిజమూ అవదు ఇది పరిశోధన చేసి తెలుసుకున్న విషయం కాదుకదా కేవలం పరిశీలనే మీకు తెలుసు పరిశీలనలో లోపాలుంటాయి


ఏమిటో మీరు చెప్పింది చాలా కొద్దిమంది విషయం సగటు మధ్య తరగతి స్త్రీ పరిస్థితి మరీ ఘోరంగా వుంటోందండీ అంది సాగరి

నిన్న కూడా ఒక కిరసనాయిల్ ఉదంతం' అన్నాడు వ్యాస్

ప్పు సాగరి బాధ

కొంతసేపు మవునం

డబ్బు పిచ్చి ఎక్కువయిపోతోంటే ఇది ఇలా సాగుతూ పోతుంది



అన్నాను

మీలా ఆలోచించేవాళ్ళు అరుదు

ఆచరణవరకు వస్తే కదా ఆదర్శాలు వల్లించేంతవరకే అన్నాను

ఏం మీరూ కట్నం మీదే ఆధారపడ్డవాళ్ళా ఆతృతగా అడిగింది సాగరి

నేను జవాబు చెప్పేలోగా వ్యాస్ అందుకున్నారు

సాగరిగారూ, మీరు రెండు విషయాల్ని విడి విడిగా చూడండి కట్నం తీసుకోడం వేరు, కట్నం చాలకపోడం వేరు మొదటి విషయాన్ని వదిలెయ్యండి వచ్చిన దౌర్భాగ్యమల్లా రెండో విషయమే రెండింటికి ముడి పెట్టకండి ఈ కిరసనాయిల్ చావులన్నీ రెండో రకానికి చెందినవే ఎక్కువగా కట్నం చాలక పోడమనే అత్యాశకీ, దురాశకీ చెందిన మనస్తత్వాలవల్ల

గుడ్డి గవ్వకు పనికిరానివాడల్లా మామ ఇచ్చిన కట్నం డబ్బులతో లక్షాధికార్లయిపోవాలని చూస్తారు ఇటువంటి వాళ్ళు డబ్బు కోసం యాచించి ఇచ్చిన డబ్బుతో తమ అంతస్తుని ఓ మెట్టు పైకి ఎక్కించుకుని ఇంకా చాలక ఎవరి సంతోషం కోసం మామ ఆ డబ్బు ఇచ్చాడో మర్చిపోయి ఇంటికొచ్చిన ఆడపిల్లని చంపి పారేసే దౌర్భాగ్యులు వాళ్ళు కిరాతకులు

ప్రతి మగాడి ఉన్నతి వెనుక ఒక స్త్రీ వుంటుందని అంటున్నారు పెద్దలు దానితోపాటు ఆలోచించవలసినది ఇంకోటుంది ప్రతి ఆడదాని కన్నీటి వెనుక ఒక మగతనం లేని మగాడున్నాడన్న సంగతి ఇది నిజం'' వ్యాస్‌లో ఆవేశం

అదిరిపోయాం నేనూ, సాగరి అనుకోని ఈ ఆవేశపు వెల్లువకి

"మూడు రోజులయింది ఆ అమ్మాయి పోయి నేను బాధపడ్డాను ఎవరో పోతే నీకేమిటి బాధ ఇలాంటి వెన్నో జరుగుతూ వుంటాయి ఇంత సున్నితమేమిటయ్యా అంటూ కొందరు సుద్దులు చెప్పున్నారు మరి కొందరిలో నిరసన

ఎవరో ఏమిటండీ నాకు తెలీక అడుగుతాను ఈ దేశంలో ఒక మనిషి పోతే మరొడు బాధ పడితే ఎందుకలా చేయరని పని చేసినట్టు చూస్తారు? ఎవరో ఏమిటి? సాటి మనిషి కాదా?

ఆ బాధతో పిచ్చెత్తిపోయి అన్ని పనులు వదులుకుని ఏళ్ళ తరబడి బాధ పడుతూ ఏడుస్తూ కూచుంటే అనొచ్చు అంతే కానీ కొంతసేపు బాధపడితే హేళన చేస్తారు తామరాకుమీద నీటి బొట్టులా చలించకుండా వుండాలట ఇలాంటి కిరసనాయిల్ చావులు, ఆత్మహత్యలు చూసి యంత్రాలకీ, మనకీ తేడా ఏమిటి? ఏమిటీ సంస్కృతి నాకు అర్థమవటం లేదు

పైగా జర్నలిస్టు బాధ పడుతూ కూర్చోకూడదట మంచి ఏంగిల్స్ ఫొటోలు తీయాలి అందమయిన అక్షరాల కూర్పుతో వ్యాసం రాయాలిట నావల్ల కాదు అందుకే రాజీనామా చేసాను '

తెల్లబోయి చూశాం నేను, సాగరి

మా మొహం చూసి సర్దుకున్నాడు వ్యాస్

"బుద్ధుడెందుకలా అయాడో అర్థమయింది నాకిప్పుడు'' అన్నాడు

"ఉద్యోగానికి రాజీనామా'' నసిగింది సాగరి

"ఫర్వాలేదు నాకు టైపు చెయ్యడం వచ్చు షార్ట్‌హాండ్ వచ్చు ఎలాగో బతకపోను గుండెల్లో ధైర్యముంటే చాలు ఎన్నో మార్గాలున్నాయండి చేతిలో డబ్బుంది కదా! ఫర్వాలేదు ఎలాగోలాగ అంతే మీరలా చూడకండి నేను అలా అటు వెళ్తాను ఈ ఆవేశం తగ్గాలంటే ఆ వైపుగా వున్న డాంబిక రాయళ్ళ దగ్గరకెళ్లాలి కాస్త తెలిగ్గావుంటుంది'' అంటూ వెళ్ళిపోయాడు

తుఫాను వెలిసినట్టయింది నేను, సాగరి మిగిలాం సంభాషణ ఎటు నుండి ఎటు పోయింది తలా తోకా లేకుండా ఏ విషయం ప్రారంభిస్తే ఏ విషయంలోకి దిగాం అందులో కట్నం లాంటి సున్నితమైన విషయం ప్రస్తావించడమే నాకు ఇష్టం లేదు అటువంటిది వ్యాస్ దేనికో బాగా కదిలిపోయాడనిపించింది

చర్చించదలచిందొకటి చర్చించిందొకటి . అసలు సంగతి పక్క దారి పట్టిపోయింది

ఆ మాటే సాగరి అంది మీరు చెప్పదలుచుకున్న విషయం అలాగే వుండిపోయింది'

'ఫర్వాలేదు ఆలోచించే పాయింటు దొరికింది కథా' ఎవరికి వారు ఆలోచించుకోవచ్చు అన్నిటి కన్నా పరిశీలన ముఖ్యం ఆలోచిస్తూవుంటే సమాధానం దొరుకుతుంది కానీ ఒకటి నిజం ఆలోచనలన్నీ ఆదర్శాలవవు ఆదర్శాలన్నిటినీ ఆచరణలో పెట్టలేం అంటుండగా కవి వచ్చాడు

వ్యాస్ బాధ పడుతూ వెళ్లాడు కదూ! ఇటొస్తూ చూశాను" అడిగాడు కవి

అవును ఎవరో అమ్మాయి " చెప్పబోయింది సాగరి

ఎవరో కాదు వ్యాస్ పెద్దమ్మ కూతురు అతనికి చెల్లెలవుతుంది పాపం చంపేశారు భర్త, అత్త, మామ, అంతా కలిసి పోలీసు కే యిందనుకోండి కానీ పోయిన చెల్లి రాదుకదా వ్యాస్ దుఃఖం చెప్పలేం ఈ రోజుకి తేరుకున్నాడు బాగా

ఉద్యోగాన్ని వదిలేశాట్ట' అన్నాను

అవును నాకూ ఇప్పుడే తెలిసింది

'ఎందుకో '

పత్రిక యజమానితో దెబ్బలాట వేసుకున్నాడుట

"అహ "

"అన్నట్టు పదండి పదండి సభ ప్రారంభమవుతోంది అన్నాడు

' మరి సూర్య" అన్నాను లేస్తూ

"రాలేదు అర గంట వేచియున్నాం చాలు సభ ఆగదు కదా!"

నేను సాగరి అతని వెంట వెళ్లాము

సభ ప్రారంభమయింది మామూలుగానే ప్రార్థనతో

ప్రార్థన పాడిన అమ్మాయి చక్కగా వుంది తీయని గొంతు చిన్న శ్లోకం నిజా ... ప్రార్థన చిన్నదిగానే వుండాలి ఒకోసారి కొన్ని సభల్లో పెద్ద పాట పాడుతారు ప్రార్థనంటూ ఎంతసేపటికీ అవదు విసుగ్గావుంటుంది

అధ్యక్షోపన్యాసంలో 'అగ్ని'గారిని పొగడటం చిన్న ఉపన్యాసం బాగున్నది 'అగ్ని' కథని తెప్పించుకుని చదువుదామనుకుంటూనే బద్ధకించాను ప్రయత్నించాను గానీ కుదరలేదు బహుశ గట్టిగా ప్రయత్నిస్తే కుదిరేదేమో! ఇప్పుడనుకుని ఏం లాభం? కథా వస్తువు బాగుంది అధ్యక్షులవారు కథ చెప్పిన తీరు బాగుంది అదే అన్నాను కాశీపతితో

'మంచివాడివే అయనా రచయితే కలం పేరు 'రాము'

'అహ అల్లాగా"

ప్రయత్నిస్తే అందరూ బాగా రాసేట్టున్నారు ఎలా రాస్తాడో చెప్పే తీరు బాగుంది

రాము'గారి తర్వాత ఆ ముగ్గురు ఉపన్యాసకులు ఒకరి తర్వాత ఒకరు మాట్లాడారు ఒకే మూసలో పోసినట్టు ఉన్నాయి వారి ఉపన్యాసాలు అయితే మంచి వక్తలు వాగ్ధాటి బాగా ఉంది ఉపన్యాసం దంచేశారు

రాజకీయాలను కూడా చేర్చి మాట్లాడటం చూస్తే వీళ్ళకి రచనా పరిజ్ఞానం కన్నా రాజకీయ పరిజ్ఞానం, వాటిలోనే అభిరుచి ఉన్నదన్న విషయం భాగా తెలుస్తోంది

'ఊక దంచుతున్నారు మాష్టారూ" అన్నాడు కాశీపతి

"మరే"

'మరీ ఇంత ఇదా? కాస్త రచనల్ని గురించి మాట్లాడితే బాగుండును అది గాక ఏవేవో మాట్లాడతారేం"

బహుశ ఎవర్నో మెప్పించాలి కాబోలు" అన్నాను

చుట్టూ చూశాడు కాశీపతి జనం అందర్నీ తెలిసినట్టు తేరిపార చూశాడు రెండు మూడుసార్లు తల వెనక్కి ముందుకు తిప్పి చూశాడు

"ఎవర్నో మెప్పించడానికి ఆ వ్యక్తి రావలసిన అవసరం లేదు కాశీపతీ అన్నాను.

"నిజమే సుమా నాకు తట్టనే లేదు" ప్రెస్ అన్న వైపు చూపించి ఆ

నదియా డైమండ్ రింగ్ మహాత్యం!



"సినిమారంగంలో ప్రవేశించకుండా ఉంటే ఏ డాక్టరునో లాయర్నో అయ్యేవాన్ని" అంటూంటారు కొందరు తారలు కాని, నదియా మాత్రం తాను చిత్రకారిణి అయి ఉండేదాన్ని అంటూంటుంది నిజానికి ఈమె చాలా చక్కగా బొమ్మలు వేస్తుంది. ఆ మధ్య సేలంలోని ఒక కంపెనీ 'బ్రా' అడ్వర్టయిజ్‌మెంట్‌లో ఈమె బొమ్మ వేసినందుకు వారి మీద దావా వేసింది ఈమె తల్లి బొంబాయి 'టాటా' కంపెనీలో ఉన్నతోద్యోగిని అంచేత, షూటింగ్‌లకు ఈమెకు తోడుగా తండ్రి వస్తుంటారు "మా నాన్న పహిల్వానులా ఉంటారు గనుక ఆయనంటే కొందరికి హడల్," అంటుందీమె నవ్వుతూ ఈమెకు పీతలంటే మహా యిష్టమట. నెలలో పది రోజులైనా అరగించాల్సిందే", అంటుంది. "నేను మేకప్ లేకుండా సింపుల్‌గా కూలింగ్ గ్లాస్ లేసుకొని, షాపింగ్‌కు వెళ్ళినా-నన్ను కొందరు ఇట్టే గుర్తుపట్టేస్తున్నారు. ఎందుకో తెలుసాండీ? సెంటిమెంట్‌గా ఎనిమిదేళ్ళుగా ఈ డైమండ్ ఉంగరాన్ని వేసుకుంటున్నా... నేను నటించే ప్రతి చిత్రంలోనూ ఇది వేలికి ఉంటుంది దీన్ని బట్టి ఇట్టే గుర్తుపట్టేస్తున్నారు', అంది.

...పొస్టు పులు వస్తే చాలు అన్నాడు నవ్వుకున్నాం

అగ్ని గారి ఉపన్యాసం

మనిషి లేచి నిలబడగానే చప్పట్లు నమస్కారం పెట్టాడు హుందాగా ఉన్నాడు బలంగా ఉన్నాడు కళ్ళజోడు రచయిత అనిపించేలాటి దుస్తులు పైజమా లాల్చీ తెల్లటి దుస్తులు చప్పట్లు ఆగేదాకా చిరుహాసంతోనే నమస్కార భంగిమ కనులకింపుగానే వుంది నాకు చప్పట్లు ఆగగానే ఉపన్యాసం ప్రారంభించాడు

పక్కా రచయిత పెద్ద వక్త కాదు, మాటాడే తీరులో తెలుస్తోంది విషయం అయిదంటే అయిదే నిముషాలు మాట్లాడాడు చాలనిపించింది అంతకంటే ఎక్కువ మాటాడితే రసాభాసవుతుంది తెలివయినవాడు త్వరగా ముగించాడు

బతికించాడు అన్నాడు కాశీపతి

వుష్ ఏమిటీ అలా గట్టిగా ఎవరయినా వింటే' – '

వింటే బాధపడేంత సున్నితత్వం నేటి కాలపు ప్రజల్లో లేదు మాష్టారూ" అంటూ ఆవలించాడు

జనగణమన

చాలా తొందరగా ముగిసింది సభ అభినందన సభ కనక ఇలాగే వుంటుందన్నాడు కాశీపతి ఏమయితేనేం తొందరగా ముగించారు సంతోషంగా వుంది నాకు అందరూ వెళ్ళిపోతూ ఉన్నారు ఎవరి దారిన వాళ్ళు గుంపులో వెళ్ళటం ఇష్టం లేక ఆగిపోయాం నేనూ మా మిత్ర బృందం

అప్పుడు వచ్చాడో వ్యక్తి హడావిడిగా

(ఇంకా ఉంది)

ఫాలాక్షనివెరి

దొంగబంగారం స్వాధీనం!

ఫిబ్రవరి 24వ తేదీన కాలికట్ జిల్లాలోని వో గ్రామంలో 2.33 కోట్ల రూపాయల విలువ చేసే బంగారం బిస్కట్లు కస్టమ్స్ శాఖ పట్టుకొన్నదట 25వ తేదీన కణ్ణానూరు జిల్లాకు చెందిన కూరారి అనే వో కుగ్రామంలో మూసాన్ హాజి అనే వొహాయనకు చెందిన ఖరీదైన కాంటిసా కారును అనుమానంపై సోదా చేస్తే 14 కోట్ల రూపాయల విలువగల బంగారు బిస్కట్లు దొరికాయట

బస్సు ప్రమాదంలో స్త్రీ మృతి!

మద్రాసుకు చెందిన ఇంద్రాణి అనే 58 ఏళ్లావిడ బస్సు ఎక్కబోయి కాలు జారి బస్సు క్రింద పడి అక్కడికక్కడే మరణించిందట ఆవిడతో వున్నావిడ ఎక్కాక యీవిడ ఎక్కబోతుండగా బస్సు కదిలిందట దాంతో జారి వెనుక చక్రాల క్రింద పడి పచ్చడై చనిపోయిందటీవిడ

కారం చేసే మేలు!

కారం ఎక్కువ తినడం వల్ల నాలిక మండడం గొంతు మండడం నోట్లోనూ కళ్ళల్లోనూ విపరీతంగా నీళ్ళూరడం జరుగుతుంది కారం ఎక్కువగా తింటే కడుపు చిన్న ప్రేవులు అన్నవాహికా వగైరాలన్నీ మండి లోపల కురుపులేర్పడ్తాయి– అని మన పెద్దలు చెప్తారు కానీ ఇది సుద్ధ సోది అనీ కారం తినడం వల్ల లాలాజలం ఎక్కువ వూరి జీర్ణకోశానికి సహాయకారి అవుతుందని జీర్ణకోశం శుభ్రపడు తుందని ఇహ కళ్ళ వెంట ముక్కుల వెంట నీళ్ళు కారితే అలా నీళ్ళు కారడం వల్ల ఆ బాగాల్లోని మలినాలు పోయి అవి శుభ్రపడతాయని టెక్సాస్‌కు చెందిన బేలార్ కాలేజ్ ఆవ్ మెడిసిన్‌కు చెందిన ప్రొఫెసర్లు సంయుక్తంగా అభిప్రాయం వెలిబుచ్చారట–

కలిసి వచ్చిన అదృష్టం!

నైజీరియాకు చెందిన అగస్టిన్ అనే వో వ్యక్తి న్యూయార్క్‌లో పోర్ట్‌హామ్ విశ్వవిద్యాలయంలో చదువు కుంటున్నా డట అతను 12 డాలర్లు ఖర్చు పెట్టి న్యూయార్క్ స్టేట్ లాటరీ టిక్కట్లో నాలుగు కొన్నాడట మొదటి బహుమతి 26 మిలియన్ల డాలర్లు మూడో బహుమతి 118.50 డాలర్లు నాలుగో బహుమతి 34.50 డాలర్లు– యీ మూడు ప్రయిజులూ అతనికేవచ్చాయట–

కంప్యూటర్లకు వైరల్ ఇన్‌ఫెక్షన్

మనుష్యులకు లాగే కంప్యూటర్లకు కూడా వైరస్ రోగాలు వస్తున్నట్లు అలనాడు అమెరికా మియామి విశ్వవిద్యాలయం మిడ్‌లండ్ విశ్వవిద్యాలయాలలో యీ రోగం మొట్టమొదటి సారిగా కనుక్కొంటే యీనాడిది ఆంధ్రాలోని వైజాగ్‌లో వున్న కంప్యూటర్లకు పాకినట్లు మనవారు కనుక్కున్నారట ఈ వైరస్ ఓ కంప్యూటర్ నుంచి మరో కంప్యూటర్‌కు శరవేగంతో ప్రయాణం చేస్తుందట ఈ వైరస్ కంప్యూటర్ డిస్క్‌లోని సమాచారాన్ని నాశనం చేస్తుందట ఒక్కోసారి సమాచారాలని కలగాపులగం చేసి ఆందోళన కలిగిస్తుందట మనిషికి వచ్చే జబ్బుల్లాంటివి యంత్రాలకూ వస్తే యిహ యీ జబ్బు మనిషి ఆ జబ్బు యంత్రాలనెంతకని అదుపులో పెట్టగలడో!

మామ అల్లుళ్ల దారుణ హత్య!

కొల్లిమలై అనే వూరు కొండల మీద కాఫీ తోటలో కాపలా వున్న 50 ఏళ్ల కుళందై బందువుల్లో ఒకరైన చిన్నసామి అనే 25 ఏళ్ల కుర్రాడు కూడా తన తమ్మునితో అదే తోటలో పనికి కుదిరాడట వీరికి కుటుంబ కలహా లున్నాయట చిన్నసామి వో రోజు తగాదాలో నాటు తుపాకీతో 50 ఏళ్ళ కుళందైసామిని చంపి అడ్డొచ్చిన అతని అల్లుడు ఆండి తల నరికి పారేశాడట ●

ప్రశ్నావళి - కె. రామలక్ష్మి

ఎం. ఆర్. హైదరాబాదు

ఆంధ్రప్రదేశంలో గల క్షత్రియ సంఘం యొక్క చిరునామా తెలపండి.

● ఏం నాయనా మొన్నటి బీభత్సం చాలదా? ఇంకా ఈ కులాలవేట దేనికి. హాయిగా మనిషి సంఘంలో వుండడానికి ప్రయత్నించడం కనీస ధర్మంగా ఎందుకనుకోరు?

యు. యు. ఎమ్మిగనూరు

అక్కయ్యా మన పత్రికలో వస్తూన్న మార్పులు గమనించారా? మీరెలా ఫీలవుతున్నారు?

● ఎంత కాలం ఎంత మడికట్టుకు కూర్చున్నా కాలానికి- అవసరానికి మారక తప్పదని నిరూపిస్తూందా అనిపించింది ఇప్పటిదాకా మార్పు మెరుగ్గాకన్పిస్తూంది మరి రానురాను పోను పోను ఏమవుతుందో ఎలా చెప్పడం?!

జి. ఆర్. గుంటూరు

మంచి వారినే దేవుడు ముందు తీసుకుపోతాడెందుకు?

● సహదేవ

ఎన్నో సంవత్సరాలుగా ప్రశ్నావళి చదువుతున్నాను కాని ఇదే మొదటిసారి ప్రశ్నిస్తూన్న ప్రశ్న 1 నుండి 13 ఎపిసోడ్స్ అంటే ఏమిటో వివరంగా కావాలి.

● బతికించావు. తొలిసారి యిలాంటి ప్రశ్న వేసి! టి. వి. సీరియల్స్-సాధారణంగా 13 భాగాలుగా యిస్తారు. ఒక్కొక్క భాగాన్ని - ఒక ఎపిసోడ్ అంటారు. ఇంతకుమించి వివరాలు కావాలంటే టి. వి. వారికి వ్రాయి తమ్ముడూ.

జె. వి. ఎల్. హైదరాబాదు

కొందరి రచనలని మీరెందుకు హర్షించరు? తెలసీకాదుకదా?

● కాదు. నిజాయితీలేని తెలివిని నేను సహించలేను. దిగుమతి చేసుకున్న సమస్యలని చీల్చి చెండాడుకుంటూ చుట్టూ చీకట్లో మగ్గిపోతున్న వారి సమస్యలో సమస్యలా అనుకుంటే ఎలా? అందుకే ఆ తెలివి- ప్రమాదకరం - డ్రెడ్‌ఫుల్.

ఎమ్. వి. ఆర్. విశాఖపట్నం

మీరు చాలా సరదాగా చనువుగా అందరినీ పలక్కరిస్తారని అంటారంతా. మీ ప్రశ్నావళి చదివితే అలా అనిపించదు. కారణం?

● జీవితంలో ఎదుటివారు - శత్రువైనా మిత్రుడైనా మర్యాద కనబరచడం - అతి చౌకైన విషయం అతిథేయ నీ విలువపెంచే అంత చిన్న విషయాన్ని వదులుకోడం తెలివితక్కువ అని నేను కాలేజీలో వున్నప్పుడు మా పొలిటిక్స్ మదర్ చెప్పేవారు. దాన్ని నేను అక్షరాలా మంత్రంగా పాటిస్తాను. రచన - నా అభిప్రాయ ప్రకటనకి వాహికగా వాడుకుంటాను. ఒక చెంప కొడితే రెండో చెంప అందిస్తానని ప్రామిస్ చెయ్యలేను గాని - తొందరపడిన వ్యక్తికి కాస్త అవకాశం యిస్తాను - తన తప్పు తెలుసుకుందుకు. దీన్లో చాలా సుఖం వుంది.

గతించిన అనుభవం గతించినదేకదా? దానివల్ల భవిష్యత్తుకేం వుపయోగం? అనుభవంమీద చెప్తున్నాం అంటూంటారు దీని అర్థం ఏమిటి?

● అనుభవం టైల్‌లైట్స్ లాంటిదే. ముందుకి సాగిపోతూన్నా మనం పయనించిన దారిని కాస్త చూపిస్తుంటుంది! వెనక్కి చూస్తూ ముందుకి సాగలేం. కాని వెనక దారి సుగమంగా దాటాం అన్న నెమ్మది వుంటుంది- అంతే

సాధిస్తాం సాధిస్తాం అంటారే - అది చెప్పినంత సులభమా?

● చెప్పేవాళ్ళకి కాదేమోగాని - ఇలా సాధిస్తాం అనే వాళ్ళ వనినీ ఎప్పుడూ ఎక్కడో ఎవరో ఒకరు సాధించేసే వుంటారు.

డి. వి. ఆర్. విజయవాడ

చౌకబారు - ఉన్నతం వీటిని మీరెలా నిర్ణయిస్తారు రామలక్ష్మిగారూ!

● జన్మవల్లా చతురతవల్లా వీటిని నిర్ణయించలేం స్వామీ - మచ్చలేని జీవన విధానం. మంచి మనసు వీటిని నిర్ణయించి చెప్పాలి. మనం వాటిని అలాగే గుర్తించాలి.

కొందరి విజయం కొందరు గుర్తించరెందుకు?

● ఏం లేదు రావుగారూ, తమ అపజయాన్ని కప్పిపెట్టుకుందు కిదో దారిగా భావిస్తారు. మనసు యిరుకు. మమత లేమి. యిలా చేయిస్తాయనుకుంటాను

ధైర్యం లేకపోవడం అంటే? కొన్ని సందర్భాలలో చేయకల్గీ - ముందడుగువేసే అవకాశం వుండదు. ఏం చెయ్యాలి?

● రైటేదో తెలిసీ - అది చేయలేకపోవడమే- ధైర్యం లేకపోవడం- ముందడు గెప్పుడూ కష్టం ఒకసారి వేశాక- ప్రతి అడుగూ ముందడుగేకద అందుకే ధైర్యం కావాలి అనడం.

కొందరు పెద్ద మనుషులు, సినీ తారలు ఎందుకలా మనుషులని పడిగాపులు పడి కూర్చునేలా వెయిట్ చేయిస్తారు?

● ఒక నగ్న సత్యం గ్రహించక బ్రదర్. అలా ఎదుటివారు వేచి వుండి లెక్కించే దెప్పుడూ ఎదురు చూస్తున్నవారి సుగుణాలు కావు - లోపాలే.

అర్థంలేని మాటలు? నీటి మూటలేకదూ కే. రా.?

● కాదయ్యా - మొనలేని సూదులు నిరుపయోగం!

డి. ఎస్. గండిగుంట


మనసు పిచ్చిదా! వెర్రిదా? మనసు లేనివారిని అందలం ఎక్కిస్తుంది.

● మనసు గుడ్డిది. దానికి ఫీలింగే గాని మిగిలినవి ఆలోచించే అలవాటు తక్కువ. అందుకే తోచగానే అయ్యో అని అనర్హులని అందలమూ ఎక్కించ కలదు... మళ్ళీ అయ్యో అనుకుని అక్కడే వుంచి భరించనూ కలదు. ఇదొక వింత రోగమే!

హ్యూమన్‌రైట్ సేస్ టూ నో ది నోబుల్ పెర్సనఫుల్ నేమ్. ఐ వ్హాంట్ యువర్ ఫుల్ నేమ్?

● మీ ఇంగ్లీషు బంగారంగానూ. మా పెదమావయ్య జ్ఞాపకం వచ్చాడు మీ ఐ వ్హాంట్ చూసి!

కె. రా.



సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరా దేవి



(గతసంచిక తరువాయి)

మోహన్ కాఫీగ్లాసు పక్కన పెట్టాడు. మైథిలి ఆ గదంతా నీళ్ళు చల్లి గుడ్డతో తుడవబోయింది.

అతను చప్పున అడ్డుపడి "అంత పెద్ద పొట్టతో ఏం వంగుతావు కానీ ఇలాతే" అంటూ ఆ గుడ్డ లాక్కుని గబగబా తుడిచి విసిరి పారేశాడు.

అది వెళ్ళి తులసి కోటమీద పడింది.

మైథిలి "అవ్వ" అని చెంపలు వేసుకుంటుంటే పరిగెత్తుకెళ్ళి తీసి అవతల పారేసి వచ్చాడు.

సందేహం లేదు. ఏదో పనుండే వచ్చాడు. అందుకే ఇంత కాకా పడుతున్నాడు. మైథిలి గాఢంగా నిట్టూర్చి గబగబా వెళ్ళి తల్లి పక్కనే మంచం మీద కూర్చుంది.

మోహన్ లోపలికి వచ్చి, "నీ బట్టలు, సూట్‌కేస్ ఏవీ. నే సర్దుతాలే" అన్నాడు.

మైథిలి బిత్తరపోయింది.

విమల గోడ కానుకుని చూస్తోంది.

"ఏమిటా చూపులు" మోహన్ విసుగ్గా అన్నాడు.

"నేనురాను...." గట్టిగా అంది మైథిలి.

అతను ఆశ్చర్యంగా చూసి "రాక, ఇక్కడే ఉంటావా. మీ వాళ్ళు నీకు పెళ్ళి చేసింది ఎల్లకాలం పుట్టింట్లో ఉండటానికి కాదు" అన్నాడు.

ఈ ఆరోపణకి ఏం చెప్పాలో తెలియక తల్లి కాళ్ళమీద చేతులు వేసింది రక్షణ కోసం అన్నట్టు.

"ఏమంటారు అత్తయ్యగారూ...."

విమల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది.

దీనంగా చూస్తున్న కూతుర్ని చూస్తే ఆవిడ గుండె నీరయింది.

కూతురి తల నిమురుతూ "నెలలు నిండుతున్నాయిగా బాబూ! ఏకంగా బిడ్డ నెత్తుకుని వస్తుందిలే" అంది.

"ఎందుకూ? మా అమ్మ శ్రాద్ధ కర్మలకా?"

"మోహన్" విమల అదిరి పడింది

"అవునండీ నిన్న మీ అమ్మాయి చేసిన పనికి మా అమ్మ కుమిలి కుమిలి ఏడుస్తోంది" కోపంగా అన్నాడు.

"ఏడుస్తోందా, ఎందుకు? మీరు చేసిన పనికా, నేను చేసిన పనికా" మైథిలి అంతకన్నా కోపంగా అంది.

"అదిగో. ఆ హేళనే నాకు నచ్చదు. రాత్రి నుండి మా అమ్మ అన్నం తినలేదు. ఈ కోడలు గుమ్మం తొక్కితేగానీ ఆ అత్తగారు మెతుకు ముట్టదట" చికాకుగా అన్నాడు.

తల్లీ కూతుళ్ళు ముఖాలు చూసుకున్నారు.

"ఈ రోజు నుండి బిజినెస్ ప్రారంభించాలను కున్నాను. నీకు చెప్పి వెడదామని వస్తే ఎడమొహం పెడమొహం."

"బిజినెస్సా" విమల అడిగింది.

"అవునండీ. చాలా మంచి బిజినెస్. కమీషన్ వ్యాపారంతో ప్రారంభిస్తున్నాను ముందు. అఫ్‌కోర్స్ ఇదివరకటి నుండీ ఉన్న వ్యాపారంలో నే పార్ట్‌నర్‌గా. త్వరలో పుస్తకాల షాపుతో కూడా పార్ట్‌నర్‌షిప్ తీసుకో బోతున్నాను. వచ్చే సంవత్సరం ఒక ఫర్నిచర్ షాప్ కూడా ఓపెన్ చెయ్యాలను కుంటున్నాము."

మైథిలి నోరు తెరుచుకుని వింటూ విడ్డూరంగా చూస్తోంది. భర్తకి ఇంత కుదురు ఎప్పుడు వచ్చిందా అని

"లాటరీ ఏమైనా తగిలిందా బాబూ" విమల కుతూహలం ఆపుకోలేక పోయింది.

మోహన్ ముఖం ఎర్రబడింది "నా మాటలన్నీ అబద్ధ మనుకుంటున్నారా ఈ ఊళ్ళో చలపతిరావు పేరు తెలియని వాళ్ళు లేరు ఆయనతో నాకు మంచి పరిచయం ఉంది. ఏదో నమ్మకం ఉండబట్టి అభిమానంగా ఈ అవకాశం యిచ్చాడు.'

విమల ముఖం చిట్లించి "ఎవరూ ఆ సెంటర్‌లో ఉండే రెండంతస్తుల మేడ. ."

"ఆఁ. . ఎస్ కరక్ట్. అదే. .."

"ఆయన అల్లుడు ఇల్లరికం అనుకుంటాను చచ్చిపోయాడని కొంత మంది, ఆత్మహత్య అని కొంతమంది ఈ వీధిలో చెప్పుకుంటుంటే విన్నాను " ఉదాసీనంగా అంది

"ఆయన చచ్చి పోయాడు కదండి. ఆస్తి వ్యవహారాలన్నీ చూసుకోడానికి కూతురు ఇబ్బంది పడుతుందని చలపతిరావు గారు అన్వేషిస్తుంటే అదృష్టవశాత్తూ నేను కనబడ్డానట...."

"అంత నమ్మకస్తుడివి గనకే సస్పెండయి ఇంట్లో కూర్చున్నావు" మైథిలి మనసులో అనుకుంది.

మోహన్ టైమ్ చూసుకుంటూ "బయల్దేరు మైథిలీ" అన్నాడు

విమల కల్పించుకుంటూ "నాకు జ్వరం తగిలింది బాబూ. ఇంట్లో ఇబ్బందవుతుంది. తర్వాత పంపిస్తాను" అంది.

"సరే అయితే" మోహన్ ఏదో గుర్తు కొచ్చినట్టు పర్సుతీసి రెండు వందనోట్లు తీసిస్తూ, "ఇవిగో... మీ ఆడవాళ్ళకి అంతులేని ఖర్చు లుంటాయి ఉంచుకో" అన్నాడు.

"వద్దు."

"ఎందుకని" అతను అసహనంగా అడిగాడు.

ఆ మేడ, మేడలోని వ్యక్తెవరో మైథిలికి బాగా తెలుసు. కడుపులో సన్నగా రగులు కుంటోంది కోపం.

"ఓ! ఇది నాకు ఎడ్వాన్స్ క్రింద యిచ్చారు" అని బలవంతాన భార్య చేతిలో పెట్టి గుప్పెట మూసేశాడు.

"వస్తాను అత్తయ్యగారు. రేపే వచ్చెయ్యాలి మైథిలి" అని చెప్పి కదిలాడు.

మైథిలి గభాల్న లేచి వెళ్ళి ఆ నోట్లు అతని చొక్కా జేబులో పెట్టేసి "వాటితో ఈ పూట మందు కొట్టండి బాగా" అంది.

అతను ఫకాల్న నవ్వి "మందు కొట్టటం అని అంత తేలిగ్గా మాట్లాడతావేం. నౌ ఏ డేస్ మగాడి కదిస్టేటస్ సింబల్" అన్నాడు.

తనతో బాటు భార్యని కూడా మెట్లదాకా లాక్కు వచ్చాడు సాగనంపమని. మైథిలి ఎంత గింజుకున్నా వదల్లేదు.

"నాకు మీ డబ్బూ వద్దు. మీరూ వద్దు. నేను మీ యింటికి రాను."

అతని ముఖంలో ప్రసన్నత ఎగిరి పోయింది.

"ఇక్కడ పనీ పాడూ చెయ్యలేవని, అద్దం పడతావని చిలక్కి చెప్పినట్టు చెప్తుంటే వినవేం. రేపు అరు నూరయినా వచ్చి తీరాలి."

"నేను రాను అంటే రాను" మైథిలి రోషంగా అంది.

జరిగిన కథ — 7: బంధువులమ్మాయితో సన్నిహితంగా వుండే మోహన్‌ను పెండ్లి చేసుకుంటుంది మైథిలి. కడుపుతో వున్న మైథిలిని పలకరించి వెళ్తాడు రజనీకాంత్. లంచాలకు అలవాటు పడిన మోహన్ ఉద్యోగం పోగొట్టు కుంటాడు. సీమంతం అయి పుట్టింటికి వెళ్ళిన నెలరోజులకి అత్తగారింటికి వెళ్తుంది మైథిలి. అక్కడి తన భర్త పరిస్థితిని చూసి వెంటనే పుట్టింటికి వస్తుంది. అనుకోకుండా ఒకరోజు ఉదయం మోహన్ మైథిలి యింటికి వస్తాడు.

చిన్నపిల్లవు, తెలియదు అని సర్దుకు పోతుంటే...."

మైథిలి చూపుడు వ్రేలు చూపిస్తూ, "ముందు మీరిక్కడి నుండి వెళ్ళండి, తక్షణం...." అంది.

మోహన్ విసవిసా వెళ్ళి పోయాడు.

మైథిలి భారంగా యింట్లోకి వచ్చింది. భిన్నురాల్లై కూర్చున్న తల్లిని చూసింది.

పొట్ట తడుముకుంటూ తల్లెదురుగా నిలబడింది.

కన్నీటి బిందువులు కవోష్ణధారలై చెక్కిళ్ళ మీదికి జారుతుంటే "నాకీ బిడ్డ వద్దమ్మా" అంది రుద్ధస్వరంతో.

"మథూ"

మైథిలి శుష్కహాసం చేసింది. "నా భర్త జూదగాడు, తాగుబోతు, స్త్రీలోలుడు, లంచగొండి. ఇటువంటి భర్త ప్రతిబింబాన్ని నేను మోయలేనమ్మా. మోయలేను రేపు వాడు పుట్టి, పెరిగి పెద్దయితే మీ నాన్న యింతటి సుగుణాల పుట్ట అని ఎలా చెప్పనమ్మా ... ఎలా చెప్పను?"

మైథిలి మంచం మీద కూలబడి తల్లి వడిలో తలదాచుకుంది.

పెళ్ళయి ఇన్నేళ్ళయినా, అసహ్యం, కోపం మినహా కన్నీళ్ళెన్నడూ పెట్టని కూతురు. ఈ రోజు పుట్టబోయే బిడ్డ కోసం వాటిని బయటకి కార్చింది.

లోపలికి రాబోయిన రజని నిశ్శబ్దంగా తిరిగి వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి భర్తకు భోజనం వడ్డిస్తూ విమల మోహన్ ఇచ్చిన వార్నింగ్‌తో సహా అతని వ్యాపారం



మోహన్ కళ్ళు ఎర్రబడ్డాయి. పెదవులు కఠినంగా బిగుసుకున్నాయి

"నీకు బజార్నెంట బిందెలు మొయ్యటం, ఆ రజనీకాంత్‌గాడు అందుకుని సరసాలాడ్డమె బావుంది. నేను చూడలే దనుకున్నావా. ఏమోలె

గురించి కూడా చెప్పింది.

"చలపతిరావు గారి కూతురు పద్ధతి గల అమ్మాయి కాదని విన్నానండీ అది భరించలేకే అల్లుడు ఆత్మహత్య చేసుకున్నాట్ట. మోహన్ అతనితో కలిసి వ్యాపారం చేస్తాడట. నా కేదో అనుమానంగా ఉంది"

"వివరణలు అనవసరం నాకు ఆ విషయం ఎప్పుడో తెలుసు" స్పష్టంగా అన్నాడు ప్రసాదరావు. పడుకున్న మైథిలి వింటూనే ఉంది

* * * * * * *

ప్రకాశరావుకి విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్ అయింది ప్రమోషన్ మీద ఆ వార్త బలంగా తాకింది మైథిలిని.

విమల విలవిల్లాడి పోయింది ఆ వార్త విని.

ఉదయం తులసికోట ముందు ముగ్గు వేస్తూ, "ఏ తీరుగ నను దయ చూసెదవో ఇన వంశోత్తమ రామా, నా తరమాభవ సాగర మీదను...." అని పాడుకుంటూ ఎందుకో తలెత్తింది మైథిలి.

గుమ్మంలో రజనీకాంత్ నిలబడి ఉన్నాడు.

"ఎప్పుడొచ్చావు రజనీ" పలకరింపుగా అంది.

"ఉదయమే."

"నువ్వా. ఏమిటి చీటికి మాటికి కాలేజీ ఎగ్గొట్టి వస్తున్నావు" విమల పలకరించింది.

"ఎగ్గొట్టటం కాదు. సామానంతా పాక్ చెయ్యాలి కదా అమ్మ ఇబ్బంది పడుతుందని..." అని అయిదు నిముషాలు కూర్చుని, కాఫీ త్రాగి వెళ్ళిపోయాడు.

అతడు కేవలం మైథిలిని చూడడానికే వచ్చాడు. విశాఖ వెళ్ళిపోతే మళ్ళీ కుదరదేమోనని.

మధ్యాహ్నం భోజనం చేసి వెళ్ళింది. ఇల్లంతా అస్తవ్యస్తంగా ఉంది. ఏవో సర్దుతున్న రజని మైథిలిని చూడగానే కుర్చీ తెచ్చి వేశాడు

శారదాంబ అన్న కూతురు లక్ష్మి. చాలా చలాకీ పిల్ల. ఉత్తి అమాయకురాలు. పదిహేను రోజుల క్రితమే వచ్చింది.

"చదువు మాత్రం అంటలేదు పిల్లకి. కబుర్లు మాత్రం కావలసినన్ని" అంది శారదాంబ.

"చదువుకోవాలనుకునే వాళ్ళకి అవకాశా లుండవు. అవకాశాలుంటే ఇంటరెస్ట్ ఉండదు" నవ్వింది మైథిలి.

"ఇంకేం చదువుతుంది. ఎవరినో చూసి ముడిపెడితేసరి" అంది శారదాంబ.

"ఫో అత్తయ్యా" లక్ష్మి లోపలికి పారిపోయింది

మైథిలి విచారంగా అంది, "వివాహ వ్యవస్థ చాలా చిత్రమైందట అత్తయ్యా. అందులో ఉన్న వాళ్ళు బైటికి రావాలని చూస్తారట. బైట ఉన్న వాళ్ళు లోపలికి వెళ్ళాలని చూస్తారట."

శారదాంబ కళ్ళు చెమ్మగిల్లాయి "నిజమేనే తల్లీ" అంది. కుండీలో తులసిని చూసి "మీ ఇంట్లో తులసి మొక్కనైనా కాలేక పోయానత్తయ్యా" గొణుక్కుంది

మర్నాడు తెల్లవారు ఝామునే బైలు దేరారు వీధిలో అందరికీ చెప్పి వచ్చింది శారదాంబ. ఆవిడ, విమల ఒకరి చేతులు ఒకరు పుచ్చుకుని కళ్ళొత్తుకుంటూనే ఉన్నారు.

"నీ పురిటిదాకా ఉందామంటే కుదరనే లేదే మైథిలీ. ప్రసవించగానే ఉత్తరం వ్రాయి విమలా" అంది

రజని వచ్చి అడ్రెస్ కాగితం చేతిలో పెట్టాడు

"ఉత్తరాలు రాయి మైథిలీ. నేను చెప్పింది మర్చిపోకు. చదువుకో ధైర్యంగా. చిత్త శుద్ధితో ఏ పని చేసినా అది సఫల మవుతుంది చదువుకున్నావనుకో నీకు ఫైనాన్షియల్ ప్రాబ్లమ్ తీరిపోతుంది చిన్న ఉద్యోగం చేసుకున్నా ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి చాలా అవసరం మధూ.. "

"రజనీ" అస్పష్టంగా అంది.

"చిన్న చిన్న నీటి చుక్కలే వాగులవుతాయి మధూ"

"ధైర్యంగా ఉండమ్మా మీరు ఈనాటి ఆడపిల్లలమ్మా. నువ్వు రజనీ ఉపన్యాసాలు వినలేదూ" అని తల నిమురుతూ మైథిలిని నవ్వించాడు ప్రకాశరావు.

వాళ్ళు వెళ్ళి పోయారు. రజనీ చూపులు మైథిలి మీద నుండి కదల్లేదు. మైథిలి రెప్పకూడా కొట్టలేదు మనసు రోదిస్తోంది మూగగా!

"నేస్తం! నేస్తం! నువ్వెంత దూరాన ఉన్నా నా ఊహల్లో అతి దగ్గరగానే ఉంటావు. ఏ తెల్లవారు ఝామునో చెట్టునుండి రాలిపడిన పారిజాతాలు చూసినప్పుడు, ఏ సంధ్యలో నో కోయిల పాడే ఆర్త గీతాన్ని విన్నప్పుడు, ఏ రాత్రివేళో కళ తగ్గిపోయిన శశాంకుడిని చూసినప్పుడు ఒక్కసారన్నా నన్ను తలుచుకో రజనీ తలుచుకో!"

* * * * * *

మైథిలికి పాప పుట్టింది. పాపను పదేపదే చూసుకుంటూ ఉద్వేగంతో గుండెలు పొంగి పోతుంటే ఆప్యాయంగా చెయ్యి వేసి నిమురుతోంది.

విమల సగం దుఃఖం, సగం సంతోషంతో వాళ్ళిద్దరినీ చూస్తూ ఇప్పటికైనా కూతురు సంసారం ఒకదారికి వస్తే బాగుండును అనుకుంది.

డెలివరీ అవగానే మురళిచేత మోహన్ వాళ్ళింటికి కబురు చేసింది విమల

కబురు అందగానే సుగుణ చిదంబరం వచ్చారు. మనవరాలిని చూసి మహానందపడి పోయారు వాళ్ళు వెళ్ళగానే మురళి రహస్యంగా అక్కతో "బావగారు పాప పుట్టిందని చెప్తే, ఛ ఆడపిల్లా అన్నారక్కా" అన్నాడు.

మైథిలి మనసు భగ్గుమంది.

సాయంత్రం మురళిని కూతురి దగ్గిర ఉంచి విమల ఇంటికి వెళ్ళింది.

అప్పుడు వచ్చాడు మోహన్. రాగానే సిగరెట్లు తెమ్మని డబ్బులిచ్చి బయటకి పంపేశాడు మురళిని.

తర్వాత తాపీగా వచ్చి కూర్చుంటూ "ఏమిటోయ్ కొడుకుని కంటావనుకుంటే కూతుర్ని కన్నావు" అన్నాడు.

కూతురి మీద చెయ్యివేసి మౌనంగా పడుకుంది మైథిలి.

ఊళ్ళో ఉన్న భర్త ఆత్రంగా పరిగెత్తుకు రాకపోగా, ఇప్పుడు తాపీగా వచ్చి అలా అడుగుతుంటే మైథిలికి అసహ్యం వేసింది.

మొదటిసారి తండ్రి అయితే కనబడే ఉత్సాహం అతనిలో కనిపించలేదు మైథిలికి.

వంగి కుతూహలంగా పాపని చూస్తూ "మరీ ఎలకపిల్లలా ఉందేమిటి?" అన్నాడు.

మైథిలి మాట్లాడ లేదు.

"నా రంగను కుంటాను. అచ్చు నాలాగే ఉందని చెప్పింది మా అమ్మ."

"ట్రెంచ్ మౌత్"

దంతాలకు కవచంలా వుండి, దంతాలను దవడలతో గట్టిగా పట్టి వుంచడానికి వీలుగా, దంతాలు వ్యాధిగ్రస్తం కాకుండా కాపాడే రక్షక పొరను "చిగురు" అంటారు. దీనినే ఆంగ్ల భాషలో "గమ్" అని, "జింజయివా" అని కూడా అంటారు.

నోటి అపరిశుభ్రత ద్వారా ఏర్పడుతున్న కొన్ని వ్యాధులు చిగుళ్ళ ద్వారా బహిర్గత మవుతుంటాయి. అదే విధంగా శరీరంలోని మరి కొన్ని అంతర్గత వ్యాధులను యివి వెలుగెత్తి చాటుతాయి. రక్త హీనత (ఎనీమియా) రక్తపు కాన్సరు (ల్యూకీమియా) హెమోఫీలియా, మధుమేహం (డయాబెటిస్) వంటి వ్యాధులకు- చిగుళ్ళను పరీక్షించడం ద్వారా గుర్తు పట్టవచ్చు. అలాగే కొన్ని రకాల మందుల వాడకాన్ని, స్త్రీ ఋతుస్రావ విషయాలను, గర్భధారణను కూడ చిగుళ్ళను చూచి గుర్తు పట్టే పరిస్థితులు యేర్పడు తుంటాయి. ఇలాంటి చిగుళ్ళు పరిస్థితులను బట్టి, దేహ ఆరోగ్యాన్ని బట్టి, నోటి పరిశుభ్రతను బట్టి, తీసుకునే ఆహారాన్ని బట్టి, రక రకాలుగా ప్రవర్తి స్తుంటాయి. ఎన్నో రకాల వ్యాధులను సృష్టిస్తాయి. ఎన్నో విధాలుగా బాధకు గురి చేస్తాయి.

తరచుగా మనల్ని అనేక విధాలుగా యిబ్బంది పెట్టే చిగురు వ్యాధులలో "ట్రెంచ్‌మౌత్" ఒకటి. దీనినే "విన్సెంట్స్ వ్యాధి" అని, "ఎక్యూట నెక్రోటయిజింగ్ అల్సరేటివ్- జింజివయిటిస్" అని కూడ అంటారు. ఈ చిగురు వ్యాధి ప్రత్యేకత యేమంటే, చిగుళ్ళపై "మాదు పొర" యేర్పడ్డం. ఈ చిగురు వాపు వ్యాధి వల్ల చిగుళ్ళు కుళ్ళిన పుళ్ళుగా ఏర్పడడమే కాకుండా పంటికి పంటికి మధ్య వుండే "ఇంటర్ డెంటల్ పాపిల్లా"లు అరిగి కరిగి పోతాయి. వైద్యం పొందని యిలాంటి వ్యాధుల వల్ల, చిగుళ్ళ పైన, తెలుపు బూడిద వర్ణం గల "మాదు పొర" యేర్పడు తుంది. ఈ పొర పెరికి వేయడానికి అనువుగా వుంటుంది. పొర పెరికిన తరువాత ఆ ప్రాంతం రక్తం కారుతున్న పచ్చి పొరగా కన్పిస్తుంటుంది. ఈ రకమయిన చిగురు వ్యాధి రావడానికి అనేక కారణాలు మిళిత మయి వుంటాయి. వీటిలో ముఖ్య మయినది, శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి పోవడం. దీనికి తోడు నోటి అపరి శుభ్రత యీ వ్యాధి రావడానికి మరింత దోహదకారి అవుతుంది. ఫ్యూజిఫాం బాక్టీరియాలు, స్పయిరోకీట్లు మిశ్రమ కృషి వల్లనే యీ వ్యాధి వుధృత మవుతుంది.

వ్యాధి లక్షణాలు: "ట్రెంచ్ మౌత్" అనే చిగురు వ్యాధితో బాధపడే ప్రతి వారిలోను, విపరీతమయిన చిగుళ్ళ నొప్పి, అసౌఖ్యంగా వుండడం, అలసట, రుచి బాగోక పోవడం, నోటి దుర్వాసన ఆహారం సరిగా తీసుకోలేని పరిస్థితి యేర్పడ్డం మొదలయినవి తరచుగా కన్పించే వ్యాధి లక్షణాలు.

ఇంతే కాకుండా, జ్వరం వుధృతంగా వచ్చి, ఆయా ప్రాంతాల లింపు గ్రంధులు వాచి భరించలేని నొప్పిని కలిగి స్తుంటాయి. ఈ వ్యాధి మానవ జీవిత కాలంలో ఎప్పుడయినా రావచ్చు. దీనికి స్త్రీ పురుష భేదం అసలు లేనే లేదు. అయితే, యిలాంటి వ్యాధులు సాధారణంగా, 17- 35 సంవత్సరాల మధ్య వయస్సులో మాత్రమే ఎక్కువ శాతం కన్పిస్తాయి.

చికిత్స:- ఈ వ్యాధికి చికిత్స మూడు ముఖ్యమైన అంశాల ఆధారంగా జరుగు తుంది.

1. ఎనరోబిక ఫ్యూజిఫాం బాక్టీరియాలు, స్పయిరోకీట్లు, నోటిలోని యితర సూక్ష్మాంగ జీవుల వల్ల జరిగే కార్య కలాపాలను అరికట్టడం,
2. దీనికి సంబంధించిన చిగురు వ్యాధిని, పెరియో డాంటల్ పొర వ్యాధిని తగ్గించడం.
3. రోగి యొక్క క్షీణించిన వ్యాధి నిరోధక శక్తి విషయంలో శ్రద్ధ తీసుకోవడం.

వ్యాధి వుధృతంగా వున్నప్పుడు 500 మి. గ్రా. పెన్సిలిన్ యింజక్షన్ రోజుకు రెండు సార్లు వేయించుకో వాల్సి వుంటుంది. ఇది కనీసం అయిదు రోజులు జరగాలి.

"స్కేలింగ్" పద్ధతి ద్వారాను, "క్యూరెటేమెంట్" పద్ధతి ద్వారాను చిగుళ్ళను, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించు కోవాలి. చిగుళ్ళపై యేర్పడిన "మాదు పొరను" తీయించు కోవాలి. ఈ పొరను "సూడో మెంబ్రేన్" అని కూడ అంటారు.

తరువాత మూడు శాతం హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను, సెలాయిన్ నీటిలో 1:3 నిష్పత్తిలో కలిపి రోజుకు కనీసం పన్నెండు సార్లు, యీ నీటితో నోటిని శుభ్రంగా పుక్కిట పట్టాల్సి వుంటుంది.

ఈ చికిత్సా విధానం కొనసాగిన పిదప, వ్యాధి తగ్గు ముఖం పడ్తుంది. ఆ తర్వాత చిగుళ్ళను "రీకాంటూరింగ్" పద్ధతిలో చిగుళ్ళను కత్తిరించడం ద్వారా చిగుళ్ళలో మామూలు పరిస్థితులు యేర్పడి నోరు శుభ్రంగా వుంటుంది.

– డా. కె. ఎల్. వి. ప్రసాద్

మైథిలి, విమల కూడా అదే అనుకున్నారు

"నా కళ్ళు చాలా చిన్నవి. దీనివి పెద్ద కళ్ళులా ఉన్నాయే. నీ కళ్ళు వచ్చినయ్యి" మోహన్ కూతుర్ని శ్రద్ధగా పరికిస్తూ అన్నాడు.

మైథిలి మనసులో ఎక్కడో సన్నగా కదలిక!

ఎంతయినా రక్తబంధం ఎక్కడికి పోతుంది

మోహన్ మంచం మీద కూర్చుంటూ "థాంక్యూ మైథిలీ. పాప చాలా బాగుంది" అన్నాడు

మైథిలి మాట్లాడ లేదు. పదునైన మాటలతో దూషించి వెళ్ళిన వెళ్ళటం ఈ రోజు తిరిగొచ్చి ప్రేమ ఒలకబోస్తున్నాడు. నమ్మడ మెలా?

పుట్టిన పాపే తండ్రిని దరి చేరుస్తుందేమో!

మోహన్ భార్య చెంప మీద చెయ్యివేసి రాస్తూ వాలా నీరసంగా ఉన్నావు. ఎంత కాలం పడుతుంది కోలుకునే సరికి పెళ్ళయి సంవత్సరం కావస్తోందన్న మాటే గానీ మనం సుఖపడింది లేదు" అన్నాడు

మి సుఖానికేం తక్కువ బజార్లో వెతుక్కుంటూనే ఉన్నారుగా అని ఆమె అనలేదు

కానీ భర్త కళ్ళల్లోకి సూటిగా చూసింది అంతసేపటికి

మోహన్ నవ్వుతూ "పాపాయి పుట్టేసింది మన గృహానికి ఎప్పుడు వెంచేస్తావు" అన్నాడు

మైథిలి సమాధానం చెప్పలేదు.

"అసలెప్పుడూ నా మీద రుసరుస లాడతా వెందుకని? ఏదో మహానేరం చేసిన ఖైదీని చూసినట్టు చూస్తావు"

మురళి సిగరెట్ పాకెట్ తెచ్చాడు.

అది అందుకుని జేబులో పెట్టుకుంటూ "మీ యిరుగు పొరుగుతో చక్కగా కబుర్లు చెబుతావు. నన్ను చూస్తే నోరు కూడా పెగలదేం" అన్నాడు.

అతనా మాట ఏ ఉద్దేశంతో అన్నాడో ఆమెకి అర్థమైంది.

టైమ్ చూసుకుంటూ "సినిమా కెడదాం అనుకున్నాను. వెళ్ళనా" అన్నాడు లేచి నిలబడుతూ

మైథిలి తలూపింది.

"డబ్బేమైనా కావాలా. హాస్పిటల్ ఖర్చులవీ ఉంటాయిగా" అన్నాడు జేబులో పర్సుతీస్తూ.

"డబ్బు, డబ్బు అంటున్నారు. ఏపాటి ఉంది" అంది చిరాగ్గా.

"బిజినెస్ చేస్తున్నాను కదోయ్ ఏదో ఆడుతోంది చేతిలో" అని నాలుగు వందలు తీసి "తీసుకుంటావా, లేకపోతే మునుపటిలా మందు కొట్టమని ముఖాన కొడతావా" అన్నాడు.

మైథిలి మనసు ఆలోచిస్తోంది. హాస్పిటల్ బిల్లు చాలా అవుతుంది. అసలే అది ప్రయివేట్ నర్సింగ్ హోమ్. గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పడానికి పసాదరావు భయపడ్డాడు.

ఇప్పుడు తండ్రి అప్పుచెయ్యక తప్పదు. కాస్త అభిమానం చంపుకుంటేసరి. అతని ఉనికి భరించగా

లేంది, అతని డబ్బు తీసుకోడాని కేమిటి పంతాలు పెట్టు క్కూర్చుంటే నష్టపోయేది తనూ, తన పుట్టింటి వాళ్ళు.

మోహన్ వంగి "ఆ రోజు దిక్కుతోచని స్థితిలో, మా నాన్న మీద కోపం వచ్చి నిన్ను పుట్టింటికి తరిమాను అంతకు ముందు ఎప్పుడైనా అలా ప్రవర్తించానా నువ్వే చెప్పు" లాలనగా అన్నాడు.

మైథిలి అనుమానంగా చూసింది. భర్త ఇంత సౌమ్యంగా మాట్లాడాడు అంటే మరో కురుక్షేత్రానికి నాంది

"జానెడే ఉంది దీన్నెలా ముద్దు పెట్టుకోవటం' వంగి పాపని సుతారంగా తాకాడు

మైథిలి పెదవుల మీద చిరునవ్వు కనిపించింది

పిల్లలు భార్యా భర్తల మధ్య వారధి లాంటివారు నిజమే అనిపించింది.

భార్య ప్రసన్న వదనం చూసి మోహన్ ఆనందంగా "ఇంద,. ఈ డబ్బు సరిపోతుందా నేనిక వెళ్ళిరానా' అన్నాడు

డబ్బు అందుకుని దిండు క్రింద పెడుతూ తలూపింది. మోహన్ వెళ్ళిపోయాడు

మైథిలి మాతృ హృదయం ఆ క్షణంలో భర్తని క్షమించేసింది

పాపని ముద్దు పెట్టుకుంటూ "ఓ నా బంగారు పాపా! నువ్వు నా జీవితానికి ఆధార మవుతావా మీ నాన్నలో మార్పు తెస్తావా నా జీవితంలో ఆశాదీపానివి నువ్వే తల్లీ నువ్వే" అని గొణుక్కుంది

* * * * * * *

ఇరవయి ఒకటో రోజు బారసాల. మైథిలి మేనత్తలు, మేనమామ లిద్దరు పిల్లలతో సహా దిగారు. ఇల్లంతా సందడిగా ఉంది

మైథిలిని ఇంటికి తీసుకురాగానే విమల శారదాంబకు ఉత్తరం వ్రాసింది, బారసాలకి రమ్మని. ఆవిడ దానికి జవాబుగా "మీ అన్నగారికి సుస్తీగా ఉంటోంది. తర్వాత వీలు చూసుకుని వస్తాన"ని వ్రాసింది

విమల హడావిడిగా తిరుగుతోంది ఇంట్లో. మోహన్‌లో మార్పుకి ఆవిడ చాలా సంతోష పడింది పిల్ల పుట్టాక కుదురు వచ్చిందిలే అనుకుంది.

పది గంటలయినా మైథిలి అత్తగారింటి నుండి ఎవరూ రాలేదు. ప్రసాదరావు పిలుచుకు రావడానికి వెళ్ళి గంటయింది. ఇంకా రాలేదు.

పురోహితుడు కూడా వచ్చి చాలా సేపయింది.

పన్నెండవు తుండగా ప్రసాదరావు పాలిపోయిన ముఖంతో తిరిగి వచ్చాడు.

విమల మనసు కీడు శంకిస్తోంది "ఏమైందండీ" అంది

"వాళ్ళు రాలేదు' అన్నాడు క్లుప్తంగా

తల మీద తెల్లటి గుడ్డ కట్టుకుని పాపకి పాలు యిస్తున్న మైథిలి క్రొత్త అందాలతో మెరిసి పోతోంది

ఆయన ముఖం త్రిప్పుకుంటూ "పన్నెండు దాటింది, భోజనాలు కానివ్వండి" అని బైటకి వెళ్ళి పోయాడు.

పురోహితుడు నోరు తెరిచి "బారసాల క్యాన్సిలా" అన్నాడు

బంధువు లందరూ బిత్తరపోయినా, పిల్లలు ఆకలని గోల చేస్తుంటే వంట యింట్లో వాళ్ళకి భోజనాలు పెడుతూ రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు.

మైథిలి మేనమామ లోపలికి వచ్చి, "అల్లుడు ఏదో ఊరు వెళ్ళాడట నిన్న సాయంత్రమే నాలుగైదు రోజులుదాకా రాడట. ముఖం చెల్లక అతని తల్లీ దండ్రీ రాలేదు" అని ఎనౌన్స్ చేశాడు పెద్దగా.

వేసిన పీటలు, బియ్యం పోసిన పళ్ళెం మైథిలిని చూసి వెక్కిరిస్తున్నట్టుగా నవ్వుతున్నాయి.

నీళ్ళు నిండిన కళ్ళతో మురళి అక్కనే చూస్తున్నాడు.

"మైథిలి రాత అలా ఉంది. లేకపోతే మనిషి అన్న వాడెవరయినా కూతురి బారసాల రోజు రాకుండా ఉంటారా?" అంటోంది పెద్దత్త

"కానీ కట్నం లేకుండా చేసుకుంటున్నప్పుడే అన్నాను, బుద్ధి మంచిది కాదని" చిన్నత్త దీర్ఘం తీస్తూ అంది

కూతురిని భోజనానికి పిలవడానికి వచ్చిన విమల తెల్లబోయింది.

మైథిలి పీట మీద కూర్చుని, పాపని ఒళ్ళో వేసుకుని బియ్యపు పళ్ళెంలో చూపుడు వ్రేలితో పేరు రాస్తోంది

విమల బియ్యంలోకి చూసింది.

"పూర్ణిమ"! మైథిలి సాంప్రదాయాలపై తిరుగుబాటు చేస్తోంది విమల అది గ్రహించింది.

భోజనాలు కానిచ్చి తెచ్చినవి పాప చేతిలో పెట్టి బంధువులంతా వెంటనే వెళ్ళిపోయారు

వేడుక లేమున్నాయి ఉండడానికి

మైథిలి, మురళి కాస్త ఎంగిలి పడ్డారు


విమల భోజనం చెయ్యకుండా భర్త కోసం ఆదుర్దాగా చూస్తోంది.

"బారసాలతో పెట్టుకూర్చుంటే పాప గతేమిటి" అని మేనమామ కట్టిన ఉయ్యాల నిశ్శబ్దంగా వ్రేలాడుతోంది

(ఇంకా ఉంది)

గడుసులోకం

—బాబు





సరస్వతీనమస్తుభ్యం

-బుల్లుసు వెంకటేశ్వర్లు

శివయ్యకి ఎల్లాగైనా సరే - హైస్కూల్లో చదువుకోవాలని వుంది! కానీ ఎం చేస్తాడు?

కష్టాలు ఒకదానిమీద ఒకటి వచ్చిపడి ఆ పసిమనసుని బెదిరిస్తున్నాయ్!

మొదటిది తల్లి జబ్బు! శివయ్య తల్లి రత్తమ్మ! చాలాకాలంనుండీ ఉబ్బసంతో బాధపడుతోంది! ఒంట్లో ఓపికున్నంత కాలం అల్లాగే చేసింది! ఇంక చెయ్యలేకపోతోంది! అమ్మకి సాయంగా ఇంట్లో ఉండిపో - సదివిన సదువు సాల్లే అనేవాడు శివయ్యతో తండ్రి గుర్నాదం!

కాని రత్తమ్మ మాత్రం కొడుకుని చదువు మానిపిస్తానంటే ఒప్పుకోడంలేదు!

శివయ్య తండ్రి గుర్నాదం చాలా కాలం మగ్గం నేసి కుటుంబాన్ని పోషించాడు రెక్కాడినా డొక్కాడని కాలం వచ్చేక - మగ్గం కట్టిపెట్టి సైకిల్మీద బట్టలమ్ముతూ సంసారం లాక్కొస్తున్నాడు!

పయసు పైబడ్డాక గుర్నాదం సైకిల్మీద కూడా తిరగలేకపోతున్నాడు!

ఆడపిల్ల పెళ్ళికి చేసిన అప్పు - నానాగడ్డీ కరిచి తీర్చుకొచ్చేసరికి ఆరేళ్ళుపట్టింది! ఆ అప్పు తీరేటప్పటికి రెండు జతల టైర్లూ అరిగాయ్ సైకిల్కి!

సందు చివర గుర్నాదం సైకిల్ను నడిపించుకుంటూ వస్తున్నాడు నీరసంగా! ఎంత దూరంనుంచి నడిపించుకొస్తున్నాడో?

శివయ్య తండ్రికి ఎదురెళ్ళాడు!

ఒరేయ్ శివా! సైకిల్కి పాచీ వేయించుకురా! వెదవ్వాళ్ళు! దారి తెన్నూ లేవ్! బట్టల మూట యింట్లోపెట్టి సైకిల్ శివయ్యచేతి కిచ్చాడు, గుర్నాదం!

సైకిల్ తీసుకుని వెళ్ళాడు శివయ్య!

గుర్నాదం నీరసంగా గోడకు జేర్లబడ్డాడు!

ఈరోజు అసలు అమ్మకాల్లేవు! ఎండంతా తనపరమే అయిపోయింది! దానికితోడు సైకిల్ పెట్టిన యిబ్బంది ఒకటి!

ఏణ్ణీలు పెట్టాను! ఓ చెంబుడు పోసుకురా!

రత్తమ్మ కేకేసింది!

మును చీకట్లు కమ్ముకుంటున్నాయ్!

గోరువెచ్చని నీళ్ళు ఒంటిమీద పడుతుంటే - అలిసిన ప్రాణాలు గూళ్ళు చేరుకుంటు న్నట్లని పించింది గుర్నాదానికి!

ఇంతలో హఠాత్తుగా వీదిలో శివయ్య ఏడుపు విన్పించింది! ఇంటిముందు ఒక పొగైన అలజడి! రత్తమ్మ ఏడుపు మొదలెట్టింది! గుర్నాథం తడిబట్టలోటే వీదిలో కొచ్చాడు!

శివయ్య సైకిల్మీంచ పడ్డాడు! కాలు విరిగింది!

పటు ఎక్కడాపునుకుని ఎయిత్రుం పాడు! ఇదిగో యిక్కడ చూడండ! కాలు వాచింది! ఎవరో అన్నారు

నిజమే! కాలు వాచింది! కాలుమీద ఎవ్వర్నీ చెయ్యి వెయ్యనివ్వడంలేదు శివయ్య! గోలుగోలున ఒకటే ఏడుపు!

ఎవరికితోచిన సలహాలు వాళ్ళిస్తున్నారు! రత్తమ్మ కొడుకుని పట్టుకుని బిగ్గరగా ఏడుస్తోంది!

గుర్నాదం పొడిపంచె చుట్టబెట్టుకుని - దొరయ్య ఇంటికి వెళ్ళి రెండు వందలు అప్పు తెచ్చాడు! శివయ్యని తీసుకుని పట్నం బైలుదేరాడు! రెండుమెతుకులు నోట్లోవేసుకోకుండానే!

గుర్నాదం ఆ వెళ్ళడం - వెళ్ళడం బస్సుపట్టుకుని పట్నం వెళ్ళి శివయ్య కాలుకి పట్టీ వేయించి - మళ్ళీ లాస్ట్బస్లో ఊరు దగ్గర దిగి - చీకట్లో కుర్రాణ్ణి మోసుకుంటూ ఇంటికి చేరేటప్పటికి అర్ధరాత్రి అయింది!

జేబు పూర్తిగా ఖాళీ అయింది కూడా!

అంతవరకూ రత్తమ్మ బిడ్డకోసం - పెనిమిటి కోసం గుడి దీపం అరుగుమీద పెట్టుకుని ఎదురుచూస్తూనేవుంది!

శివయ్య ఏడ్చిఏడ్చి అలిసిపోయి నిద్రలోకి జారుకున్నాడు!

అరుగుమీదే తువ్వాలు పరుచుకుని పడుకున్నాడు గుర్నాదం!

గుర్నాదం తోటివాళ్ళంతా ఏదోదారి వెతుక్కొని నేతపని వదిలేసారు చాలా ఎళ్ళక్రితమే! గుర్నాధానికి వేరే త్రోవ కన్పించలేదు! తన తండ్రి కొంచెం జ్ఞాని! భగవచ్చింతన ఎక్కువ! నేతపనితో గుర్నాథం తండ్రికి మంచిపేరుండేది! ఎప్పుడూ ఏవో తత్వాలు పాడుకుంటూ - నియమనిష్ఠలుగా జీవితంగడిపే సాడాయన!

చిన్నప్పుడు - గుర్నాధాన్ని చదువుకోమని పోరేవాడు! చాలాసార్లు గుర్నాదాన్ని వీదినిబడి కొట్టుకుంటూ తీసుకెళ్ళి బళ్ళో దిగబెట్టేవాడాయన!

గుర్నాథం బళ్ళో ఉంటేనా" తండ్రిని తప్పించుకుని తిరుగుతూ ఊళ్ళో జట్టుకట్టి బడి ఎగ్గొట్టేవాడు!

ఆదేమిటో చదువంటే గుర్నాదానికి ఎక్కళ్ళేని భయంం పట్టుకుంది!

మొత్తానికి తండ్రికి యిష్టంలేకపోయినా మగ్గం ఎక్కాడు గుర్నాథం! ఎక్కిన మరుక్షణం సంసారం బరువు కూడా మీద పడింది! ఏళ్ళు పదిన కాలంకాలో అయింది అతనెరుగును!

విప్పేకొద్దీ మరోపక్క బిగిసిపోతూ ఎంత ఏడాకుపరుస్తుంది చిక్కువడ్డ దారం?

తన కళ్ళముందే – నేత చీరల అమ్మకం బాగా పడిపోసాగింది! మిల్లు బట్టకున్న ఆదరణలో వెయ్యోవంతు కూడా నేత చీర పోటీచెయ్యలేక పోయింది!

తెల్లవారగట్ల మొదలు.... మళ్ళీ రాత్రి వరకూ దేశంలోని నాగరికతకు గుండెకాయలా మ్రోగిన మగ్గం, క్రమేపీ మౌనంవహించింది!

సొసైటీ ఉజ్వలంగా నడిచిన రోజులూ – పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన రోజులూ – రెండూ వెలుగు నీడల్లా గుర్నాధాన్ని విభ్రాంతుణ్ణి చేసాయి!

ఏనాడూ అరుగుదిగని గుర్నాధం బట్టల మూట సైకిల్‌కి కట్టుకుని రోడ్డెక్కవలసివచ్చింది! గుర్నాధం ముగ్గురు పిల్లల తండ్రయ్యాడు! పెద్దవాళిద్దరూ ఆడపిల్లలు! మూడో సంతానం శివయ్య!

ఆడపిల్ల లిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేసరికి గుర్నాధానికి నడి వయస్సు దాటిపోయింది!

శివయ్య తెలివైనవాడే! అయిదో తరగతి దాకా ప్రతి ఏడూ వాడికి అన్నీ ఫస్ట్ మార్కులే! దస్తూరీ చూస్తే ముత్యాలకోవా! వాడికి చదువుమీద ఉన్న మమకారం చూస్తే – తాత పేరెట్టినందుకు అన్నీ ఆయన పోలికలే వచ్చేయేమో అన్పిస్తుంది!

శివయ్యని పెద్ద స్కూల్లో జేర్పిస్తే ఖర్చు తట్టుకోగలనా?

పుస్తకాల కనీ, ఫీజులకనీ, పెన్నులకీ, బట్టలకీ డబ్బు ఎక్కణ్ణుంచి తేవడం? ఊహూ ! లాభంలేదు! వీణ్ణి ఏదో పన్లో పెట్టేయడం మంచిది!

"ఇంకా పడుకోలేదా?" రత్తమ్మ అభిమానంగా అడిగింది గుర్నాధం బుజంపై చేయివేసి!

"ఊహూ(!"

గుర్నాధం ఆలో చనల్లోనే రాత్రి కరిగిపోతోంది!

మళ్ళీ తెల్లవారగట్ల లేచి ఏడుస్తూ కూర్చున్నాడు శివయ్య!

మర్నాటి నుంచే కాలుకి కట్టు విప్పే రోజు లెక్కెట్టుకోడం మొదలెట్టాడు శివయ్య!

ఎటు కదిల్నా కాలు నెప్పి! కదలకుండా కూచుంటే నడ్డి నెప్పి!

రత్తమ్మకి బాగా పనెక్కువైంది! అయాసపడుతూ అలా చేస్తూనేవుంది!

శివయ్యతో ఊళ్ళో బళ్ళో చదువుకొన్న సీనూ, దుర్గారావు, వాసు శివయ్యని చూడ్డాని కొచ్చారు!

"రండ్రా! రండ్రా! అమ్మా! సీనూ, దుర్గయ్య, వాసుగాడూ వచ్చేరే!" వారం రోజుల్నించి ఆటా పాటా లేకండా పడున్న శివయ్యకి, నేస్తాల్ని చూస్తే కాలు నెప్పి అంతా మరుపున పడిపోయింది!

సీనూ, దుర్గయ్య, వాసు హైస్కూల్లో చేరతారట! కాకీ లాగూ, తెల్ల చొక్కాలు కుట్టించు కొంటున్నార్ట! అది పెద్ద స్కూలు కనుక పెద్ద మేష్టర్లు ఉంటారనీ.... స్కూల్లో పిల్లలందరూ ఒకే రంగు డ్రస్ వేసుకొంటారనీ... వాసుగాడు చెప్పినప్పుడు శివయ్య కళ్ళు మిలమిలా మెరిశాయి!

"అవును.... కిందటేడు.... ఆగస్టు పదిహేను రోజున పక్కింటివాళ్ళబ్బాయి రాజాతో తను పెద్ద స్కూలు కెళ్ళాడు! ఆ స్కూలు ఎంత బాగుందో? తనకు బాగా నచ్చింది! ప్రార్థన చేస్తున్నప్పుడు పిల్లలంతా భారులు తీర్చి నిశ్శబ్దరగా నిలబడ్డప్పుడు తాను దూరంగా నించుని చూసాడు! జండా వందనం తర్వాత మేష్టర్లూ, హెడ్‌మాష్టారూ అందరూ ఉపన్యాసాలిచ్చేరు! ఆ తర్వాత అచ్చం .. పెద్ద వాళ్ళలాగే స్కూలుపిల్లలు మైకుముందు మాట్లాడారు! కొందరైతే ఇంగ్లీషులో కూడా మాట్లాడారు!. .."

"ఏరా! నువ్ పెద్ద స్కూల్లో చేరవా?" అడిగాడు సీనుగాడు ఆత్రంగా!

"ఎల్లాగరా! మరి నాకు కాలు విరిగిందిగా! రెండు నెలలదాకా మంచం దిగకూడదని డాక్టర్‌గారు చెప్పారు" శివయ్య నిరాశగా అన్నాడు!

శివయ్యకేసి జాలిగా చూసారు వాసుగాడు, దుర్గయ్యా!

"కట్టు విప్పేక చేరచ్చుగా!" వాసుగాడు సలహా యిచ్చాడు!

"ఏమో? మానాన్నకి నన్ను చదివిద్దామనిలేదురా! మా అమ్మ మాత్రం 'చదువుకుందుగాన్లే' అంటుంది."

"అమ్మ లంతా మంచివాళ్ళే- కదరా?" దుర్గయ్య సీను, వాసులను అడిగాడు!

తలూపారు వాళ్ళిద్దరూ!

"అవునూ! మీ నాన్న బళ్ళోకి వెళ్ళొద్దంటే....!"

శివయ్య సమాధానం చెప్పలేదు! మౌనంగా చూస్తూవుండిపోయాడు!

".. . తన నేస్తా లంతా పెద్దస్కూల్లో 'బాగా చదువుకుంటారు! తానేమో! బట్టల కొట్లోనోలేదా మగ్గం మీదో పనిచేసుకుంటూ బతకాలి! వీళ్ళంతా అయిదో తరగతిలో నాకంటే తక్కువ మార్కులొచ్చినవాళ్ళు కారూ? తన దస్తూరీ కూడా మేష్టారు అస్తమానం మెచ్చుకొనేవారు...

"ఎల్లాగైనాసరే. అమ్మచేత నాన్నకి చెప్పించాలి! పెద్దస్కూల్లో చేరాలి!"

శివయ్య పసిమనసు ఆశనిరాశల్లో ఊగిసలాడుతోంది!

"వెళ్ళొస్తాంరా! టైలర్ దగ్గర్నుంచి కొత్త లాగు చొక్కాలు తీసుకెళ్ళాలి!" అంటూ వీధిలోకి పరుగుతీసారు వాసు, సీనూ, దుర్గయ్య!

శివయ్యకి ఏడుపొచ్చింది. తన దగ్గరగా వచ్చిన అమ్మని పట్టుకుని బోరుమని ఏడిచేసాడు!

"ఏంట్రా? ఏమైంది?" కంగారుపడిపోతూ అడిగింది రత్తమ్మ!

"అమ్మా! నేను పెద్ద స్కూల్లో చేరతానే! బాగా చదువుకుంటానే! నాన్నతో చెప్పవూ? సీనూ, దుర్గయ్యా, వాసుగాడూ .. అందరూ.., అందరూ.. చేరుతున్నారే! మరి వాళ్ళకన్నా నాకు మార్కులు ఎప్పుడూ ఎక్కువగానే వస్తాయిగా...!"

రత్తమ్మ ప్రేమగా శివయ్యని ముద్దాడింది!

మన్‌మోహన్ మోహం



కొంతమంది ఊహించినట్లు మన్‌మోహన్ దేశాయ్ రిటైరవ్వటంలేదు. దర్శకత్వానికి గుడ్‌బై కొట్టేముందు ఒక చిత్రం తీయాలనుకుంటున్నా రాయన. ఏదైనా తన చిత్రం ప్రివ్యూ వుందంటే అతిథుల్ని ఆహ్వానించి తాను తప్పు కుంటారట ఎటువంటి కామెంట్సు వస్తాయోనని!

గంగా-జమున-సరస్వతి ఫ్లాప్ కావటంతో చిత్ర రంగానికి ఆయన కొద్దిగా దూరమయ్యారు. మళ్ళీ యిప్పుడు సినిమా తీయాలని ఆరాట పడుతున్నారట. సమస్యల్లా ఏమిటంటే అమితాబ్ లేందే ఈయనకు చిత్రం తీయాలనిపించదట. తనతో ఫ్లాప్ సినిమా తీసే వారితో పని చేయనని అమితాబ్ ఒకవైపు మొత్తుకుంటుంటే ఈయనగారు బచ్చన్‌తోనే సినిమా తీయాలంటున్నారట. ఇదెక్కడి అభిమానమో మరి...!

సరస్వతీ నమస్తుభ్యం

"మీ నాన్నతో నేన్చెపుతాలే! ఏడవకు! ఆమనిషి అల్లాంటోడు కాదు! ఆయన నొసట రాత బాగోలేకకానీ.. నిన్ను బళ్ళో ఎయ్యటం ఆయనికి మాత్రం యిష్టంకాదూ!" సణుక్కుంటూ లోపలికి నడిచింది రత్తమ్మ!

స్కూళ్ళు తెరిచారు!

ఆ రోజు కొత్తబట్టలు వేసుకొని సీనుగాడూ వాళ్ళూ పెద్దబళ్ళో చేరడానికి వెళుతుంటే శివయ్య మనసు గిలగిల్లాడిపోయింది!

వాళ్ళ కొత్తపుస్తకాలు ఒక్కొక్కటీ చేతో పట్టుకుని చూడసాగాడు! పేజీలమధ్య వాసన చూసాడు! ఆహ్! ఎంత మంచివాసన!

'మీ నాన్న ఏవన్నాడ్రా?' అడిగాడు సీను!

ఏమో! మా అమ్మ అడిగితే 'ఇంకా కట్టు విప్పేక కదా! అప్పుడు చూద్దాం' అన్నార్ట!"

'వెళ్ళొస్తాం!'

వాళ్ళు వెళ్ళిపోయాక శివయ్య మళ్ళీ ఏడ్చాడు!

దేవుడా! నాన్నకి నువ్వైనా చెప్పు! నన్ను స్కూల్లో చేర్పించమని చెప్పవూ" నీ దయవల్ల నాన్న నన్ను పెద్ద స్కూల్లో చేరిస్తే – రోజూ నీకు దండం పెడతాను!'

శివయ్య దూరంగా కన్పిస్తున్న శివాలయం గోపురానికి దండం పెట్టుకున్నాడు మనస్సులో!

సాయంత్రం

గుర్నాధం ఏవో లెక్కలు చూసుకుంటుంటే – నెమ్మదిగా పిల్చాడు శివయ్య! "నాన్నా!"

'ఏరా! బైటికి తీసుకెళ్ళాలా?

'ఊహూఁ!'

"మరేంటి?"

'నన్ను నన్ను పెద్దబళ్ళో జేర్పించవూ? బాగా చదువుకొంటాను నాన్నా!'

గుర్నాదం మౌనంగా కొడుకు మొహంలోక చూసాడు!"

పెద్ద, బళ్ళో చదువుకుంటే ఎంత ఖర్చు అవుతుందో తెలుసా?"

అడ్డంగా తలూపాడు శివయ్య!

'చాలా డబ్బుండాల హాయిగా నిన్ను దొరయ్యగారి బట్టలకొట్లో పెడతాను! సక్కగా పన్చేసుకో! అయినా నీకు యింకా మంచం దిగడానికి నెల్రోజులు దాకా కుదర్దు గదా! తర్వాత ఆలోచిద్దాంలే!'

గుర్నాధం అలా అన్నాడేకానీ లోపల ఎంతో బాధపడ్డాడు! ఒక్కగా నొక్క కొడుకు. చదువుకోసం ముచ్చటపడుతుంటే తాను సదివించలేకపోతున్నాడు! ప్చ్! కానీ చేసేదేముంది? తానా? ఆనాటి కానాటికి ఒంగిపోతున్నాడు! కొడుకుని పదో పరకో సంపాదించుకునేవాళ్ళా తయారు చేయాలిగానీ ఏళ్ళతరబడి సదువుకుంటూ కూసుంటే సంసారం ఎల్లా సాగుతుంది? కుర్రఎదవ నాల్రోజులు కొట్లో పని అలవాటైతే సదువుసంగతి వాడే మరిసిపోతాడు సమాధానపరుచుకున్నాడు గుర్నాధం!

మరో నాల్రోజులు పోయేసరికి గుర్నాధం రెండో కూతురు వరాలు తమ్ముణ్ణి చూడ్డానికొచ్చింది!"

వరాలక్క కొడుకు ఎంత బావున్నాడో! చాలా ముద్దొస్తున్నాడు! మంచంమీద కూర్చునేవాణ్ణి ఒళ్ళో కూర్చోబెట్టుకుని ముద్దులాడేడు శివయ్య!"

రాత్రి గుర్నాధం భోజనం చేస్తుంటే అడిగింది వరాలు!

'నాన్నా! తమ్ముణ్ణి హైస్కూల్లో చేర్పిస్తావా?' ఒక్కగా నొక్క తమ్ముడు పెద్ద చదువులు చదివితే బాగుండును అన్న ఊహవుంది ఆమెకు మనస్సులో!

సావిట్లో మంచంమీద పడుకొన్న శివయ్య చెవులు రిక్కించాడు!

గుర్నాదం గొంతు విన్పించింది! "లాభంలేదే అమ్మాయ్! ఆ సదువులు మనం సదివించలేం! ఫీజులకనీ, పుస్తకాలకనీ, డబ్బు ఎక్కణ్ణుంచి తేగలను? ఒక్క తెల్ల కాయితాల పుస్తకం బజార్లో మూడున్నర రూపాయలు అమ్ముతోంది తెల్సా?"

"వాడు బాగా సదువుతాడు గదయ్యా!" వరాలు ఏదో చెప్పబోయింది!

గుర్నాధం అందుకొన్నాడు! అదేనే నా బాధ! వాడు సరిగ్గా సదవకపోతే . వాడి ముచ్చటకోసం ఏదో ఒకటి రెండేళ్ళు సదివిద్దును! ఆ పెద్ద స్కూల్లో కూడా వాడన్ని 'ఫస్ట్'లో ప్యాసైపోతాడు! ఆ తర్వాత కాలేజీ అంటాడు! ఆ తర్వాత ఊహుఁ! సదువుకి అంతెక్కడుందే? వాడి సదువుని భరించే ఓపిక నాకులేదు! వరాలూ! మన్లాటోళ్ళింట్లో అంత తెలివైనవోడు పుట్టడం కూడా తప్పే అణ్ణి దొరయ్యగారి షాపులో పెడదామనుకుంటున్నాను!

వరాలూ, రత్తమ్మా ఏం మాట్లాడలేదు!

తండ్రి అడుగుల చప్పుడువిని శివయ్య నిద్ర అభినయించాడు!

"అన్యాయం కాదూ? బాగా చదువుతున్నానని చదువు మానిపించేస్తాడా? దొరయ్య కొట్లో పన్జేయకూడదు! దొరయ్య ఎప్పుడూ ఎవరో ఒకర్ని తిడుతూనేవుంటాడు !'

నోట్లో చుట్ట. పెద్ద బొజ్జ ఆరడుగుల మనిషి దొరయ్య రాక్షసుడిలా అన్పించసాగాడు శివయ్యకి!

చిన్న కునుకుపట్టింది శివయ్యకి!

"స్కూలుకి వెళుతుంటే – రోడ్డు కడ్డంగా నిలబడి తన పుస్తకాల సంచీ లాక్కుని ఒక్కొక్క పుస్తకాన్నీ తీసి ముక్కలుముక్కలుగా చింపేస్తున్నాడు దొరయ్య! "అహ్హహ్హా ' అంటూ భయంకరంగా నవ్వుతున్నాడు! శివయ్య బిగ్గరగా ఏడుస్తున్నాడు!

'ఏరా! శివయ్యా! ఏమైంది??" కొడుకుని తట్టి లేపాడు గుర్నాధం!

'ఏధైనా పీడ కల వొచ్చిందా?'

"మరేమో మరి. దొరయ్య. నా పుస్తకాల్ని.." శివయ్య మాట పూర్తికానివ్వలేదు గుర్నాధం!

'ఏడిసావ్! అర్థంలేని మాటలూ నువ్వూనూ! ఇదిగో! మంచినీళ్ళు తాగ ఒత్తిగిలి పడుకో!"

శివయ్య మంచినీళ్ళు తాగిపడుకున్నాడు!

మర్నాడు వరాలు వెళ్ళిపోతూ శివయ్య చేతిలో పది రూపాయలు పెట్టింది!

చేతిలో రూపాయల్ని చూసేసరికి – శివయ్యలో కొత్త ఉత్సాహం పొంగులెత్తింది!

ఇంకా నెల్లాళ్ళుదాకా ఎలాగా కట్టు విప్పరు! ఈలోగా ఇంట్లో కూచుని – నోట్సులన్నీ రాసేసుకుంటే? సీనుగాణ్ణి నోట్సులు తెచ్చిపెట్టమని అడగాలి!

రేఖ ఉబలాటం



'నగీనా'లో శ్రీదేవిలా నాగరాజు నృత్యం చేయాలన్న రేఖ ఉబలాటం త్వరలో తీరబోతున్నది. శ్రీదేవేనా గొప్ప. ఆ నృత్యం నేనూ చేయగలను అంటూ 'శేష్‌నాగ్' చిత్రంలో నటించేందుకు ఒప్పుకున్నదట రేఖ. తనకన్నా శ్రీదేవికే పేరున్న దనటాన్ని ససేమిరా ఒప్పుకోని రేఖ ఈ సాహసానికి పూనుకుంటున్నది- పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు నగీనాలో అమ్రిష్‌పురి బదులుగా ఈ చిత్రంలో డానీ నటిస్తున్నాడట శ్రీదేవి చిత్రంతో పోలిస్తే సెట్టింగులకు ఏమంత భారీ యెత్తున ఖర్చు పెట్టటం లేదట. సెట్టింగులు ఎలా వున్నా నృత్య దర్శకుడు సరోజ్ మాత్రం రేఖ చేత నాగరాజు నృత్యం చేయించేందుకు నానాపాట్లు పడుతున్నాడట. మరి ఒరిజనాలిటీ రావాలిగా! రేటు తక్కువని బుక్ చేసిన నిర్మాతలు పాలలో నే మునుగుతారో, నీళ్ళలో నే మునుగుతారో రేఖకే తెలుసంటున్నారు చిత్ర రంగ ప్రముఖులు!

కాదు పదిసార్లంటాను. నా కొడుక్కీ, నీ కొడుక్కీ సాపత్యమా,? రేపు నా కొడుకు కలక్టరవుతాడు. మరి నీ కొడుకో! జవానుద్యోగం కూడా రాదు. అయినా ఎదవ ఏడుపు! నా బిడ్డని సూసి కళ్ళలో నిప్పులోసుకుంటున్నారు అంటూ మెటికలు విరిచింది సీతాలు.

రత్తాలూ వూరుకోలేదు. ఇద్దరూ ఘోరంగా పోట్లాడుకున్నారు. నలుగురూ ఆపకపోతే కొట్టుకొనే వాళ్ళేమో కూడా.

తగవు పూర్తిగా సద్దుమణిగాక, సీతాలు అతి జాగ్రత్తగా దాచిన డబ్బుల డబ్బా తెచ్చి, అందులోని చిల్లరంతా కింద పోసి లెక్క పెట్టింది. అదీ, యజమానురాలి దగ్గర దాచిన రెండు వందలూ కాక ఇంకో మూడు వందలు కావల్సొచ్చి, ఆ డబ్బు తమ ఇళ్ళకొక్కస్త దగ్గరగా వున్న షావుకారు దగ్గర వడ్డీకి తెచ్చి ఎలా అయితేనేం రాజుని కాన్వెంటులో చేర్పించి.

నీట్‌గా డ్రస్ చేసుకుని, పుస్తకాలు, బేగ్ తీసుకొని రిక్షాలో వెళ్ళే కొడుకుని చూసుకొని మురిసి పోయారా తల్లిదండ్రులు.

"ఈడుగనా కలకటేరయితే ఇంటి నిండా సారా బుడ్లే" అనుకున్నాడు నరసయ్య.

"అబ్బ! ఇప్పుడే కలకటేర్లాగున్నాడు బిడ్డ! ఈడు నిజంగా కలకటేరవుతే.... అమ్మగారు కట్టుకునే సుమంటి సీర్లు కట్టచ్చు" అనుకుంది సీతాలు.

తండ్రి రిక్షాలో కూర్చుని దర్జాగా స్కూల్‌కెళ్తున్న రాజుకి ఆ గూడెంలో గౌరవం పెరిగిపోయింది.

శిథిల చిరిగిపోయిన బట్టలతోనూ, చెప్పుల్లేని కాళ్ళతోనూ, తైల సంస్కారం లేని జుట్టుతోనూ ఏదో నేరం చేసినట్టు ఒదిగొదిగి వెళ్తుంటే, రిక్షాలో వెళ్తున్న రాజు, ఏనుగంబారీ మీద ముత్యాల పల్లకీలో కూర్చుని పురవీధులు పరికిస్తూ హుందాగా సాగిపోయే చక్రవర్తిలా ఫీలయిపోతున్నాడు.

పదిహేను రోజులు కొత్త వింతగా గడిచింది రాజుకి. అయితే క్రమేపీ రిక్షాలో దిగిన రాజుని చూసి "రిక్షావాడి కొడుకు" అంటూ పిల్లలు గుసగుసలాడుకోవడం, టీచర్స్ సైతం వాణ్ణి చూసి అదోలా నవ్వుకోవటం వాడి పసి మనసుని చాలా బాధించింది. అయినా "కాన్వెంట్ చదువు" అని సరిపెట్టుకున్నాడు.

అయితే క్రమేపీ వాడు రిక్షాలో దిగుతుంటే "కార్లో దయచేశార్రా దొరగారు. ఎదురెళ్ళి తీసుకు రండి" అంటూ పిల్లలు గేలి చేయసాగారు. ఫలితంగా వాడు తండ్రి రిక్షాలో పోను, స్కూల్ రిక్షాలోనే వెళ్తానంటూ మారాం చేశాడు. తప్పనిసరిగా స్కూల్ రిక్షా మాట్లాడింది సీతాలు.

ఓ రోజు రాజు మునుపు చదివిన స్కూల్ టీచర్ చలమయ్య అటుగా వచ్చి రాజుని గురించి అడిగాడు. సీతాలు గర్వంగా చెప్పింది వాడి స్కూల్ గురించి.

చలమయ్యకి రాజంటే ఓ ప్రత్యేకమైన అభిమానం వుంది. జాగ్రత్తగా చదివిస్తే వాడికి మంచి భవిష్యత్తు వుందని అతని నమ్మకం. అందుకే నరసయ్య వేసిన పీట మీద కూర్చుని "రాజు చదువెలా వుంది?" అనడిగాడు సంభాషణకి నాందిగా.

"బెమ్మాండంగా సదువు తున్నాడు. ఆడు సదివేది మామూలు సదువేటి! కానిమెంటు సదువు, గర్వంగా అంది సీతాలు.

ఆమె మాటలకి చిన్నగా నవ్వాడు చలమయ్య.

"చూడు సీతాలూ! మీ వాడు నిజంగానే పెద్ద చదువులు చదివి పైకి రావాలనుందా మీకు?" అన్నాడు.

"మరందుకేగా ఆణ్ని కానిమెంటులో ఏసింది" అన్నాడు నరసయ్య.

కాన్వెంట్‌లో చేర్చకపోతే పెద్ద వాళ్ళవరని మీ వుద్దేశమా?" చలమయ్య స్వరంలో రవంత తీక్షణత వుంది.

"ఆ! మీ బళ్ళల్లో తెలుగే సెప్పేది. కానిమెంటులో అయితే ఎంచక్క ఇంగిలీస్ సెప్తారు. పెద్దోళ్ళవాలంటే తెలుగుతో అవుద్దా? అందుకే మా క్కాస్త బారమయినా ఇంగిలీసు బళ్ళో ఏశాం. ఇంక మా రాజిగాడు పెద్ద కలకటేరయి పోతాడు. అప్పుడింకో కలకటేరొచ్చి తన కూతుర్ని రాజిగాడి కిచ్చి పెళ్ళి సేసేత్తాడు. అప్పుడు మామ అద్దె రిచ్చా తెచ్చు కొక్కర్లేదు. సొంత రిచ్చా కొనుక్కోచ్చు" గర్వంగా అంది సీతాలు.

"సీ! యదవ మొకమా! నా కొడుకు, అల్లుడు కలకటేర్లయితే నేను రిచ్చా తొక్కుతానేటే. కొనేసి మన కోడిగోడికి బాడిక్కిచ్చేత్తాను" భార్య తెలివితేటలకి విసుక్కుంటున్నట్టు అన్నాడు నరసయ్య. వాళ్ళ అమాయకత్వానికి మనసులోనే జాలిపడ్డాడు చలమయ్య.

చూడు సీతాలూ! నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. ప్రతి వాళ్ళూ ఇంగ్లీష్ చదువుల కోసం పరిగెడుతున్నారే గానీ, పెద్ద వాళ్ళవ్వాలంటే ఇంగ్లీష్ మాత్రమే చదవాలని లేదు. అంతెందుకు కాన్వెంట్స్ వీధికి రెండున్నాయి ఈ రోజుల్లో. అందులో చదివిన వాళ్ళంతా కలెక్టర్లు, డాక్టర్లు అవుతున్నారా!?

మీకు తెలియదు గానీ చాలా మంది మేధావులు ఇంట్లో దీపంలేక వీధి లైట్లలో చదువుకుని పెద్ద వాళ్ళయ్యారు. అసలు పసివాళ్ళకి మాతృ భాషలో బోధించిందే బాగా అర్థం అవుతుంది. చెప్పిన భాష అర్థంకాక, అర్థం అయిన భాషలో చెప్పకా పిల్లలు నానా అవస్థ పడతారు. అంతేకాదు మానసికంగా కూడా దెబ్బ తింటారు.

కాస్తో కూస్తో చదువుకున్నవాళ్ళు తమ పిల్లల్ని కాన్వెంట్స్‌కి పంపుతున్నారంటే అర్థం వుంది. మీకు తెలుగే రాదే! వాడు చదివేది కరెక్టో, కాదో మీ కెలా తెలుస్తుంది! అందుకే నా మాట విని... వాణ్ని కాన్వెంట్ స్కూల్ మానిపించి హాయిగా మునుపు చదివిన స్కూల్లోకే పంపు" అనునయంగా అన్నాడు

